5753

ప్రబుద్ధాంధ్ర

విడి సంచిక రెండణాలు | ౬ | ౩ | సంపాదకుడు

సంవత్సర చందా రూపాయి | ౧౦ మార్చి [illegible]౩౫ | శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

విరాళములు

సంవత్సర చందాలవల్ల మాత్రమే ప్రబుద్ధాంధ్రను నిర్వహించడం కష్టం. ఈ సంగతి గమనించి ప్రబుద్ధాంధ్ర యెడల ఆదరం వున్న ఔదార్యవంతులు ఉత్సాహపరిమితాలైన విరాళాలు దయచేస్తున్నారు. ఈ నెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు.

శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజులుంగారు

జయపురం ౨౫—౦—౦

ఏజంట్లు కావాలి

ప్రబుద్ధాంధ్ర పత్రిక విడిసంచికలు అమ్మడానికి ఈ క్రింది స్థలాల్లో ఏజంట్లు కావాలి. మంచి కమిషను ఇస్తాము.

౧ నెల్లూరు	౧౨ మద్రాసు
౨ గుడివాడ	౧౩ సామర్లకోట
౩ నరసారావుపేట	౧౪ బరంపురం
౪ నంద్యాల	౧౫ పాలకొల్లు
౫ కర్నూలు	౧౬ నరసాపురం
౬ కడప	౧౭ రేపల్లె
౭ అనంతపురం	౧౮ హైదరాబాదు
౮ గుంతకల్లు	౧౯ సికింద్రాబాదు
౯ ఒంగోలు	౨౦ గూడూరు
౧౦ కావలి	౨౧ పెద్దాపురం
౧౧ తిరుపతి	౨౨ వెంకటగిరి

ఈ కిందిచోట్ల ఏజంట్లు ఉన్నారు.

౧ కాకినాడ	౯ చిత్తూరు
౨ పిఠాపురం	౧౦ నిడదవోలు
౩ అనకాపల్లి	౧౧ భీమవరం
౪ విశాఖపట్నం	౧౨ గుంటూరు
౫ విజయనగరము	౧౩ ఏలూరు
౬ తెనాలి	౧౪ బెజవాడ
౭ బాపట్ల	౧౫ అమలాపురం
౮ బందరు	౧౬ వాల్తేరు

కృతజ్ఞులము

ఈ సంచిక ముఖపత్రం మీది చిత్రమును రాసి ప్రబుద్ధాంధ్రకు శోభ కూర్చిన శ్రీ వరదా వేంకటరత్నంగారికి ఎప్పుడూ కృతజ్ఞులము.

సంపాదకుడు

విషయసూచిక

౧ ఖుషీ. మల్లాది రామకృష్ణశాస్త్రిగారు ౭౩
౨ టెక్నిక్. కొడవటిగంటి కుటుంబరావుగారు ౭౮
౩ యొ్యాంక్ట్రిషిశియన్. విశ్వనాథ సత్యనారాయణగారు ఎం. ఏ. ౮౧
౪ హఠాత్తుగా లభించిన బాబు. కొటూరి వేంకటరామారావుగారు ౮౪
౫ అమ్మ నమ్మకుందాం. వేలూరి శివరామశాస్త్రిగారు ౯౫
౬ హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం. (౧ సంపాదకుడు ౨ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు ఎం. ఏ. బి. ఎల్. ౯౮
౭ రావుసాహేబు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు శాస్త్రి (భారతి) ౧౦౦
౮ వ్యాఖ్యానములు. (౧ శేశ్యల కొక సలహా. ౨ కీటకం ప్రవేశించింది. ౩ అమె మనసులోని మాట. ౪ మూంజీగారి కొత్త సిద్ధాంతం. ౫ అండమకి తెనుగురాజుబారం ౬ ఒక్కొక్క రూపాయి వాటాలు) ౧౦౨—౧౦౪

ప్రబుద్ధాంధ్ర అయిదో సంపుటం

అయిదో సంపుటం బాపతు విడిసంచికలు పన్నెండూ రఫ్ కాగితాలవి అమ్మకానికి సిద్ధంగా వున్నాయి. వెల ఒక రూపాయి. పోస్టుఖర్చులు కలిపి మొత్తం ౧—౮—౦ ముందు పంపేవారికి వెంటనే పంపుతాము. వీ. పీ. చెయ్యము. ౧౦ సెట్లులే వున్నాయి.

ఇదే సంపుటం గ్లేజుప్రతి బయండింగులో వుంది. అర్థకాలికో బయండు చేయబడుతోంది.

వెల పోస్టేజీతో ౨—౧౨—౦.

ప్రబుద్ధాంధ్ర ఆఫీసు
రాజమండ్రి అని రాసుకోవాలి

రామమూర్తి పంతులుగారి ఫొటో

ఆర్టుకాగితంమీద ముద్రించబడ్డ రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారి ఫొటో డజను ౧—౭—౦. వీ, పి. లో తప్పక పంపము. పోస్టేజీ ౦—౬—౦.

కలాభివర్ధనీ పరిషత్తు
రాజమండ్రి

అపరధన్వంతరి

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము

(రిజిష్టర్డు)

శరీరారోగ్యము కుంటుపడకుండ కాపాడుకొనదలచిన ప్రతిమానవుడు తన శరీరారోగ్యము దుర్బలత చెందకుండ కాపాడుకొనవలెను. శరీరారోగ్యమునకు బలము ముఖ్యకారణము. అనేక కారణములచే దుర్బలుడగుచుండు మానవుడు బలమును ప్రయత్నపూర్వకముగ సేకరించుకొనవలెను. అట్లొనర్పక శరీరమునందు బలహీనతయను పెనురక్కసికి స్థావర మొసంగిన అసంఖ్యాకములగు రుగ్మతలు జనించును. చికాకు, తలనొప్పి, మలబద్ధము, నిద్రలేమి, అజీర్ణము, నరముల బలహీనత, గుండెలలో మంట, కాళ్ళుపీకు, రక్త మపరిశుభ్రమగుట, ఎండుకుపోవుట, క్షయ, ఉబ్బసము, పాండురోగము, రక్తహీనత, యీకారణమున చర్మమునిండ కురుపులు, తీట మున్నగు నెన్నియేని అసహ్యపు వ్యాధులు సంభవించును. వీటినెల్ల రూపుమాపి మంచి యుత్సాహమును, శరీరమునకు కాంతిని, నరములకు దృఢమైన బలమును, భాగశభాగ్యమగు అనేక అమూల్య ఓషధీ సారమగు జీవామృతము ప్రసాదించి మానవుని సంపూర్ణ సౌఖ్యసాగరమున నోలలాడించును. అధిక పరిశ్రమచేసి జీవయాత్ర గడుపవలసిన ప్రతివారికి యీ జీవామృతము అత్యవసరము. ఎంతటి బలవంతునైన శీఘ్రకాలములో దుర్బలస్థితికి తేగల శుక్లనిష్టవ్యాధిని హరింపజేసి శరీరపుష్టిని కాపాడగల సుధారసము యీ జీవామృతము. చిరకాలము యేదేని దీర్ఘవ్యాధికి గురియై కృశించి క్షీణించినవారి కెప్పటి సర్వపూర్ణ ఆరోగ్యమును ప్రతిష్ఠింపగల పరమహంసక్రియ యీ జీవామృతము. దీనిని సేవించినంత కలుగు సత్ఫలములు ఒక్కమాటలో "ఏకారణముచే సంభవించిన నిస్సత్తువనైన హరింపజేసి, వ్యాధుల నాటంకపరచగల శ్రేష్ఠమైన బలవర్ధకౌషధము" అని చెప్పిన చాలును. ముప్పదియేడు వత్సరములనుండి అనేకులు ఉపయోగించి ప్రశంసించి యున్నారు ప్రత్యేక కేటలాగునందు ముద్రింపబడిన యోగ్యతాపత్రములు జీవామృత ప్రాశస్త్యమును చాటగలవు. ఇందతిశయోక్తి యెంతమాత్రము లేదని ఒక్కసీసా ఉపయోగించిన మీకే విశదము కాగలదు.

పెద్దసీసా వెల రు 3—4—0 చిన్న సీసా వెల రు 1—12—0

సమస్తవ్యాధులకు ప్రశస్తమైన ఔషధములు దొరకును కేటలాగు ఉచితము.

ఆయుర్వేదాశ్రమము

తపాలుపెట్టె నెం. 287, మదరాసు.

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచపుండు, క్షయ, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు సకలమూత్రనాళవ్యాధులకు ప్రసిద్ధకెక్కిన రాజౌషధము. తులము రు 20—0—0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. పూచీ యివ్వబడును.

జగత్ప్రసిద్ధమగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమ రోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24—0—0. 60 మాత్రలు రు 10—0—0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగు దివ్యౌషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టులుగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలము నుండి బాధించు మొండిదగ్గులు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రమును వృద్ధిచేయును.

రెండు ఔషధములు కలిపి సేవించవలెను.

నెలకు రు 13—12—0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూల, గుల్మము, యకృత్ ప్లీహా వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4—0—0.

చిరునామా:—వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

హెడ్డాఫీసు:—చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు:—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

లక్ష్మీకవచము

వలయుకోరిక లొసంగుటలో అమోఘము!!

వలసిన కార్యసాఫల్యమొనగూర్చుటలో అద్భుతము!!

పరీక్షయందుత్తీర్ణులు కాదలంచిన విద్యార్థులకు ప్రత్యక్ష సరస్వతి. ఉద్యోగము లేక నల్లాడువారికి పనికల్పించుటయందును. కోర్టు వ్యాజ్యములలో దగుల్కొని బాధపడువారిని గెల్పొందించుటయందును. దారిద్ర్యసాగరమునందు మునిగి దరిగానక దుఃఖించువారిని లక్ష్మీప్రసన్నులుగా జేయుటయందును, గొప్పకల్పవృక్షము. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి సంతోషవార్ధి నోలలాడించు చింతామణి. వేయేల? ఏ కోరికతో నీకవచమును ధరింతురో ఆ కోరిక సమకూర్చుటకు నిలవేల్పు. ఈ కవచము దైవోపాసకులచే బీజాక్షర సంయుతమై లక్ష్మీప్రతిమ నలరారునట్లుగా గల్పింపబడినది. దీనిని ధరించి, వలసిన సాఫల్యములు పొందినవారలొసగిన యోగ్యతా పత్రములను దీనిని ధరించవలసి వచ్చినప్పుడు మీరు చేయవలసిన పూజావిధానము లక్ష్మీస్తోత్రముగల పాత్రము మీ ఆర్డరు కవచముతో బంపబడును.

నోటు:—లక్ష్మీ ప్రతిమతోగూడి బీజాక్షర సంయుతమైన యీ కవచము పంచలోహ నిర్మితమై మైలగాలసోకిన బలము చెడకుండా యుండునటుల తావీజాగాచుట్టి ధరించుటకు వీలుగానుండుటకు కొండీలతోను చక్కని పట్టుత్రాడుతోను నమ్మబడియున్నది. వెల రు ౧—౪—౦ మాత్రమే. డిటో వెండిది రు ౧—౧౨—౦

లక్ష్మీకవచనిలయం,
రాజమండ్రి.

గర్భచింతామృతము

ఆవునేతితోగాని చన్నీటితోగాని ఉదయము సాయంత్రము భోజనముచేసిన వెంటనే తు ½ లము చొ॥న వంధ్యలగు స్త్రీలు సేవించిన సంతానము కలిగి జీవించును. సంతానము మృతిపొందు స్త్రీలు సేవించిన దీర్ఘాయుష్మంతుడగు సంతానము గలుగును. గర్భిణీస్త్రీలుగాని గర్భము ధరించని స్త్రీలుగాని సేవించిన సమస్త మేహములు, జ్వరములు, పాండురోగములు, ఉన్మాదము, గుండెదడ, నరముల నిస్సత్తువ, మొదలైన సమస్తరోగములు తగ్గి మిక్కిలి బలము కలిగి ఆయుర్వృద్ధి నిచ్చును.

వెల సీను రు. 3—0—0.

వైద్యశాస్త్రి. డా॥ చిట్టి సూర్యనారాయణమూర్తి,
పీఠాపురం, తూ. గోదావరిజిల్లా.

ఆధునికాంధ్ర వాఙ్మయంతరవాయి

నాళం కృష్ణారావుగారివి

	రు.	అ.
తెనాలి భిక్షుకులు	౦	౮
పాలతరగలు	౦	౮
గోగీతము	౦	౨
పైడిశెడి	౦	౨
ముద్దా	౦	౪

పూజాపుష్పమాలవారివి

చాకిరేవు	౦	౮
బాష్పబిందువు	౦	౮

రావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులుగారివి

వ్యాససంగ్రహం	౨	౮
గద్యచింతామణి	౧	౮
బాలకవిశరణ్యము	౧	౮
వ్యాసావళి	౧	౦
ఆంధ్రకవిభిషక్కుల భాషాభేషజము	౧	౦

వ్యాసకుటీరంవారివి

జన్మభూమి నాటిక	౦	౪
ప్రేమాంజలి—పంచమదంపతుల చరిత్ర	౦	౫
శుభోదయము	౦	౩
శ్రీ వివేకానంద సందేశము	౦	౨
సుగుణాకరము	౦	౧౪
తూలిక	౦	౧౦
ఆత్మజ్యోతి	౦	౮
సంధ్య	౦	౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

నాయకురాలు	౧	౦
సంగీతశ్వాపసాని	౦	౧
సోది	౦	౧
భావతరంగాలు	౦	౧
హరిజన నాటకము	౦	౧

మారేమండ రామారావుగారివి

భారతీయ విద్యాచరిత్రము	౦	౧౨

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము	౧	౪

కవితాసమితివారివి

సైకాఖ—వార్షికసంచిక	౧	౦
ఉత్కలపతనము నాటకం	౦	౧౨
ప్రభవ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

పూలమాల—ఖండకావ్యాలు	౦	౪

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

వ్యాసావళి	౦	౪

కూచి నరసింహంగారివి

ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩

ఓరుగంటి సోమేశ్వరరావుగారివి

కలువలు	౦	౪
పాతపాటలు	౦	౨

మునిమాణిక్యం నరసింహారావుగారివి

కాంతం కథలు	౧	౦
నేనూ మా కాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦

వఝ్ఝల వేంకటేశ్వరకవిగారివి

నాకాభంగము	౦	౧౨

కళాభివర్ధనీపరిషత్తు—ఇన్నిస్‌పేట—రాజమండ్రి

చరకసంహిత

చికిత్సాస్థానము మాచే ఇదివరకు ఆంధ్రీకరింపబడి యిపుడు ద్వితీయ ముద్రణమగుచున్నది. మిగిలిన ఆరు స్థానములను ఆంధ్రీకరించి, స్థానషట్కమనే పేరుతో ఒకే పుస్తకరూపమున ప్రచురించితిమి. గ్రంథములన్నియు కొలదిదినముల క్రిందటనే తయారైనవి. వెంటనే ఆర్డరిచ్చువారికి తగినసౌకర్యముగా లభింపగలవు. చరకసంహిత నంతను నేనే పూర్తిగా ఆంధ్రీకరింపదలచి మిగిలిన సూత్రస్థానముకుగూడ ఆంధ్రీకరించి కొద్దిరోజులలోనే ప్రచురింపబోవుచున్నాడను. గ్రంథము పూర్తి కాకుండా ఆర్డరిచ్చువారికి తగుసౌకర్యములతో లభింపగలదని అందరికీ తెలిసిన విషయమే. మా యితరపుస్తకములును, మా 250 రకముల మందులును ఎల్లప్పుడును సిద్ధముగా నుండును.

డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ.

హాలీవుడ్డు నుండి కడపటి సందేశము

డాక్టరు నాలే

హాలీవుడ్డు. యు. యస్. ఎ.

14 వ నవంబరు 1954

అయ్యా!

మీ 'లోధ్ర' స్త్రీలకు నిశ్చయముగా దివ్యమైనదనియు, అత్యద్భుతమైనదనియు తెలుపుటకు సంతసమగుచున్నది. నా మందులపెట్టెయందు అనవరతము యీ మందు నుంచుకొనుట మరవను. స్త్రీజనమునకు అత్యంతాప్తమైనది.

భవద్విధేయుడు
(సం) నాలే.

కేసరీకుటీరం
ఎగ్మూరు, మద్రాసు.

Sparkling & refreshing beverage | **Stimulating & invigorating Tonic**

Always drink our

VIMTO

The only best nature's fruit tonic drink that keeps you fit and cheerful throughout the Year.

Sole bottlers for Vizag. Dt:—

THE CRYSTAL AERATED WATERS,

manufacturers of high-class mineral waters and Aerated water specialists,

VIZAGAPATAM



సంపుటము ౬ రాజమహేంద్రవరము ౧౧ మార్చి ౧౯౩౭ 3 వ సంచిక

ఖుషీ

మల్లాది రామకృష్ణశాస్త్రిగారు

బ్రహ్మచర్యంలోనుంచి-ఒకసారిగా-డబుల్ ప్రమోషన్ అయింది.

ఎందుచేతనో, రామమూర్తి, వానప్రస్థుడుగా మారిపోయి- దీక్షనిలుపుకుంటున్నాడు.

అందరికీ, ఇది చాలా విపరీతంగా కనబడుతూంది. కాని, ఎవరికివారు ఏదో సమాధానం ఊహించుకుని సరిపెట్టుకోవడమే కాని, నిజానికి ఏం జరిగిందో, ఎందుకు అలా, అకడ-తాత్కాలికంగా! సన్నా-మారిపోవలసి వచ్చిందో, నకూ, మా శర్మకూ తప్ప... తెలియదు:

ట్రిప్లికేన్‌లో, మా లాడ్జిలోనే, రామమూర్తికూడా ఉండేవాడు, లా చదువుతూ: అసలు శ్రద్ధగా కాలేజీకి వెళ్లేవాళ్ళకే మధ్యాహ్నం అంతా తీరుబడి: వెళ్ళనక్కర లేకుండానే, ప్రాక్సీగా అటెండెన్స్ పడిపోవడం వల్ల, రామమూర్తికి రోజంతా తీరికే.

మనసులో నిలిచిపోయి, తీరని కోరికలన్నీ, కలలో, పిలవకుండానే సాక్షాత్కరించేవి: తెల్లవార్లూ కలత నిద్దురతో—చాలా ప్రొద్దెక్కిన తరువాతకాని మేల్కొంచేవాడుకాడు. అందరూ స్కూల్‌కు బయలుదేరే వేళకు కాఫీకోసం వెతుక్కుంటూ పోయేవాడు. భోజనం—ఏ ఒంటిగంటకో—కేవలం పొట్టలో ఉత్తరం వేసినట్టు మొక్కు తీర్చుకోవడం మాత్రమే:

మూడు, మూడున్నర దాకా, ఏలాగో గడిపేవాడు చిడిముడిపాటుతో: నిదుర రాదు—తోచనుపోదు: ఏ పుస్తకం చదవాలనీ కూడా మనసులేదు: కొంచెంసేపు మాత్రం సినిమా మాగజీన్లు తిరగవేసి, బొమ్మలు, చూసీ చూడనట్లు చూసి, వినుగుతో ఓమూలాలకు గిరవాటు వేసేవాడు. ఆవేళకేసరిగా సిగరెట్లుకూడా అయిపోయేవి: వెళ్లి తెచ్చుకునేందుకు ఓపిక లేదు—ఇన్ని అవస్థలతో—ఏలాగో టైమ్ అయేది.

ఇకమీద, రామమూర్తికి నిమిషం తీరిక ఉండేది కాదు: టాయ్‌లెట్ చేసుకుని, సూట్ వేసుకుని, క్రాఫ్ నొక్కులు చేతితో సరిజేసుకుంటూ మేడమీద వరాండాలోనికివచ్చి నిలుచునేవాడు అటూఇటూ చూస్తూ:

ఎదటిమేడ గుమ్మంలో, వచ్చేపోయేవారి నందరినీ, కరవుమెరసిపోయే కన్నులతో చూస్తూ నిలువబడిఉండే మహారాష్ట్ర ప్రౌఢ, రామమూర్తి నీడ చూచాయగా కనబడగానే, చురచురచూసి, లోపలికిపోయి, కటకటాల తలుపు ధనాయించి వేసుకునేది: మావాడు, గొంతునవ

రించుకుని, ఎత్తుకుంటూన్న సంగీతానికి బ్రేక్ పడి, అపశ్రుతిలో ఈలగామారిపోయేది:రోజూ, అలా మామూలే గనుక, ఏమీ అనుకోకుండా లోపలికివచ్చేసి, చెదరిన ఒకటిరెండు ముంగురులు సరిగా అమర్చుకుని, రిస్టువాచి వంక నిదానించి చూసి, క్రిందకి వచ్చేసేవాడు:

రోడ్డుమీద—చక్కని వాళ్లు ఎవరైనా కనబడేటంత వరకూ ఆగి, వాళ్ళని అనుసరించి బీచికి పోయేవాడు: రెస్టారెంటులో టీ పుచ్చుకుని, ఆరని అగ్నిహోత్రంతో సమిధెకు సమిధ ఆసరా యిస్తూ, ఒక్కమారి, క్యూ. యం. సి. వరకూ తిరిగివచ్చేవాడు: సంజె పడటంతోనే బయలుదేరి గృహోన్ముఖులైన తరుణాంగనలను యథాశక్తి కొంతదూరం వరకూ సాగనంపివచ్చి, బస్‌స్టాండు దగ్గర కాపలా వేసేవాడు:

అందమైన వాళ్లు ఎక్కిన బస్‌లో తానూ జొరబడి, వాళ్ళను అనుసరించిపోయి...ఇంటికి జేరుకునేంతవరకూ తిరుగ్గాడి, లోపలికి వెళ్లి తలుపువేసుకున్న చప్పుడైన తరువాత...ఇంటిమొగ మయేవాడు:

కొంచెం ఆలస్యం అయితే హోటళ్లో శివరాత్రే: నాయర్ కడైలో పలావసి పాలుత్రాగి, బిస్కట్టుతిని, వచ్చేసేవాడు: తిరావచ్చినతరువాత—మేమొనరమూ, మేలుకుని ఉన్నా, కొంకటనానికి—పలికేవాళ్ళంకాదు తలుపుతీసేవాళ్ళంకాము:. ధణధణకు వీధివారందరూ లేచినా, మా తలుపు ఆలాగేఉండేది: ఏమనుకునేవాడో ఒకొక్కప్పుడు మాకే జాలివేసేది—తిరిగి బీచికిపోయి, తలకు కర్చీఫ్ కట్టుకుని పడుకుని, చలికి బిగిసి అవస్థపడి తూర్పు తెలవారే వేళకు, తెల్లవాస్తూ రమాకుమారుణ్ణి పాదదాసునిగా ఏలుకొని అవక్రవిక్రమం నెరపిన వీరపురుషావతారం,పోజులో తయారయే వాడు గాడ్జికి—

పారబాలున, కదలించామో, అరేబియన్ నైట్సులో కథ ఒకటి తయారుచేసి చెప్పేవాడు—మేము, నమ్మడంలేదు, వెక్కిరిస్తున్నా మన్నా ఖాతిర్ చేస్తేగా! కథ ముగిసిన తరువాత—నిద్ర—

ఇదీ రామమూర్తి దినచర్య—ఎఫ్. యల్ పరీక్షలు దగ్గరకు వచ్చినాయి—రోమన్ లా పేరు ఎత్తితే మండిపడేవాడు, కాని, కామినీపకంప లేనిదీ క్షణం జరగదు:

౨

—మేము ఎంత ఒత్తుకుని పైదొల్లగినమున్నా—ఒక్కతె అయినా ఒత్తిగిలి దోవ ఈయడం లేదు:

గంగకు ఇద్దరి ఐనా పరవాలేదనే సంప్రదాయం వాడిని గనుక, ఇక అక్కడే ఆగిపోదామన్నాను: కాని, శర్మ ఉపాయం అనిముందుకు అడుగువేస్తూనే ఉన్నాడు: కాని, దారి తీయడానికి—ఆ స్త్రీజనంలో—వాడికి సాధ్యంకాలేదు:

పార్థ సారధి బ్రహ్మోత్సవం ఆఖరిరోజు—వీధుల్లో మెసలడానికి వీలులేనంత సమ్మర్దంగా ఉన్నది:

—మావీధుల్లో ఉండే తెలుగు కుర్రవాళ్ళ ముఖాలు నడనడాన, దవనమూ చేమంతులూ పిసిసిన తురుముల చాటునుంచి కనబడుతున్నాయి ప్రసన్నంగా:

రామమూర్తికి ఇంటినక్కనుంచి కుర్రాంవచ్చింది—ఎందుకో తొందరగారమ్మని—అసలు, మాకు యీ వారం రోజులనుంచీ కనబడటమే లేదు:

నేనువద్దని వారిస్తూ ఉన్నా, శర్మ, రామమూర్తిని వెదికి తీసుకురావాలనే వంకపెట్టి బయలుదేరాడు—అసలు లోపల వాడికి తహతహలాడు తూంది—ఎప్పుడు వెళ్లి ఆజనం కిటకిటలో కలిసిపోదామా అని:—నేనూ, బతిమాలించుకొని, బింకం చెడకుండా వెంట నడచాను,

శర్మ ఆకారవైఖరినీ, దీర్ఘకాయాన్నీ చూసి ఎవరూ తప్పుకోడంలేదు: బలవంతాన రెండడుగులువేసి, స్టీమ్ అయిపోయిన రోడ్‌రోలర్ లాగా చప్పబడి ఆగిపోయినాడు...నావైపుమానే సరికి నేను నవ్వుతున్నాను. అంతలో ఎక్కడలేని రోషం వచ్చేసింది వాడికి—

మాంచి ఆలోచన చేశాడు—మళ్లా వెనుకకువచ్చి, జపాన్ బెలూన్ బూరా ఒకటికొన్నాడు: ఘూరించి, గోళాన్ని పెద్దదిచేసి, దాన్ని, మోతతో,—తప్పుకోని పుణ్యాంగనల చెంపలకు తాకిస్తూ—వాళ్లు ఉలికిపడి—తిట్టుకుంటూ తప్పుకోగా—ఏలాగో— ఆలయప్రాంతం వరకూ రహదారిచేశాడు :

ఒక్కక్షణం ఆగి కలయచూశాము—రామమూర్తి కనబడలేదు, కాని—మన తెలుగువాళ్లు అసాధ్యులు—

అప్పుడే ఎవ్వడు కనిపెట్టారో—అందరూ తలో బూరా పూరించి, కామినీచక్రా న్నంతా కలగుండు పెట్టేస్తున్నారు :

—శర్మకు ఉక్రోషం వచ్చి—'ఇంతే వెధవాయలు! —ఎవరన్నా వంచేస్తే—దాన్ని కాపీకొట్టాడమే' అని తెలుగుజాతిని అంతా దూయబట్టుకుని, నిర్వేదంతో, సత్తువకొద్దీ పూరించేటప్పటికి, బుడగ, చిన్నసైజు ఫిరంగీలాగా మోగింది: మళ్లా ఒకటి కొనిద్దామనిపించింది కాని, వాడిని చూడబోతే దుర్నిరీక్షుడుగా ఉన్నాడు: అప్పటికి ఎన్ని అయినా ఆగేటట్టు లేవు—

విసివి, వేసారి తిరిగి వచ్చేస్తూ—కార్ స్ట్రీటు మొగదల, గుంపుజేరితే, అందుకు వెళ్లాము—ఏమిటో విశేషమని—చాలామంది, ఉద్ధిచంద్రాకృతిగా కమ్ముకుని—నిలుచుని, తగవుతీరుస్తున్నారు. ఒకామె, ఊరికే లెక్చర్ కొడుతూంది—ఎవరికీ వినబడి వారింటున్నారు—మధ్య—తెల్ల ముఖం, వేసుకొని, బిక్కపోయి చూస్తూ చెదరిన క్రాపింగ్‌తో—రామమూర్తి'—

ఏముందీ—మామూలు విశేషమే—మనవాడి రసపిపాస అతిగా వెల్లింది—ఎవరో అమ్మాయిని కటాక్షవీక్షణంతో సత్కరించాడు—వెంబనున్న ముసలమ్మ—గదమాయిస్తూంది !

శర్మ అమ్మాంతం తోసుకువెళ్లి, మధ్యకు—ఏమిటీ గలభా అని కలయజూసి అడిగాడు—రామమూర్తి శర్మను ఎరుగనట్టు నటించాడు :

అందరి సమాధానాల హోరులో అసలు సంగతి ఏమిటో తెలియలేదు! శర్మ, రామమూర్తి చేయిపట్టుకున్నాడు: ఆముసలమ్మ అడ్డంవచ్చి—'ఆహా—నాయారో తెలిసిమా—ఆ—అందవరువు నమ్మకట్ట వేహాదు—స్టేషనుకు...' అని గదమాయిస్తూండగానే, శర్మ హుంకరించి వృద్ధా కరగ్రహణం చేసి 'స్టేషనుకు—వా' అని లాగాడు :

'పాచిక పారింది—అందరూ గడబిడగా ఎవరిత్రోవను వాళ్లు తప్పుకుని—ముసలమ్మనూ—ఆముగ్ధాంగననూ బలవంతాన నడిపించుకుని పోయినారు—

—ఇంటికి వచ్చేవరకూ, ఎవరమూ మాట్లాడలేదు—

తలుపుతీసి, స్విచ్ వేశాను : రామమూర్తి, ఈజీచైరులో ఉన్న పుస్తకాలుతీసి క్రిందకు విసిరివేసి కూలబడ్డాడు, పరధ్యానంగా: వాడి జేబులోనుంచి, సిగరెట్టు అందుకుని, ముట్టిస్తూ, శర్మ, ఓమారు, ఆకసివేపు ఫురకాయించి చూసి—

'ఏమిటా గలభా,' అన్నాడు :

రామమూర్తి, చూసి ఊరుకున్నాడు : శర్మ ప్రశ్న పరంపర కురిపించాడు—చివరకు, గత్యంతరము లేక, జవాబు చెప్పక విధిలేక, విదాలించి, కుర్చీలోనుంచి లేచి, పక్కమీద వాలుతూ,

'మన్మథుని అమోఘప్రభావం రా భాయీ ! అని గర్వంగా చిరునవ్వాడు :

శర్మ ముందుకు ఉరికి, పక్క అంచున నిలుచుని చురచుర చూస్తూ,

'ఒరేయ్ ! నాకు బాబు ఇంకోడున్నాడు : ఇన్స్పెక్టరు సింగ్—ఆ సంగతి తెలిస్తే తెలిసేది—ఓహో—పిచ్చవేషాలు...'

...ఉక్కబోస్తున్నా, లెక్కసేయకుండా, రామమూర్తి ముసుగు బిగించాడు—

3

—అప్పటికి, మూకోమాటు... చదవడం—

'తేనె సోనలాని ఉబుసు
పోని కొదమ షట్పదాళి
గానమాధురి—
పగము విరిసి తొలివలపుల
నిగారించు విరిసేడల
మొగ మాటము—
జిలిబిలిగా మలసిన వె
న్నల నెలరేకల వెలసిన
చెలిమి...
మధుమాన యామిని
మాధవుని—ప్రియకామినీ

ఇన్ని హొయలతో—
ఇన్ని వగలతో...
ఎన్నడెన్నడని
ఎదురుచూసి—మురిసి...
చిగురుకు—
తొగరాయసితో
మొగమాటము
తెగవేసెమ్మా!

—అవాళ రేడియోలో మంచి ప్రోగ్రాముఉన్నది—

—అప్పటికే ఆలస్యమైంది. ఇక బయులుదేరుదామను కుంటూంటే, రామమూర్తి—నిలవేశాడు:

పద్యాలు వ్రాయడం—మాకు యిష్టమున్నా లేకపోయినా పంతంకొద్దీ వినిపించడం—అతనికి పరిపాటే, కాని, యీధోరణి అదోరకంగా ఉన్నది—

'ఎలాఉంది' అని మళ్లా నిక్కచ్చిగా అడిగాడు:

'......ఇంకా టీ పడలేదు కాదూ, కొంచెం తల దిమ్ముగా ఉంది' అని పెంకెగా జవాబుచెప్పాను, కోపం వచ్చి అయినా వదులుతాడేమోనని—

కాని, ఇదేం లక్ష్యం చేయకుండా, తాపీగా—

'అదికాదోయ్—పద్యం...!'

'ఆఁ—బాగానేఉంది'

'అలా అంటేకాదు—నీకు సరిగా ఎలా తోచిందో చెప్పాలి'

'చెప్పలేనుబాబూ...ఇక చంపకు'

'దీన్ని—దీన్ని ఒక పనిపట్టి వ్రాశాను—'

'అలాగేం'

'నిజంగానే—మరి ఎందుకో—ఊహించుకో—'

'రామ్మూర్తీ...నీకుకోపం వస్తేనేంగాని ఎందుకు వ్రాశావో చెప్పనా...'

'ఓ'

'వట్టి పొగరెక్కి...ఏమిటి ఊరికే సతాయించడం'

—అంతటితో వదులుతాడనుకున్నాను—ఉహూ... నావెంట వచ్చేశాడు తిన్నగా—టీ పుచ్చుకున్నాడు... నరసను నడుస్తున్నాడు— ప్రెసిడెన్సీ కాలేజీదాకా వచ్చాక—చప్పున ఆగి...

'చెప్పనా?' అన్నాడు.

ఏమిటో తెలియక పోయినా, నేను తలఊపాను...

'—ఆ అమ్మాయి, ఇలియట్స్‌రోడ్డులో ఉంటుందోయ్ చాలా చక్కనిది—...'

'కావచ్చును—'

'మాటకు అడ్డంరావోయ్— నిజంగానే చాలా అందంగా ఉంటుంది. వారంరోజులనుంచీ చూస్తున్నాను...'

'ఇంతదాకా సాగనంపడం లేదూ!'

చాల్లే—నీమాటలు—సరేకాని, వాళ్లయింటిరోడ్డుకేసి రెండుమూడసార్లు వెళ్లాను—కనిపించింది—మేడ మీద పోర్టికోలో నిలుచుని—అదేదో తమాషాగా, పిలుస్తున్నట్లుగా, చూస్తుందోయ్— నాకు ఏమీ తోచడం లేదు—

'పిలిచిందని నమ్మకముంటే—

'సందేహంలేదు—మనసుకి అలాగే తడుతూంది'

'అలాగైతే తిన్నగా వెళ్లిపోరాదూ...

'అంతకన్న ఇంకో ఎత్తువేశాను...ఆ అమ్మాయి సంగీతం పాడుతుంది రోజూ, బాగా చీకటిపడిన తరువాత—వాళ్ల ఇంటిఎదట—మైదానంలో కూర్చుని ఈపాట పాడేస్తాను, అప్పుడన్నా ఆ వేదన—నామనసులో కోరిక, అర్థంచేసుకో లేదూ—మందలింపు గ్రహించలేదూ...'

'అయితే, ఇంతకూ తెలుగువచ్చునో, రాదో?'

'వచ్చును—నవ్వుల్తో తెలుగునమాట్లాడటంవిన్నాను—నామీద మనసుందోయ్ ఆ అమ్మాయికి...'

'అయితే, భావకవిత్వమెందుకూ— డైరెక్టుమెథడ్ అప్లైచేయి. తిన్నగావెళ్లిపో...

'అచ్చా...'

—రోడ్డుదాటి, సైడ్‌వాక్ మీదికి వచ్చాము—రామమూర్తి దిక్కులు చూస్తున్నాడు...

'రార మా యింటిదాకా...అని రేడియోలో పాట వినవస్తూంది

—నా ఛేయి గట్టిగా నొక్కి...'అదుగో ఆ అమ్మాయే!—చూడు!...' అని చాలా ఆదుర్దాతో, రహస్యం లాగా చెప్పాడు—

—మాకు చాలా సమీపాన, కారు తలుపుమీద ఆని, ఓరగా నిలుచుని...ఆ అమ్మాయి... సదుకూ బెదురూ లేకుండా...చూపులతో ఆహ్వానిస్తూంది...

'ఊఁ...వెళ్లు' అన్నాను...

'నీవుకూడా—రా...

'బలే...

'కాదు నేను చెపుతానా కాదూ... ఎంతో దూరం లేదు...'

మా నాకే తడబాటు గమనించినట్లుగా ఉన్నది [illegible]...కారు ఎక్కకుండా దిగి...నడక సాగించింది... మేము నెనక, వెనకాల......

—[illegible] యింటిదగ్గిరి వచ్చేశాం...ఆమె గేటు తీసుకుని, లోపలకు వెళ్తూ...వెనుదిరిగి...మళ్లా ఆహ్వానించింది సూనంగా...

కనులు లోకొక్కి తూ, నవోఢ లాగా రామమూర్తి—తిత్తన్ని నడిపించుకుంటూ నేను...

—ఉన్నగా లోపలకు వెళ్ళకుర్రడా... తోటలో... మందార—గుబురు దగ్గర నిలుచుని ఉన్నది...నేను వెనకకు తగ్గాను...

మళ్లా...మళ్లా... దగ్గరకు రమ్మని సైగచేసింది... రామమూర్తి...ఎలాగైతే, నేం... ఎదటికిపోయి...నిలుచున్నాడు...

'ఎందుకూ...అంత...సిగ్గు'—అని అడిగేసింది... మనవాడు......

'ఈలా...రండి...రా...ఇక్కడికి...

'నేనూ అనుకోలేదు, ఆలా జరుగుతుందని...

ఆమె, తానే రామమూర్తిని సమీపించింది ..అల్లరి కుర్రవాణ్ణి దండించే అయ్యవారి పోజుతో...

చెవి తమ్మె పట్టుకుని నులేసి...

'అందమైన ఆడపిల్ల కనబడగానే...ఈలా తిరగడాని కేనా, చదువుమీద వంకపెట్టి ఇక్కడకు చేరుకునేది... నీలాటి తెలుగు కుర్రవాళ్లు? ...నాలం రోజులనుంచీ చూస్తున్నాను...బీచికి వచ్చిన ప్రతి పిల్లనూ...చూపులతో కబళించేస్తున్నావు...

'...ఇక ఎన్నడూ...ఈలా చేయక.. ఏం...

—ఆమె వయ్యారంగా విసిరినా, చేయి, ఛళ్లుమని మోగింది...రామమూర్తి చెంపమీద...ఖంగారు పడి పోయినాడు...నాకూ, ఏమిచేయడానికీ...తోచలేదు...

'...క్షమించండి...మీ ఎదట... మీ స్నేహితుణ్ణి, అవమానించినందుకు; కాని, మీరు చూడాలనే...

'బలేదా...' అని మెచ్చుకొన్న చూపుతో, ఆ అమ్మాయి కరస్పర్శ చేసి ...[illegible], తలవంచుకుని... లోలో నవ్వుకుంటూ—రామమూర్తి మాట మరచి పోయి...బయటికి వచ్చేశాను...

—జయ...విజయీభవ...అని, ఎవరుయిగా కర్ర... ఎక్కడనుంచి ఊడిపడ్డాడో...నవ్వుతూ దోవకు అడ్డంగా నిలుచుని ఉన్నాడు...

రామమూర్తి...ప్రాణప్పడి పోయినాడు...

... ...

రామమూర్తికి అప్పటినుంచీ, దీక మొదలు...బీచి దాయలకన్నా వెళ్లడంలేదు...చెదిరిన క్రాఫ్ సరిచేయడంలేదు...

చదువు సాగకపోయినా...వేళకు భోజనంచేసి... ఇంటిపట్టున నిద్రపోతున్నాడు...

కాని...ఇది ఈలా సాగుతుందని...నాకు ఏమాత్రమూ నమ్మకంలేదు...మళ్లా...

—ఐనా...అందాకా వస్తే...అప్పుడు చూసుకోవచ్చు:

టెక్నిక్

కొడవటిగంటి కుటుంబరావుగారు

మనం చేసే ప్రతిపనిలోనూ టెక్నిక్— ఒక విధానం, ఉండాలి. తరతరాల నించీ అనేకవిషయాలు రక్తంలో వస్తుండటం వల్లా, ఇతరుల ననుకరిస్తుండటం వల్లా మన మనేకపనులు జయప్రదంగా చెయ్యగలుగుతున్నాం. ఆదిలో నాలుగుకాళ్లమీద నడిచిన మృగం వెనకకాళ్ల మీద నిలబడి నడవాలని ప్రయత్నంచేసింది. అప్పుడా నడక చాలా అసహ్యంగా ఉండి ఉండాలి. కాని కాలక్రమాన అవసరమైన టెక్నిక్ సంపాదించి ఈనాడు రెండుకాళ్లమీద నడవటం అప్రయత్నంగా జరిగిపోతున్నది. తప్పటడుగులు వేసేపిల్లలు మధ్య మధ్య పడుతూండడం నడక కవసరమైన కండరాలు మొదలైనవి లేక కాదు, ఆటెక్నిక్ అనేది బాగా అలవడక. ఆవిధంగానే చాలామంది పెద్దవాళ్లయికూడా ఒంటినిండా, చుట్టూ, ఎంగిలి కాకుండా భోం చెయ్యలేరు.

ఈ టెక్నిక్—పనులు చేసేవిధానం—కాలక్రమాన మార్పు చెందుతుంది. అది సామాన్యంగా నాగరికతలో కలిగే మార్పుల ననుసరించీ, అభిరుచుల్లో మార్పుల ననుసరించీ ఉంటుంది.

భోం చెయ్యటమే తీసుకుందాం. ఈ నాటికింకా ఈ పని బహిరంగంగా చెయ్యబడటం లేదు జనసామాన్యం చేత. అందుచేత భోజనం చేసే విధానం ఒంటిమీద ఎంగిలి పడకుండా చూసుకునే వరకే ఉపకరిస్తుంది. కొంతకాలానికి నాగరికత ప్రబలి భోజనం బహిరంగంగా చెయ్యటం అలవాటవుతుంది. (అనేక కారణాలవల్ల అది చాలా అవసరం. ఇప్పటి నాగరికతలోనే వనసమారాధనల్లోనూ, పంక్తి భోజనాల్లోనూ, ప్రతిరోజూ కాఫీహోటల్లూ, పూటకూళ్ల ఇళ్లలోనూ బహిరంగంగా భోజనం చెయ్యటం జరుగుతూనే ఉంది.) అప్పుడు మీద ఎంగిలి పడకుండా చూచుకుంటే చాలదు. చూసేవాళ్లకు అసహ్యం కలగరాదు. ఇప్పుడు పాశ్చాత్యు లేదైనా తాగేటప్పుడు అసహ్యంగా చప్పుడు కారాదు, అంతా ఒక్క గుక్కను తాగరాదు, (తినేదానిమీదనే దృష్టిఉన్నట్టు కనపడకుండా ఉండటానికి తింటున్నంతసేపూ ఏవో స్వల్పవిషయాలను గురించి మాట్లాడుతూండాలి. ఇంకా ఇటువంటివి ప్రతిదాన్లోనూ ఉంటూనేఉంటై. వాటిలో ఏది చాతకాకపోయినా ఆమనిషిలో అంతవరకది తీరని లోటే.

సందర్భానుసారంగా ఒకే నాగరికతలో ఒకే పని చెయ్యటానికి భిన్నమైన టెక్నిక్ కావలిసివస్తుంది. మనం మామూలుగా మాట్లాడేటప్పుడు వినేవాళ్ళర్థం చేసుకోవటమే పరమావధి. అదే నాటకరంగం మీద మాట్లాడటానికి పరిశుద్ధమైనఉచ్చారణా దూరానికి స్పష్టంగా వినపడే శృతీ అవసరం. రైలందుకోటానికి పరిగెత్తేవాడెట్లా పరిగెత్తినా తొందరలేదు రైలందితే సరి. అదే మైలురేస్ చేసేవాడు చాలా మెళుకువలు తెలుసుకుని మరీ పరిగెత్తాలి.

ఈ టెక్నిక్ కళలోకి వచ్చేటప్పటికి ప్రాణంతో డేస్తుంది. నృత్యం తీసుకోండి. దానికి ప్రాణం లయ. దాని శరీరం టెక్నిక్ అభివృద్ధినిపట్టి ఉంటుంది. [illegible]క్ శ్రవణగోచరం కాగానే సాగం దొరా దొరసాన్లు మెల్లిగా అటూ ఇటూ ఊగుతూ లయను సూచిస్తారు కూర్చున్నచోటినించి కదలకుండానే. అదే నృత్యమైతే నూటికి తొంభైతొమ్మిదో ఇంకా ఎక్కువో నృత్యం చెయ్యగలవాళ్లు తేల్తారు. లేచి కదలవలిసి రాగానే కొంతమంది వెనక పడతారు. ఈ నృత్యంలోకి నవరసాలు లాక్కొచ్చి వాటి కనుగుణ్యమైన అభినయం చెయ్యమనేటప్పటికి ఎంతో టెక్నిక్ అవసరం కావటమే కాక, ముందుగా ఆ టెక్నిక్ ఇట్లా ఉండాలి అని తేల్చటానికే చాలా శాస్త్రయుక్తమైన శోధనా, నియమాలూ, అభ్యాసమూ తప్పనిసరవుతై. ఇంతటితో ఆగక నవరసాలన్నీ మళ్లీ విభజనచేసి మనిషి ఒప్పించగలిగిన రసాలు కొన్నివందలయ్యేటప్పటికి అక్కడక్కడా ఒక్కొక్కడు తేల్తాడు. ఈ రసాల విభజనకు కాని భరతశాస్త్రానికి కాని అంతూ పరిపూర్ణత్వమూ లేవు. శాస్త్రానికి తాత్కాలికంగా పరిపూర్ణత్వం మనమే ఇచ్చి తృప్తిపడవచ్చును, కాని నాగరికత ఆగేది కాదు. క్రమంగా, ఒంటిమీద పడకుండా

భోగం చెయ్యటంతో మనుష్యులు తృప్తిపడనట్టే నవరసాలతో తృప్తిపడక ఇంకా నాజూకైన రసాలు కోరతారు. దేంతోనో, దాంతో తృప్తిపడటమే పరమావధయితే ఎక్కడివాళ్ళక్కడ కూర్చుని ఊగి ఇదే నృత్యం అనవచ్చును. డెబ్భైరెండు మేళకర్తలతోనే తృప్తిపడి జన్యరాగాలకు ఉద్వాసన చెప్పవచ్చును.

అంత మాత్రానికే సంభవాలైన రసాలన్నిటికీ ప్రాముఖ్యత ఇవ్వాలనిగాని, జన్యరాగాలన్నిటికీ స్థానం ఇవ్వాలనిగాని నా అభిప్రాయం కాదు. ఎన్నిరకాల ఇళ్లు కట్టవచ్చునో అన్నిరకాల ఇళ్ళూ కట్టుకుంటున్నామా; కళాదృష్టిలో వాటికిస్థానం ఉండటం చాలా అవసరం. అందుచేత ఇది గుడ్డెద్దు చేనుపడ్డట్టు సిద్ధించే విషయం కాదు. నేను చెప్పినశాస్త్రయుక్తమైన శోధనవల్లగాని ఏదీ తేలదు. సముద్రుడైనవాడు ప్రసవవేదన అభినయించి చూపేదాకా, కళాదృష్టిలో ఆ వేదనయొక్క అభినయానికి స్థానం ఉందని మనం కలలోనైనా భావించలేక పోవచ్చును.

ఇకనాటకం ప్రదర్శనానికి వచ్చేటప్పటికి ఎంత టెక్నిక్ వినియోగింపబడుతుందో చూచేవాడూహించుకోవటం అసంభవం. ఒక్కరోజులో "నాటకం గీకేసి ఒక్క రిహార్సలయినా లేకుండా నాటకం ఆడి ఆ నాటకం జయప్రదం చేద్దామని కాని ప్రదర్శన సఫలం చేద్దామని కాని అనుకోవటం భ్రమ. "వేనరాజు"కు మద్రాసులో జరిగిన సత్కారాన్ని గురించి విన్నాం కదా!

టెక్నిక్ అనేమాట చాలామందికి ఏవగింపుగా ఉండటం నేను స్వయంగా గమనించాను. వాళ్ల ఉద్దేశంలో ఆ మాట నాటకాలను గురించీ అభినయశాస్త్రాన్ని గురించీ ఏమీ తెలీనివాడు చాలా తెలిసినట్టు కనపడటానికి ఊతఊతగా ఉండే నిరర్థకమైన పదం. నిజమే. మాటలను దుర్వినియోగం చెయ్యటం అంతటా జరుగుతూనేఉంది. ఈ మధ్య మా ఊళ్ళో బిచ్చగాడు "మీ హరిజన్నుణ్ణి!" అంటూ వెంటపడుతున్నాడు కాంగ్రెసువాళ్లకే చాలా తలనొప్పిగా! రచనలోనూ ప్రదర్శనలోనూ విధానమంటూ లేదనేవాళ్ళకు చెప్పేదేముంది?

నాటకం రాసేవాడు ముందు టెక్నికల్‌గా నాటకంలోపాలు లేకుండా చూసుకోవాలి. దానికి నాటకం బాగోగులతో ఏమీ సంబంధం లేదు. కన్యాశుల్కం మంచినాటకం కాదని ఎవరూ అనరనుకుంటాను. దృశ్యం మధురవాణి ఇంటిముందునించి చప్పున చెరువుగట్టుకు మారుతుంది. రివాల్వింగ్ స్టేజిమోహం ఎరగని ఆంధ్రులు ఇక్కడ ఏం చెయ్యాలి. మా పూర్వులు చెరువుగట్టులేకుండా పని గడిపేస్తున్నారు. సహజంగా ఉంటుంది కదా అని ప్రతిఅయిదు నిమిషాలకూ ఇద్దరు ముగ్గురు పాత్రలచేత ఒక్కసారిగా మాట్లాడిస్తే చదవటానికి బాగున్నా చూడటానికి దుర్భరంగా ఉంటుంది. ఈ విధంగా టెక్నిక్ లోపాలు వేనవేలుగా ఊహించవచ్చును. రచనా విధానంలో బ్రహ్మాండమంత లోపాలుకల నాటకాలు నిరాఘాటంగా ప్రదర్శించబడుతున్నై. మల్లాది అవధానివంటి కుర్రవాడు అసంపూర్ణ రామాయణం రాసి చూపిస్తేనూ చింతాదీక్షితులు ప్రభృతులు నాటకప్రహసనం రాసి చూపిస్తేనూ ఆంధ్రులు లోపాలున్నవని గమనించేటట్టూ లేకపోతే లేనట్టూ. వారైనా ప్రదర్శనా విధానంలో కలలోపాలు బహిరంగపరిచారు. రచన!

• నాటకం రాసేవారూ, ప్రదర్శించేవారూ నటులూ— ఈముగ్గురూ ఏకమైతే కాని నాటకం రక్తికీ రంగానికి రాదని "ప్రబుద్ధాంధ్ర" యొక్క గతసంచికల్లో ఒకదాన్లో సూచించబడ్డది. అట్లా జరగనివటంలో ఎంతభయంకరమైన పొరపాట్లు జరిగేదీ ఊహించవచ్చును. బెర్నార్డుషా రాసిన "డెవిల్స్‌డిసైపుల్" అనే నాటకం కొత్తలో ప్రదర్శించే టప్పుడు ముఖ్యపాత్రధారి విమర్శకుల సూచన ఒకటి ఆధారం చేసుకుని షా అభిప్రాయానికి విరుద్ధంగా నటించాడు. ముఖ్యపాత్రయొక్క శీలానికే భంగం కలిగింది! అవిధంగానే భమిడిపాటి కామేశ్వరరావుగారి నాటికలు ప్రదర్శించే టప్పుడు ఎక్కడ నాటకకర్త సహజంగా ఉండాలని ఉద్దేశించాడో ఎక్కడ విపరీతంగా చెయ్యాలని ఉద్దేశించాడో కనుక్కోకుండా చేస్తే రసం లోపిస్తుంది. నాటకం అభివృద్ధవు

తున్నకొద్దీ దాన్ని పాడుచెయ్యటానికి బాగుచెయ్యటానికీ సూక్ష్మమైన లోపాలే పనిచేస్తై. ఆరోజు కారోజూ నాటకరచయితా నటుడూ ఈ సూక్ష్మదృష్టిని అలవాటు చేసుకోకపోతే నాటకకళ అభివృద్ధి పొందేది ఉత్తిది.

ఎంతో దూరం పోనక్కర్లేదు. కన్యాశుల్కం మినహాయిస్తే మిగతా నాటకాల్లో బంతులను నటుడు కొద్ది స్థూలనియమాల ననుసరించి దాదాపు ఏవిధంగా నైనా చెప్పవచ్చును—చెప్తున్నాడు.

"ప్రతీ గాడిదకొడుకూ నాయింట్లో తిని వన్న నేవాడే! తాంబూలా లిచ్చేశాను. తన్నుకుచావండి!"...

"మాటలు మా బోదిగా వస్తున్నాయ్!—నన్నేనా వెధవలంటున్నాడు!"...

ఇటువంటి వాక్యాలు రెండు విధాలుగా చదవటం ఎట్లాగో నాకు బోధపడలేదు. సమర్థుడైన నటుడికి సహితం "ఈ వాక్యం ఎట్లా చెప్తే బాగుంటుందా!" అనే సమస్య వచ్చినప్పుడు దావాక్యాలు నాటకంలో నించి ఎత్తివెయ్యటం చాలా మంచిది. ఆలెక్క ప్రకారం చాలా నాటకాలు లేస్తై.

అసలు మన తెలుగులో చాలా డ్రామాలు డ్రామెటిక్‌గానే ఉండవటం లేదేం ఖర్మమో!

నాటకం రాసేవాడూ, నటించేవాడూ ప్రదర్శించేవాడూ పోగా వారి టెక్నిక్‌ను స్థిరపరచేవి కనీసం రెండున్నై. ఒకటి భాషా, రెండోది ప్రేక్షకవర్గమూ.

లక్షణబద్ధంగా పద్యాలు రాసేవాడికైనా అక్కర్లేని భాషావాఙ్మయాలు నాటకం రాసేవాడి చేతులో ఉండాలి. కవికి పదిమాటలు దొరికేచోట నాటకం రాసేవాడికి ఒకమాటే దొరుకుతుంది. కవిత్వం కన్న పెద్దకళ నాటకం రాయటం. ప్రతాపరుద్రీయంలో మంగళ్లకూ చాకళ్లకూ సాయిబులకూ తడుముకోకుండా భాష సంపాదించిన మహామహోపాధ్యాయుడికి రాజుకూ, మంత్రులకూ భాష దొరకలేదు. వాళ్లకు గ్రాంధికం ఉపయోగించటం వల్ల ఏమీ ఉపయోగం కాలేదు. ఆయన భాష దొరక్క గ్రాంధికం ఉపయోగించాడని కాదు, గ్రాంధికం తప్పని ఆయనకు తెలిసి ఉన్నట్టయితే తగిన వాడుకభాష దొరకటంలో కొంత కష్టమై ఉండేదని. ప్రతాపరుద్రుడు ఏభాష మాట్లాడా డన్న సమస్యే లేదు. ఉంటే ఆరోజుల్లో తురకలూ, మంగళ్లూ, చాకళ్లూ ఏం మాట్లాడా రన్న సమస్యా ఉంటుంది. (హైదరుజంగుకు హిందీ ఉపయోగించి గడుపుకుంటున్నప్పటికీ, వినే వాళ్లను గౌరవించే నాటక కర్త సమస్త సజాతులకూ ప్రేక్షకులకు తెలిసిన భాష ఉపయోగిస్తాడు. బుస్సీ ఫ్రెంచి మాట్లాడటం అసంభవం, అప్పుడు పాశ్చాత్యుడు తెలుగు మాట్లాడినట్టు రాయటం తప్పదు. అట్లాగే హైదరుజంగూ తురక తెలుగు మాట్లాడాలి కాని ఏదీ కాకుండా హిందీ ఏమిటి?) మరి ప్రతాపరుద్రుడు వాడుకభాష మాట్లాడితే అగాంభీర్యం ఉండదేమో! దానికి వాడుకభాషమీద ఎంతో పట్టు ఉంటేనేగాని రాయటం కష్టం. అందుకని ప్రతాపరుద్రుడు మొదలైనవాళ్లు స్వేచ్ఛగా గ్రాంధికం ఉపయోగించారు.

కళను ప్రదర్శించే విధానానికీ ప్రేక్షకుడికీ చాలా సంబంధం ఉంది. [illegible], నటనాలు మొదలైనవి పెద్ద [illegible] ప్రకటించటంలో [illegible] నాటకాల్లో దేశ దేశానికీ మారుతున్నాయి. [illegible]కే చాలా [illegible] ఉంటున్నది [illegible] భాష [illegible] లని [illegible] చేస్తున్న [illegible] చూపుతున్నది [illegible] వ్యక్తిత్వం [illegible] వ్యక్తిత్వం మనకు బాగా [illegible] కఠోరంగా [illegible].

నేను భిన్నదేశాల [illegible] తీసుకుంటున్నాను. ఒక ఇంగ్లీషు నటుడీమధ్య ఈ విధంగా చెప్పాడు. "నేను భాషాప్రకటనా విధానం ప్రేక్షకులను బట్టి మారుస్తున్నాను. శనివారం మాటినీనాడు హాలంతా పనిచేసుకునేవాళ్లతో నిండి ఉన్నప్పుడూ, కర్ఫ్రేలన్స్ ఉద్యోగస్థులతో నిండి ఉన్నప్పుడూ ఒకటే రకంగా చెయ్యటం అసంభవం!" ఒకటే భాష, ప్రేక్షకులు ఒక సంఘంలోవాళ్లే! స్థానం నరసింహారావుగారు సికింద్రాబాదు ప్రేక్షకులకు "మేం కన్యాశుల్కం ఆడితే, మీరు దాన్లో రసం గ్రహించలేరు" అన్నప్పుడు కొంతమందికి కోపం వచ్చింది.

నేను వింటుండగా అక్కడ కొందరు పెద్ద లీవిషయం తెచ్చి ఆగ్రహం సూచించినపుడు నరసింహారావుగారిది తప్పేనని నేను ఒప్పుకోవలసి వచ్చింది. వారు మొహాన పట్టుకుని అన్నట్టు వాళ్లు అడివి మనుష్యులే అనుకున్నా, వాళ్ల కర్థమయ్యేటట్టు నటించగల నేర్పు నరసింహారావు గారిలో ఉంటే ఆముక్క అనక్కర్లేక పొయ్యేది!

య్యాఁ—ర్హిషిఖెయ్

విశ్వనాథ సత్యనారాయణగారు ఎం. ఏ

ఉరిఖిలా నీగ్రోనాయకుఁడు. అతనికి నాకు మొదటిసారి పరిచయము చిత్రముగా నైనది. కివు సరస్సుదగ్గర గుబురైన చెట్లపైని మాటుపెట్టి పులికై నే నెదురుచూచుచుంటిని. అది మసకవేళ. అనేక వనమృగములు దప్పికకై వచ్చుచుఁ బోవుచున్నవి. రెండు మూఁడాడసింహములు వచ్చినవి. నేను పులినే కొట్టవలెనని యాగితిని. ఇంతలో నా వెనుక భయంకరమైన ధ్వని యైనది. నేను వెనుదిరిగి చూచితిని. ఉత్తరాఫ్రికాలో గనిపించు బాబ్బరీవానర మొకటి తీవ్రమైన యమ్ముచేతఁ గొట్టబడి తత్తరమై పడిపోవుచుండెను. చెట్టుక్రిందికి జూచితిని. తలలో ఈకలు, కట్టిన నాకుబట్టలు, గాఢమైన నలుపు గల నొక నీగ్రో వేటగాఁడు పరుగెత్తుకొని వచ్చుచుండెను. అతడువచ్చి నన్ను దిగిరమ్మని సంజ్ఞచేసెను. నేను దిగివచ్చితిని. నాకుఁ గొంచెము కొంచెము నీగ్రోభాష తెలియును. అతనికిఁ గొంచెము కొంచెము ఫ్రెంచిభాష తెలియును. బాబ్బరీ వానరము నన్నుజూచి నా మీఁద దుముకఁబోవుచున్నదనియు నందుచేత నతఁడు దానిని విషలిప్తబాణముతోఁ జంపితిననియు నిటువంటిచోట్ల మాటుపెట్టరాదనియు, బాబూన్, గిబ్బన్ మొదలైన వానరములు మనుజుల నూరకే యెదురించుననియు, వృక్షములమీఁద గూడ మనిసి సురక్షితుఁడు కాఁడనియు, జెప్పెను. మే మిర్వురము కలసిపోతిమి. నాటనుండి యురిఖిలాకును నాకును మైత్రి. ఉరిఖిలా విచిత్రపురుషుఁడు. నీగ్రో పల్లెలలో నడవిలో నీగ్రో జాతివానివలెనే వేసము ధరించియుండును. పెద్దపట్టణములలో బెల్జియనులవలె వేషముధరించి మంచి నాగరికునివలె సంచరించును.

నేను యామయా పట్టణమునే నివసించుచుంటిని. యామయా అరువిమినది యొడ్డుననున్నది. అరువిమి కాంగోనదికి శాఖానది. ఉరిఖిలా పట్టణమునకు వచ్చినపుడెల్ల నాతో గలసి మాటాడును. ఒకనాడు సాయంకాలము మే మిర్వురము నరువిమియొడ్డున నడచుచుంటిమి. కొంతదూరము పోయిన తరువాత నొక పెద్దదిబ్బవద్ద నిలుచుండి యురిఖిలా రెండుచేతులు జోడించి యెదుటనున్న ఫాలమున శిరస్సున నద్దుకొని నమస్కారించి వంగి శిరసు నేల నాన్చెను. నే నేమిటని యడిగితిని. అతడు నేత్రములయందు సునిశితత్వము భాసించగా య్యాఁ ర్హ్వా హిషిఖెయ్,—య్యాఁ ర్హ్వా హిషిఖెయ్ అన్నాడు. అతడన్నది నాకుఁ దెలియలేదు. నే నప్పుడడిగినను నతడు చెప్పినట్లులేదు. అతఁడు దీర్ఘాలోచనా పరుడై తల వంచుకొని రెండుచేతులు వీపువెనుక గలిపికట్టి నడచుచుండెను. కొంతదూరము పోయిన తరువాత నతడు నా వంక దిరిగి "య్యాఁ ర్హ్వా హిషిఖెయ్ నెఱుగవా" యనెను. నే నెఱుగ నంటిని. అతఁడు 'హిషిఖెయ్ గొప్పకవి. మా భాషలో నతఁడువ్రాసిన గీతములు చాలయున్నవి. అతఁడు డడనిసిట్టు. వాగులోనిచేప. కాంగోబిడ్డ! యనెను.

నేను నీగ్రోభాషలోఁ గొన్ని మధురములైన గీతము లున్నవని యెఱుగుదును. నీగ్రోల గొంతులలో మహా మాధుర్యమున్నది. వారి కొన్నిపాటలు వారు పాడుచుండగా వారి శరీరముల నైల్యము, వారి మొగముల యందలి వికారము నున్నవా, లేవా యనిపించుచుండును. నిజమునకు నీగ్రోవారి సంగీతశక్తివలన యురపుదేశపు సంగీత మెంతవృద్ధి పొందినది! ఉరిఖిలా యిట్లని చెప్పెను. 'హిషిఖెయ్ మీ బెల్జియనుల నాగరకత గిట్టనివాఁడు. అతడు మొదటినుండియు తనగీతములయందు మీ తెల్లవారి మార్గములు నిరసించుచుండెను. హిషిఖెయ్ నావలె మోటువాఁడు కాఁడు. అతడు మీవలెనే, మీ దుస్తులనే వేసికొనుచుండెను. అతడు ఫ్రెంచిభాష వ్రాయను చదువను గలడు. అతడు తనగీతములు ఫ్రెంచి లిపిలోవ్రాసి, ఫ్రెంచిభాషలో వానికర్థమువ్రాసి పత్రికలలో ప్రకటించుచుండెను. అతనిగీతములు న్యాంగ్వే, న్యూ ఆంట్వర్పు, లాయాంగో మొదలైన పెద్దపట్టణములలోఁ గూడఁ జదువుచుండిరి. ప్యారీనగరములో నతని గీతములయందు గొప్ప సానుభూతి కలిగెను."

"కాని కాంగోదేశమున నివసరీలకు నిచ్చటి పాలకులకు నతని ప్రబోధము గిట్టినది కాదు." నేను "నీకతని గీతము లేమైన వచ్చునా" యని యడిగితిని. అతడు వచ్చునని తల యూపెను. నే నొకటి పాడుమంటిని. అతడు తనగొంతు మంచిది కాదనియుఁ దననోటఁబడి హిమిఖయ్ మధురగీతములు పాడై పోవచ్చుననియుఁ జెప్పి యిట్లనెను "కివు సరస్సుమీద కిస్సాలికా యను నొక నన్ననిపిట్ట యెగురుచుండును. దానికూత మిక్కిలి సన్ననై యది యొక విచిత్రముగ నుండును. కిస్సాలికా మఱి యొక సరస్సుమీఁద నెగురదు. ఇంకొకచోట నుండదు. ఈ 'ఇటురీ' (అరుమిమినది కింకొక పేరు) పది వరుగులపైని నన్నగా నుండి యొకకొండ లోయలో నొకరాతి బెజ్జము నుండి జారిపడును. ఆ పడునవ్వాడు క్రిందనున్న చెట్లకొమ్మలపైఁ బడుచుండును. ఆపడునవ్వా డొక సన్ననిధ్వని కలుగును. కిస్సాలికాకూత యా ఇటురీ యాకు మీద పడుధ్వనివలె నుండును.

> కివుపై కిసాలికా, కివుపై కిసాలికా
> ఇటురి ఆకులపైన చిటిలిపడు కిసాలికా
> ఫ్రాంసుల తుపాకికై ప్రాణముల విడలెదవో
> కివునీట నీశవము శవకుపలు సేయునో
> కివుమీది కిసాలికా కివుపైని కిసాలికా
> నీవు కివుకలసెదవు నేను కివుకలసెదను
> మన తియ్యనగుపాట మాయమైపోవునా!
> కివుమీది కిసాలికా కివుపైని కిసాలికా
> ఇటురి జొంపముమీద చిటిలిపడు సవ్వడుల
> నీనామధురగీతి నిచియుండును లెమ్మ
> కివుమీది కిసాలికా కివుపైని కిసాలికా.

ఊరిఖలా కంటి తడవలయందు సన్నని నీటి బిందువులు చూడను. అతడొక తన్మయత్వ స్థితిలో నుండెను నే నతని బుజముపైఁ జేయివైచి "ఊరిఖలా" యంటిని. అత డదరిపడెను. నేను 'హిమిఖయ్ తరువాతి కథయేమి' టని యడిగితిని. ఊరిఖలా మరల చెప్ప నారంభించెను.

హిమిఖయ్ దేశ్ముడు. కాంగోనది యవతార మెత్తిన మూర్తి. అతనిని నశింపఁజేయుట యెట్లాయని తిక్కిన వారందఱుకుఁ బుట్టెను. అందులో మా నీగ్రోలుకు జాలమంది యుండిరి. యాముయూకు గ్రోత్త గవర్నరు వచ్చెను. ఆరోజున హిమిఖయ్‌ని మాట్లాడవలసినదని బలవంతపెట్టిరి. హిమిఖయ్ మాట్లాడెను. అతడు వ్రాసిన కీర్తనలు కొన్ని పాడెను. వాని కర్థములు చెప్పెను. జనమెల్లరు తుపాకి వేసి నట్లుండిరి. ఆనాడు హిమిఖయ్ కాంగో దేవతవలె మహాభయంకరుడయ్యెను. పడవలను దలక్రిందులుచేయు కాంగోనదివలె నతఁ డందరి మనస్సులను తలక్రిందులు చేసెను. ఉన్నత ప్రదేశములనుండి క్రిందికి లంఘించు కాంగో పాతములవలె హిమిఖయ్ అల్పభావముల మీదికి లంఘించెను. అతడు మాటాడినంత సేపెవ్వరును గదలలేదు. అందఱు నిర్భ్రాంతి యో యానందమో యనుభవించుచుండిరి. నాడెవరి దారిని వారింటికిఁ బోయిరి. మఱునాడూరిలో గందరగోళము బయలుదేరెను. ఒకడు హిమిఖయ్ గర్వియని, మఱొకడు హిమిఖయ్ రాజద్రోహియని, యింకొకడు హిమిఖయ్ గవర్నరును నిందించెనని, వేఱొకడు హిమిఖయ్ క్రైస్తవ మతమును విట్టిపోసెనని నోటికొక మాటగాఁ బెలరేగిరి. నిజమునకు హిమిఖయ్ ఆనాడు తన పద్యములను జదివెను. వాని కర్థములు చెప్పెను. గవర్నరును బాగడెను. నీగ్రోల కవితాశక్తిని మెచ్చుకొనెను. అతడు చేసిన దింత మాత్రమే. హిమిఖయ్ గొప్పవాడని, నీగ్రోజాతి సంప్రదాయము ననుసరించువాడని, హిమిఖయ్ కవితాశక్తి ముందు తామంత నిలువజాలమని హిమిఖయ్ మీదఁ గత్తికట్టి క్రైస్తవులైన నీగ్రోలును పాలకుల యందలి మిషనరీలును హిమిఖయ్‌ని పత్రికలలో దూషించిరి. ప్రతి పత్రికలోను దొంగ హిమిఖయ్, విప్లవకారుడు హిమిఖయ్ అని వ్రాయ మొదలుపెట్టిరి. హిమిఖయ్ వీనికి వేనికిని సమాధానములు వ్రాయలేదు. తరువాత నెలనాళ్లకు హిమిఖయ్ మీద పెద్దకేసు పెట్టిరి. హిమిఖయ్‌ను బట్టుకొనుటకు రాజభటులు వచ్చిరి. హిమిఖయ్ తానప్పుడొక పాట పాడెను. ఆ పాటలోని యర్థమిది.

'ఒక కట్టెలవాడడవిలోఁ జెట్టు నరకుచుండెను. మఱొక చెట్టుకొమ్మ యతని తలమీద రెమ్మలానించి

గాలి విసరుచుండెను. అతనికి చీదరయెక్కి విసుగుకొని యాకొమ్మను నరకివేసెను."

అతనిని రెండుమాసములు ఖైదులో నుంచిరి. తరువాత జామీను మీద విడుదలచేసిరి. మా దేశములో ఖైదులనగా మీ రెఱుగుదురుకదా! ఖైదులోనుండి బయటకు వచ్చిన తరువాత హిమిఖయ్ అస్థిపంజరమై పోయెను. అతనికి క్షయవ్యాధి కలిగెను. అతడు ప్రతిదినము సాయంకాలమున నెత్తురు గ్రక్కుకొనుచుండెను. అతడు రెండు నెలలు తీసికొని యొకనాడు చనిపోయెను. చివరి దినములలో నతడు వ్రాసిన గీతములు మాజాతి నంతయు నుద్ధరించుచున్నవని యురిఖిలా కన్నులు పెద్దవిచేసి ఇటురీ నీటిమీదకు జూచుచుండెను. నేను 'ఉరిఖిలా! హిమిఖయ్ కవిత్వము నాకు యొకటియు వినవలయునని యున్నది. అతడు చివరిరోజులలో వ్రాసెనంటివే, అది యొక గీతమును బాడగలవా' యంటిని.

•ఉరిఖిలా కన్నులలోనికి నీళ్ళు వచ్చెను.

ఇటురి, ఇటురి
ఒత్తిడి పొందకోయ్
నెత్తురు గ్రక్కకోయ్;
ఇటురి, ఇటురి.
కొండఖైదును వదలి
పిండుసీరము ప్రిదిలి
ఇటురి, ఇటురి.
నాపాటలోఁ గలిసి
నాట్యమాడిన ఇటురి
ఒత్తిడి పొందకోయ్
నెత్తురు గ్రక్కకోయ్
ఇటురి, ఇటురి.

"ఈపాట యతడొకనాడు సాయంవేళ నెత్తురు గ్రక్కుకొని ఇటురీ నదివంకఁ జూచుచు గానము చేసెను" నేను మనస్సులో హిమిఖయ్ యెంత సుకుమారకవి యనుకొంటిని. ఉరిఖిలా మరల నిట్లు చెప్పెను. "ఇందాక నేను నిలుచుండి పూజచేసినచోట హిమిఖయిని తగులబెట్టినాము. ఆదారివెంటఁ బోవుచున్నపుడు నీగ్రో నైయైన ప్రతివాడును హిమిఖయియందు దన గౌరవము ప్రకటించి పోవలయును. హిమిఖయి శరీరము మాత్రము మట్టిలో గలసిపోయినది. అతని యాత్మ కాంగోనదిలో పోయి మరల గలసికొన్నది.

హిమిఖయ్ చనిపోయిన తరువాత నీగ్రోజాతిమీద పాలకు లెక్కువ పగ సాధించ నారంభించిరి. మా పూజలు, మా యాచారములు, సర్వము నెడల విరోధభావ మెక్కువైనది. హిమిఖయ్ అన్నచో ద్వేషము వెల్లడించిన మా వారి కతని గొప్పదన మిప్పుడు తెలియుచున్నది. హిమిఖయ్ కాంగోనదిమీద నొకపాట వ్రాసెను. ఆపాట యిప్పుడు ప్రతినీగ్రోయును బయుండక ముందొకసారి పాడుకొనిగాని నిదురపోడు."

నే నాపాట పాడుచుంటిని.

మెఱికలపై దూకే కాంగో
మెట్లపై నురికే కాంగో
రాళ్లపై గదలే కాంగో
బుడగలుగాఁ గట్టె కాంగో
నల్లని దేహాపు కాంగో
తెల్లని బుడగల కాంగో
పడవలు విరిచే కాంగో
కడవలు నించే కాంగో
కమ్మని పాటల కాంగో
జిమ్మని చలికల కాంగో
నీగ్రో కాంగో, నీగ్రో కాంగో
చావని కాంగో, చావని కాంగో
నల్లని కాంగో, నల్లని కాంగో
మెట్లల దూకే కాంగో
మెఱికల ఉరికే కాంగో.

నే నీ విచిత్రమైన కవితాఫక్కిలో గల యొక విచిత్రమైన వ్యంగ్యభావమును జూచి యాశ్చర్యపోతిని. ఉరిఖిలాయును నేనును బయులు దేరితిమి. ఉరిఖిలా తన పల్లెటూరికి నన్ను రమ్మని యాహ్వానము చేసెను. ఇరువురము పోవుచుంటిమి. అడవిలోఁ బడి నడచుచుండగా నొకరొకరము మాటాడుకొనలేదు. కొంత దూరము

పోయిన తరువాత జీకటి పడినది. సూర్యాస్తమయము కాకముందే యడవిలోఁ జీకట్లు బలిసినవి. ఉరిఖిలా ప్రక్క నున్నంతవఱకు నాకడవి జంతువులవలని భయము లేదు. చీకట్లు బాగుగా ముసరినవి. ఉరిఖిలా పల్లె మఱి రెండు మైళ్లదూర మున్నది. దారిలో నొక చిన్న చెఱు వున్నది. దానిపై నొక పిట్ట సన్నని కూత కూసినది. ఆధ్వని వినినంతనే యురిఖిలా,

"కివు ఖై కి సొలికా
కివు ఖై కి సొలికా
ఉతిరి కిరు కొరితె
ఖుయ్ ఖొలితె కి సొలికా"

అని గంతులు వేయ నారంభించెను. ఉరిఖిలాకు డబ్బదియైదేండ్లు వయసుండ వచ్చును. అతఁడు లేడిపిల్ల వలె చెంగుచెంగున దూక నారంభించెను. నే నతని నందుకొన లేక పోతిని. నేను దూరమునుండి యురిఖిలా యని కేకపెట్టి పిలచితిని. అతఁడు నావద్దకు మరల దుముకుచు వచ్చి పగలబడి నవ్వెను. చేయి యాకాశము వంకఁ జూపించి యొక యీల వేసి

'కివు ఖై కి సొలికా
కివు ఖై కి సొలికా'

యని యఱచెను.

అతని పల్లెకుఁ గాలిత్రోవ దూరము. దట్టమైన యడవిలో నుండి దగ్గరత్రోవ యున్నది. అత డాత్రోవ తీసెను. కొంతదూరము పోవునరికి బొంయి మని పెద్ద ధ్వని వినిపించెను. ఒక వందమంది జనము పెద్దగా నఱచుచుండిరి. ఉరిఖిలా నది యేమిటని యడిగితిని. అత డిట్లు చెప్పెను. అచటికి దగ్గరలో ఇటురీ నదిలో గలియు నొక పెద్ద వాగుండెను. అది యానమీపమున పెద్ద తటాకము కట్టి మిక్కిలి లోతుగా నుండును. అందు మొసళ్లు, నీటిగుఱ్ఱములు నివసించుచుండును. నీటిగుఱ్ఱ మును వేటాడుట మిక్కిలి భయంకరమైన విషయము. నీగ్రోజాతివా రుచ్చులు పోసి పొదలవెనుక దాగియుండి యా యుచ్చులు నీటిగుఱ్ఱము కాళులకు దగిలించి బిగించి, దానిని వెలికిలద్రోసి వలలలో దానిని సంగ్ర హింతురు. అది బెదరిపోయెనా నీగ్రోల నందఱను విఱుగ ద్రొక్కును. దాని దీర్ఘదంష్ట్రిల నమము కనబిన నమలి వేయును. దానిని వేటాడుట మహాకార్యము. ఉరిఖిలా తన పల్లెవారు నీటిగుఱ్ఱమును బట్టుకొని యుండిరని చెప్పెను. నేనది చూడవలయు ననుకొని. మే మిద్దర మచ్చటికి బోతిమి. వంద కాగడాల వెలుగులో వెల్ల కిల పడి చావు బ్రదుకుల మధ్య నున్న యామహాజం తువు పడి యుండెను. అన్నివైపుల వలలు పట్టుకొన్న వారు, దాని కాళులకు బిగించిన పగ్గములు పట్టుకొన్న వారు నా జంతువును గదలకుండ జేయుచుండిరి.

రాత్రి రెండు జాములకు ఉరిఖిలా పల్లె చేరితిమి. రాతిరి నిదురపోవుచు, ఉరిఖిలా హిషిఖియ్ వ్రాసిన కాంగోపాట పాడి నిదురించెను.

"హఠాత్తుగా లభించినజాబు"

కాఖారి వేంకటరామారావుగారు

[వేసవికాలపు రోజు లవడంచేత తాపము బహుజాస్తీగా ఉంది. గాడుపులకి జడిసి ప్రజలు వీధి మొహం చూడలేకుండా ఉన్నారు. పన్నెండు గంటలు దాటిపోయింది.

భోంచేసి పడకగదిలో కొన్సేపు విశ్రమిద్దామని మంచంమీద శరీరం వాల్చాను. ఇంతలో వీధితలుపును ఎవరో తట్టినట్లుగా విన బడ్డాది. మా అబ్బాయిని పిలిచి "ఎవరో చూడమ్మా" అని చెప్పాను. మరిరెండు నిముషాలకి ఒక కవరు ఉత్తరాన్ని నా చేతి కిచ్చి "ఎవరో అబ్బి దీన్ని మీకిమ్మని చెప్పివెళ్లిపోయాడు." అని మాకుర్రవాడు చెప్పాడు.

కవరు విప్పగానే అందుల్లో రెండు ఉత్తరాలు నాకు కనబడ్డాయి; వాటిలో ఒకటినాకు రాయబడిఉంది. దానిలో సంగతులనుబట్టి అది ఒక తెలగా యువకుడు రాసినజాబని స్పష్టపడుతూంది. అడు గున పూర్తిసంతకంలేదు. "గో. రం" అని రెండు పొడిఅక్షరాలు మాత్రం అర్థంతెలియనివి ఉన్నాయి. అందుచేత అతడెవరో నేటికీ నాకు బోధపడడంలేదు.

రెండో ఉత్తరం ఆయువకుని తండ్రికి సంబంధించినదై ఉంది. తన జీవితంలో జరిగిన ఒక విశేష సంఘటనాన్ని వర్ణిస్తూ అతని జనకుడు రాసినలేఖ అది. దాన్ని చదవుతూన్నకొద్దీ విషయగౌరవాన్నిబట్టి

అందులోని వృత్తాంతాన్ని పూర్తిగా తెలుసుకోవాలనే ఆతురత నాలో అధికమై పోతూఉండేది. మధ్య నొకమారు మా ఆవిడ గదిలో ప్రవేశించి తమలపాకులమాట యెత్తేసరికి చదువుతూ ఉండగా అడ్డువచ్చిందని చిరాకుపడ్డాను కూడాను. కాబట్టి విశేష ఉపోద్ఘాతం లేకుండా ఆ తెలగాయువకుడు నన్ను తనజాబులో కోరినట్లు లేఖలను రెంటినీకూడా ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను. ముందు నాకు రాసిన ఉత్తరాన్ని చదివితేగాని విషయం సులభం కాదు కనుక మొదట దాన్నే వివరిస్తున్నాను.]

౧

నా పేరనున్న జాబు

"సహృదయ మహాశయా! నమస్కారములు.

"తమరు నన్నెరుగరు. కాని పత్రికలలోని తమ వ్యాసాలమూలాన్ని మీరు నాకు చిరపరిచితులే. ఈ లేఖల మూలంగా నేను వెల్లడించబోయే విషయమూ తమబోటి విశాలహృదయులు వినతగినదిగా తోచి, ముఖపరిచయము లేనప్పటికీ తమకీ జాబురాయ సాహసించినందుకు క్షమించ ప్రార్థన.

"ఇందులోని విషయం పూర్తిగా మా నాన్నగారికి సంబంధించినది. నాకు పన్నెండోయేట ఆయన వ్యవసాయం నిమిత్తమై మన్యం వెళ్ళారు. అటునుంచి వచ్చినతరువాతనించీ ఆయన ప్రవర్తన పూర్తిగా మారిపోయి నాకే కూడా ఆశ్చర్యం కలిగించేది. మనసు కలిసిన స్నేహితులకైనా ఆయనప్రకారం అర్థం అయేదికాదు. "ఆ నవ్వూ, ఆ చలాకీ, అన్నీ ఏమైపోయాయో? మన్యంలో కోయముండా కొడుకులేమైనా మూలికా ప్రయోగం చేశారేమో అని మా అనుమానం" అని వారు మా నాన్నగారు చనిపోయిన తరువాతరోజుల్లో మా సావిట్లో కూచుని గతించిన మిత్రునిగురించి విచారంతో అనుకుంటూ ఉండేవారు. "నేను పుట్టిన ఏడాదిలోపుగానే మా తల్లి చచ్చిపోయింది. మాతృప్రేమ ఎలాంటిదో ఎరగని నిర్భాగ్యపు జన్మనాది. ఆమె మరణించేటప్పటికి వివాహయోగ్యమగు వయస్సు దాటిపోలేదు మా నాన్నకి. కాని ఆయన మరి పెళ్ళి చేసుకోలేదు.

"రాజమహేంద్రవరంలోని తెలగాలలోకల్లా మా తాతగారిదే పెద్దభవంతి. ఆయనకి మా అమ్మ ఒక్కర్తె కుమార్తె అవడంచేత మా నాన్నని ఇల్లరికం తెచ్చుకొన్నారు. అత్తమామలకి అల్లుడూ, కొడుకూ తనేఅయి మా నాన్న తిరిగారని నేటికీ మా బంధువులంతా చెప్పుకుంటారు.

"మన్యం వెళ్ళిపోయిన తరువాత ప్రతి రెణ్ణెల్లకీ, మూడునెల్లకీ మా నాన్న రాజమహేంద్రవరం వస్తూ ఉండేవారు. క్రమేపీ తరచు రావడం మానేసి ఏడాదికోసారివచ్చి పదిరోజులుండి మళ్ళా వెళ్ళిపోయేవారు. ఇంకో పదిరోజులుండమని మా అమ్మమ్మ బలవంతపెట్టడం ఏదోసాకుచెప్పి ఆయన వెళ్ళిపోతూవుండడం నాకు బాగా జ్ఞాపకం.

"చిన్నయ్యని ఒక్కణ్ణే ఆయన తనతోకూడా మన్యం వ్యవసాయానికి తీసుకెళ్ళారు. రెండుతరాలనించీ మా తాతగారిల్లు కనిపెట్టుకుని ఉన్న నౌకరు చిన్నయ్య. మా తాతగారికి బోలెడంత కలప వర్తకం ఉండేది. మన్యాలలో తిరగడం, కలప బేరంచెయ్యడం, అమ్మడం అంతా చిన్నయ్యదే పని. చిన్నయ్య అంటే అంతనమ్మకం ఇంట్లో అందరికీ. అందుచేత మా అమ్మమ్మ వాణ్ణే మా నాన్నతో పంపించింది.

"అసలు చిన్నయ్యకి సంతానంలేదు. కాని మన్యంవెళ్ళిన మూడు నాలుగేళ్ళకి వాడికొక కొడుకుపుట్టినట్టు మాకు తెలిసింది. మొదట వెళ్ళడ మేమిటో అంతేగాని మళ్ళా ఆఖరుసారి పూర్తిగా మన్యం నించి మకాం యెత్తేసే వరకూ చిన్నయ్య రాజమండ్రీ గుమ్మం తొక్కలేదు.

"రాజమహేంద్రవరం వచ్చేసరికి చిన్నయ్యకొడుకు చంద్రయ్యకి రెండోయేడు. చూడ్డానికి ముచ్చటగా ఉండేవాడు. చిన్నయ్య అప్పటికి బాగా వృద్ధుడైపోయాడు. యావజ్జీవమూ మా సేవలోనే గడిపినవాడవడంచేత ఏపనీ చెయ్యలేనప్పటికీ వాడికుటుంబఖర్చు మేమే భరించేవాళ్ళం.

"అదే మొదలు మా నాన్నలో ఈవింత ప్రవర్తనకి. అసలు మన్యంలోనే ఈ లక్షణాలు కనబడ్డాయట కాని అక్కడ అంత తీవ్రంగా ఉండేవి కావని చిన్నయ్య చెప్పేవాడు. కారణం తనకీ తెలియదనే వాడిగోల.

"ఇంత గొడవతో మీకు విసుగెత్తిస్తున్నాను కాబోలు! ఆర్యా! క్షమించాలి. ఇంతవరకూ చెప్పకపోతే విషయం వివరంగా తెలియదు. మా నాన్న లోని ఈమార్పు ఏమిటో తెలుసుకోవాలని మీరు తొందరపడుతూ ఉండవచ్చును. మార్పు అంటే మనిషి యథాప్రకారం తెలివితేటలుగానే ఉండేవారు. కాని ఎప్పుడూ పరధ్యానంగా ఏదో ఆలోచనే. పూర్వపు సంతోషం ఆయనలోనుండి పూర్తిగా పోయింది. వ్యవహారాలన్నీ స్వయంగా చూసుకునేవారు. కాని అత్యవసరములైన పనులుంటేనేగాని స్నేహితులకైనా దర్శనం దొరకేదికాదు.

"ఎప్పుడూ మేడవసారాలోనే ఉనికి. ఇంక పచారుచెయ్యడం మొదలిడితే సాయంత్రందాకా ఏకపచారే. కుర్చీలో కూచుని ఆలోచన ప్రారంభిస్తే ఆ ఆలోచనకి అంతమేలేదు. ఎవరేనావచ్చి పిలిచేవరకూ అదే ఆలోచన. అదేమిటో, దేన్నిగురించో తెలిసేది కాదు ఎవరికీగూడాను. ఇంట్లో నాతోనేకాదు, అమ్మమ్మతోనేకాదు ఎవరితోనైనాసరే ముక్తసరిగా మూడుమాటలే. యుక్తవయస్సు వచ్చిన కుమారుడను నాతో అసలు మాట్లాడకుండానే రోజులకి రోజులు గడిచిపోయేవి.

"ఒక్కొక్కప్పుడు అర్థరాత్రివేళ చూసేవాణ్ణి. మేడవసారాలో అటూ ఇటూ తిరుగుతూ కనబడేవారు. తెల్లవారే వరకూ ఆయన అల్లా తిరుగుతూనే ఉండేవారు. అల్లాంటి రాత్రు లెన్నో

సేవ చేయగుదును. కొన్ని సమయాల్లో కన్నీటితోనూ, నిట్టూర్పులతోనూ రోజు అంతా గడిపేసేవారు. మా అమ్మ పోయిన తరవాతనైనా ఆయన అంతగా విచారించేవారు కారట.

“ఒక నాడు తెల్లవారుజాము మూడు గంటలప్పుడు నాకు మెళుకువ వచ్చింది. అంతటా గాఢనిశ్శబ్దం నిండి ఉంది. ప్రపంచకమంతా అంధకార ముద్రితమై ఉంది. మామూలు ప్రకారమే నాన్నగారేం చేస్తున్నారో చూడ్డానికి మేడవసారాలోకి తలయెత్తాను.

“ఆగాఢ నిశ్శబ్దమునుంచి మా నాన్న మాటలు స్పష్టంగా వినబడుతూంది. మనసులోని ఆతురతను అణుచుకోలేక నేనింకా సమీపంగా వెళ్లి చూస్తూ నిలుచున్నాను. చిన్నయ్య ఆయనని ఓదారుస్తున్నాడు. వారి మాటలు పూర్తిగా నాకు వినబడేవి కావు గాని “చిన్నయ్యా! ఇంక నేను మరిచిపోలేను. నన్నెందుకు ఓదారుస్తావు?” అని మా నాన్న అన్న మాటలు మాత్రం స్పష్టంగా వినబడ్డాయి.

“నాకా రాత్రి మరి నిద్రలేదు. నాన్న స్థితి చూసి నాకు ఎవరికే బాధగా ఉండేది. ఆ రాత్రి ఆయన మాటలకర్థం తెలియక నేనెంతో కొట్టుకున్నాను. ఆయన బాధ తెలుసుకుని తగిన సేవ చెయ్యాలని ఎంతో ప్రయత్నించాను. సంగతి ఏమిటో చెప్పమని చిన్నయ్యను ఎన్నిసార్లడిగినా వాడు “బాబూ! క్షమించండి. చెప్పడానికి నాకు ధైర్యం చాలదు.” అనడం తప్ప రెండోమాట అనేవాడు కాడు.

“ఇంతలో చిన్నయ్య చనిపోయాడు. వాడి చావుతో ఆయనకి బాధ మరింత ఎక్కువైపోయింది.

“ఇల్లా రెండు మూడేళ్లు జరిగిన తరవాత రోజుకి రోజూ క్షీణించిపోయి మా నాన్నగారు మరణావస్థను సమీపించారు. ఇంక రెండు రోజులకి చనిపోతారనగా ఆయన నన్ను పిలిచారు. ఎన్నడూ నన్ను అలా పిలవడం మామూలాయనకి లేదు. అలాగని నామీద కోపం చూపించేవారని నేను చెప్పను. నా ఖర్చుకి కావలసినంత డబ్బిచ్చేవారు. క్రమంగా ఇంటి పెత్తనమంతా నామీదే వదలిపెట్టేశారు. కాని సేవ చెయ్యాలని దగ్గర కెళితే మాత్రం ఒప్పుకునేవారు కారు.

“నన్ను తనకి సమీపంగా మంచంమీద కూర్చోమని ఆయన మెల్లిగా చెప్పడం ప్రారంభించారు “అబ్బాయీ! నాకు చావు సమీపించింది. నువ్వు ప్రాజ్ఞుడివైనావు. నీకు ఉపదేశించవలసిన విశేషజ్ఞానం నాదగ్గర లేదు. కుటుంబ వ్యవహారాలన్నీ నీకు తెలిసినవే. నాకు సేవ చెయ్యాలని నీవు పొందే ఆతురత చూసి నీ పితృభక్తికి నేను చాలా సంతోషించాను. మీ సేవలు నాకు ఆత్మశాంతి నివ్వలేవని మిమ్మల్ని వద్దనేవాణ్ణి కాని వేరే కారణం లేదు. పితృభక్తిపరులకి కలిగే శుభాలు నీకు కలుగుతాయి. సందేహం లేదు. ఇదుగో. ఈ కవరు నువ్వు తీసుకుని భద్రపరుచుకో. అందులో నా మనోవ్యధకి గల కారణాలు వివరింపబడి ఉన్నాయి. నేనీలోకాన్ని విడిచి పెట్టిన తరవాత కాని దీన్ని నీవు విప్పవద్దు. అందులో నేను రాసినట్లుగా నడుచుకోవలసి ఉంది నువ్వు. అల్లా నువ్వు వాగ్దానం చేస్తే చాలు నాకింకే విచారమూ ఉండదు.”

“ఆయన కోరిక ప్రకారం నేను ప్రమాణం చేశాను.”

* * * * *

“మా నాన్నగారిహలోకాన్ని విడిచిపెట్టేశారు. విచారపు దినాలు గడిచిపోయాయి. వచ్చిన బంధువులంతా ఒక్కొక్కరే వెళ్లిపోయారు.

“ఆర్యా! ప్రతిఘడియా మా నాన్నగారిచ్చిన జాబును చూడాలని నా మనస్సు తొందరపడుతూనే ఉండేదని మీకు నేను వేరే మనవి చెయ్యనక్కరలేదు. కాని శ్రాద్ధవిధులన్నీ ముగిసిన తర్వాత గాని నాకు తగిన మనశ్శాంతి చిక్కలేదు.

“ఒక నాటి రాత్రి అందరూ పడుకున్న తరవాత మేడమీద గదిలో ఒక్కణ్ణే కూచుని దీపం పెద్దదిగా చేసి మా నాన్నగారి జాబును చదవాలని తీశాను. ఆ ఉత్తరాన్ని చూసేసరికి నా శరీరం వణికిపోయింది. అందులో ఎలాంటి రహస్యం ఉంటుందో అని నా హృదయం కొట్టుకుంది.

“ఉత్తరమంతా మా నాన్నగారి స్వహస్తాలతోనే ఉంది. ఆ అక్షరాలవేపు చూస్తూ ఉండేసరికి ఆయనపడే మనోవేదనా మూర్తులైన వన్నీ తలపుకివచ్చి అప్రయత్నంగానే నా కళ్లు అశ్రుపూరితములైనవి. బాధానూచకమైన ముఖంతో మా నాన్నగారు నా దృష్టిపథాన్ని నిలిచారు. నా శరీరం జలదరించి పోయింది.

“మరి అయిదు నిముషాలకు కొంత ధైర్యం తెచ్చుకుని జాబును చదవడం ప్రారంభించాను. చదివేటప్పుడు నా భావాలు ఎలా గుండెనో చెప్పబూనడం లాభంలేదు. ఆ ఉత్తరాన్ని ఇందుతో మీకు పంపిస్తున్నాను. సిగ్గనుకోక మీరే ఊహించుకోవడం మంచిదని నా అభిప్రాయము.

“మహాశయా! నాన్నగారి జీవిత చరిత్రలో ఏ కొన్ని ప్రయాణం ఒక దివ్య సంఘటనగా నాకు తోస్తుంది. కొన్ని కొన్ని సంఘటనలు మనుష్యుని జీవితముపైని ఎలాంటి ప్రబలమైన మార్పులు తీసుకొస్తాయో తెలుసుకోడానికి మా నాన్నగారి ‘జీవితమొక’ ఉదాహరణంగా ఉంది. అయితే దేనియొక్క మంచిచెడ్డలుగాని దాన్ని పరిశీలించేవారి భావవైశాల్యాన్నిబట్టి ఏర్పడుతాయి. ఏ సమస్యనైనా విమర్శించాలంటే తగినంత సహృదయత లేనిదే సాగదు.

“ఆర్యా! నాన్నగారి అనుమతిపైనే ఆయన జాబును బహిరంగపరుస్తున్నాను. ఇట్టి విషాదవృత్తాంతములను సంఘీయులు తెలుసుకొని ఉండడం మంచిదని నమ్మి తన జీవితములోని ముఖ్యఘట్టములను తెలియచేసే తన జాబును ప్రకటించమని ఆయన అందులోనే నన్ను కోరినారు. ఆయన అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

తమకు తోచినరీతిని ఈలేఖలను రెండింటినీగాని, ఒక్కదానినేగాని మీయిష్టమువచ్చిన పత్రికయందు ప్రకటింతురుగాక అనిప్రార్థిస్తున్నాను. తమరు పత్రికా విలేఖకులని ఎరుగుదును. తమ వ్యాసాలయందు విశేష గౌరవం కలవాడను. కనుక తమ ద్వారా ఈజాబులను ప్రకటించడం నాఅభిప్రాయము. శ్రమయిచ్చినందుకు క్షమింతురని నమ్ముతున్నాను.

"చిత్తగించవలెను

"గో—రం—"

3

పైజాబుతోపాటు ఆయువకుడు "మా నాన్నగారిజాబు" అని పైనరాసి తండ్రి తనకు రాసిన ఉత్తరాన్ని కూడా అకవరులోనే నాకు పంపించాడు. ఆజాబును కూడా ఈక్రింద ప్రకటిస్తున్నాను]

"మా నాన్నగారి జాబు"

"ప్రియకుమారా!

"ప్రాప్తవయస్కుడవైన నీకు నా మనోవ్యథకుగల కారణాన్ని తెలుపవలసిన బాధ్యతనాకు ఉందని ఎరుగుదును. కనుకనే ఈఉత్తరాన్ని రాస్తున్నాను.

"దీనికంతటికీ ఒకరహస్యగాథ ఉంది. దాన్ని నేను స్వయంగా నీతో చెప్పడానికి నామనస్సు ఎందుచేతనో ఒప్పుకోలేదు. నాబాధను చూచాని మీరు పడే విచారాన్ని నేను చూడలేకపోతున్నాను. మామూలుగానే ఉండాలని ఎంతప్రయత్నించినా నాను సాధ్యపడకుండా ఉంది. నా హృదయగతమైన విషాదాన్ని తెలుపుకోకుండా ఉండలేను. అది తెలుపుకున్నప్పుడల్లా నాకీబాధతప్పదు.

"ఈ నా విషాదమునకు కారణం ఎరిగినవాళ్లు నేనూ, చిన్నయ్య తప్ప వేరొకరీ ప్రాంతంలో లేరు. మేమూ బతికివుండగా ఈరహస్యాన్ని బయట పడనియ్యకూడదని ఎందుచేతనో కాని నామనస్సు కోరుతూ ఉంది. ఇందులో ప్రమాదకరమైన విషయమేమీలేదు కాని మన ప్రస్తుత సాంఘిక పరిస్థితులకిది కొంచెం వ్యతిరేకంగా ఉంటుంది. అందుచేత ప్రతివాళ్ళూ నావేపు వేలు చూపించి ఈ విషయాన్ని చెప్పుకోవడం నేను సహించలేను. ఇలాంటి గాథలలోని పాత్రములు బతికివున్నప్పటికంటే చచ్చిపోయినతరువాతనే ప్రజల సానుభూతిని ఎక్కువగా పొందుతారని నానమ్మకం. కాబట్టి నా మరణానంతరమే దీనిని నీవు తెలిసేటట్లు ఏర్పాటు చేస్తున్నాను.

"ఇట్టి సంఘటనలలోబడి నలిగిపోయిన పాత్రలయెడల ప్రజలకి ఆదరబుద్ధి కలిగించడం చాలా అవసరం గనక ఈజాబును నీవు నీకు తోచినరీతిని ప్రచురణ చేయవలెనని కోరుతున్నాను. సాంఘిక దురాచారబద్ధులైన ప్రజలు కనికరము చూపించకపోవడం చేతనే మేము ఘోరబాధల ననుభవించవలసి వచ్చింది. సంఘమే ఆదరిస్తున్న ధైర్యం ఉంటే ఈబాధలు తప్పిపోయి ఎన్నిజీవాలు సుఖిస్తాయో చెప్పలేను. ఈ నాకథలోని వ్యక్తుల మంచిచెడ్డల విమర్శన చదువరులకి విడిచిపెట్టడమే మంచిది"

*   *   *   *   *

"కుమారా! మేము ఏజన్సీ వెళ్లినతరవాత రెండేళ్ళవరకూ ఏ విశేషమూ లేకుండానే గడిచిపోయింది. మేము బసచేసినది సాంద్రారణ్య ప్రదేశము. మహోన్నతములైన తూర్పు కనుమల శిఖర చ్ఛాయలలో మా నివాసములను నిర్మించుకున్నాం. గోదావరి మా యింటిముంగునుంచే ప్రవహించేది.

"మాకు చుట్టుపక్కల రెండుమైళ్ళదూరంలో యెక్కడా ఊరుగాని పల్లెగానిలేదు. హైదరాబాదునుంచి కలప వ్యాపారానికి వచ్చిన ఒక సంపన్నుడైన తూర్పుకాపు మాత్రం మా వ్యవసాయపు లంకలకి దగ్గిరగా నివసించేవాడు. అందుచేత మన బంట్రోతు చిన్నయ్య సలహాల ననుసరించి మేముకూడా ఆయన యింటిపక్కనే మా కుటీరాలను కట్టుకున్నాం. ఆ కలపవర్తకుడి పేరు అప్పలస్వామి.

"మేము కొత్తగా అక్కడికి వెళ్లినరోజుల్లో అప్పలస్వామి మాకు చాలా సహాయం చేస్తూ ఉండేవాడు. కోయవాళ్లలో విశేష పలుకుబడి కలవాడవడంచేత అతడు మాకు కావలసిన పాలికాపులను, నౌఖర్లను సప్లయి చేశాడు. కొత్తప్రదేశంలో అతని సహాయం మాకు అమూల్యమైనదిగా కనబడేది. సమీపంలో నాగరికతగల సహవాసము లేనందున మా యిద్దరికీ గాఢమైన మైత్రి కుదిరిపోయింది.

"అప్పలస్వామి ఆప్రాంతాలకివచ్చి అప్పటికే పది సంవత్సరాలైంది. కలపవర్తకంవల్ల విశేష ధనాన్నికితోడు పలుకుబడిని కూడా అతడు సంపాదించుకున్నాడు. అతడా అరణ్యంలోనే చక్కని బంగాళా ఒకటి నిర్మించుకుని సుఖజీవనం చేస్తున్నాడు. నైజాం రాష్ట్రంలో అతనికి గొప్ప గొప్ప తాలూకాల బంధువులున్నారు.

"అతని బంగాళా చుట్టూ పదికొంపలు కట్టుకుని అతని నౌఖర్లూ, గుమాస్తాలూ నివసిస్తున్నారు. వాటిపక్కనే నేనొక విశాలమైన పూరింటిని కట్టాను. నాయింటి వెనకభాగంలో చిన్నయ్య ఇల్లు ఉండేది. మాకు నిత్యమూ అవసరమైన నౌఖర్లను ఒకరిద్దరు పాలికాపులను చిన్నయ్యయింటికి సమీపంలోనే గుడిసెలు కట్టుకుని ఉండేవారు. నేను చిన్నయ్య ఇంట్లోనే భోజనం చేసేవాడిని. చిన్నయ్య భార్య ఆదెమ్మ నాకు తల్లిలాగ సంరక్షణ చేసేది.

"మా ఇంటికెదురుగుండా అరమైలు దూరంలో గోదావరి గర్భంలో మా వ్యవసాయపు లంకలు కనబడుతూ ఉండేవి. చిన్నయ్య బహుశ్రద్ధగా వ్యవసాయం చూసుకునేవాడు కనుక నేనట్టే తరుచుగా లంకలోకి వెళ్ళేనవసరం లేకపోయేది. బాగా సరదా పుట్టినరోజుని ఎప్పుడేనా అప్పలస్వామితో కలిసి షికారుగా లంకలోకి వెళ్ళేవాణ్ణి.

"సాధారణంగా ఉదయాన్నే భోంచేసి మధ్యాంలోని అంతర్భాగములకుపోయి వ్యవహారం చూసుకుని సాయంకాలానికి ఇంటికొస్తూఉండడం అప్పలస్వామికి మామూలు. ఒకొక్కప్పు

డింకొ దూరం వెళ్లాడంటే తిరిగి వచ్చేసరికి మూడు నాలుగు రోజులు కూడా పట్టేది. అల్లాంటప్పుడు నాకు ఇంటిదగ్గిర ఏమీ తోచేది కాదు. ఇంటివద్ద ఉన్న ప్రతిఘడియా మేమిద్దరమూ ఒక్కచోటనే గడిపేవాళ్లము.

"అప్పలస్వామి సహజౌదార్య స్వభావుడగుటచేతనూ, సమీపంలో రెండో సహవాసం లేకపోవడం చేతనూ మా మైత్రి దినదినాభివృద్ధిని పొందినది. కాని అతడు కొంచెం పూర్వకాలపురకంమనిషి. అందుచేత నేనతన్ని భోజనానికి అప్పుడప్పుడు మాయింటికి పిలుస్తే ఏదో కారణం చెప్పి తప్పించుకునేవాడు. కాని ఏమైనా ఫలహారాల మట్టుకి మాకు అభ్యంతరాలు ఉండేవికావు. లంకలోనించి వచ్చే తోచబియ్యమూ పుచ్చకాయలూ మొదలైన వాటికి అతను మాకు అతిథి, మన్యంనుండివచ్చే పళ్లూ తేనె మొదలైనవాటికి నేను వారి అతిథిని. "పాలకీ పళ్లకీ లేని అభ్యంతరాలు భోజనానికి మాత్రం ఎందుకయ్యా?" అని నేను నవ్వుతూ ఒకనాడు అన్నాను.

"న్యాయానికి అలాటి అభ్యంతరాలు ఉండకూడదు. కాని ఈ వేపున మా తూర్పుకాపుల్లో అల్లాంటి దరిద్రపు కట్టుబాట్లు కొన్ని ఉన్నాయి. వీటిని ఉల్లంఘించడానికి బలీయమైన సంఘబహిష్కారానికి జడియక తీరదు. తూర్పు దేశాన్ని మాలో ఇంత బాధలు లేవు. మావాళ్లు తక్కువగా ఉన్న ఈ దూరదేశంలో సంఘీయుల సహాయం లేకపోతే అసలే బతకడం కష్టం." అని అతడు జవాబిచ్చాడు.

"అతని జవాబులెప్పుడూ ఇలాగే గోడమీది పిల్లివాటంగా ఉండేవి. అసలు సంస్కారాభిమానము కలవాడే; కాని ఆచరణలో పెట్టడానికి మాత్రం భయం బోలెడంత ఉండేది. ఎవరేల్లాపోతే నాకేమని ఊరుకునే ఆలసభావము అతనిలో బహుయెక్కువ."

౪

"మా నివాసస్థానమునకు సమీపాన్ని ఉన్న కొండశిఖరాల్లో చాలా వాటిమీద కోటలూ, రక్షకభట స్థానములూ, దేవాలయములూ మొదలైన ఆంధ్రరాజుల పురాతనపు కట్టడములెన్నో ఉన్నాయి. శిథిలావస్థలో ఉండి కూడా నిర్మాతల ఔన్నత్యాన్ని చాటుతూ ఆ మహోన్నతస్థానములందు శీతవాత వర్షాతపములను లక్ష్యపెట్టక అవినేటికీ నిల్చి ఉన్నాయి."

"చిన్నప్పటినుంచీ నాకు పురాతన సంస్థలంటే భక్తి ఎక్కువ. రాజమహేంద్రవరంలో ఉన్నప్పుడే తరుచు సారంగధరుడి మెట్ట మీదకీ, రాజరాజనరేంద్రుని కోట బురుజుల మీదకీ వెళ్లి చాళుక్య వంశీయుల చరిత్రను మననం చేసుకుంటూ కూచోడం నాకు మామూలు. అంచేతనే తీరుబాటు సమయాల్లో అప్పలస్వామితో కూడా చుట్టుపక్కల ఉన్న చారిత్రిక ప్రాముఖ్యతగల స్థలాలకు పోతూ ఉండేవాణ్ణి.

"శత్రువుల జాడలను కనిపెట్టడానికి ఆపర్వతశిఖరాలమీ కట్టించిన బలిష్ఠములగు పహారాలను (Watch Posts) దర్శించి తన్నిర్మాతలగు ఆంధ్రభూపాలుర వైభవాన్ని గురించి అప్పలస్వామితో ముచ్చటించేటప్పుడు వారియెడలగల గౌరవభావముచేత నా శరీరం గగుర్పొడిచేది. నా ఉపన్యాసాలను అప్పలస్వామి అతి ఆదరబుద్ధితో వినేవాడు.

"ఒకనాడు నేనూ, అప్పలస్వామీ కలిసి "రామవరపుదుర్గము" అనే కొండకోటను చూడ్డానికి బయలుదేరాం. గడ్డుమన్యాల్లో ఒక పర్వతం మీద కట్టబడిన కోట అది. ఆ ప్రయాణం పూర్తిచేసుకుని వచ్చేసరికి మాకు అయిదురోజులు పట్టింది.

"ఇంటికి రాగానే అత్యావసరములైన పనులు కనిపెట్టుకుని ఉన్నందున అప్పలస్వామి మళ్లా దుమ్ముగూడెం ప్రాంతాలకు వెళ్లిపోయాడు. ఆనాటి మధ్యాహ్నము ఏమీ తోచక ఏదైనా చదువుకుందామని బల్లదగ్గిర కుర్చీలో కూచున్నాను. నేను బల్లమీద ఉంచిన నవలల్లో రెండు నాకు కనబడలేదు. వాని కోసమని ఇల్లంతా గాలించినా దొరకలేదు.

"అప్పుడు నేను చిన్నయ్యభార్యను పిలిచి "అమ్మా! ఇక్కడ రెండుపుస్తకాలుండాలి ఏమయినాయా?" అని అడిగాను.

"బాబూ! మరిచిపోయాను. అప్పలస్వామిగారిచెల్లెలు సత్యవతమ్మగారు మొన్న మనయింటికొచ్చి నాతో మాటాడుతూ ఒకగంటసేపు కూచుంది లెండి. ఆమె కొంచెం చదువుకుందట. అందుచేత ఆ రెండుపుస్తకాలనీ తీసుకెళ్లింది. పాపం! బహుమొహమాటం మనిషి. పుస్తకాలు తీసుకెళ్లడానికెంతో సందేహించింది సుమండీ. పరవాలేదని నేనెంతో చెప్పినమీదటగాని పట్టుకెళ్లలేదు. మళ్ళీ మీరు రాకముందే పంపించేస్తానని చెప్పింది. పాపం మరిచిపోయిందికాబోలు! సాయంకాలం నేనే తెస్తానులెండి." అని ఆమె అన్నది.

"అలాగా! పోనీలే. ఆవిడ చదువుకుంటూ ఉంటే తొందరపెట్టకు. పూర్తికానిచ్చి తేవచ్చును" అని నేననేశాను.

"అంతట కొన్నిరోజులు గడిచిపోయాయి. నేనా విషయాన్ని పూర్తిగా మరిచిపోయాను. ఒకనాడు ఉదయాన్నే ఏదో మాట్లాడవలసినపని ఉందని అప్పలస్వామి నన్ను పిలిచాడు. మేమల్లా మాట్లాడుతూ ఉండగానే ఎనిమిదిగంటల పొద్దెక్కింది. అందుచేత "కాఫీ ఇక్కడే పుచ్చుకోండి. చాలవేళయింది" అని అప్పలస్వామి నన్ను బలవంతపెట్టాడు. నేనందుకు సమ్మతించినపిమ్మట అతడు మేము కూర్చున్న సావిడికీ ఇంటిలోపలి భాగానికీ మధ్యనున్న తెరను కొంచెం తొలగించి "సత్యవతీ! మేమిద్దరమూ కాఫీ ఇక్కడే సావిట్లో పుచ్చుకుంటాము" అని చెప్పి మళ్ళా నాదగ్గిరకొచ్చి కూర్చున్నాడు.

"సత్యవతీ? అని అతడు పిలవడంతోటే పూర్తిగా మరిచిపోయిన విషయమేదో హఠాత్తుగా జ్ఞాపకం వచ్చినట్లయింది నాకు. సత్యవతీ

పుస్తకం పట్టుకెళ్లిన సంగతి విస్మృతిపథాన్ని పడిపోయింది. కాని అన్నగారి పిలుపుతో తిరిగి జ్ఞాపకానికి వచ్చింది. 'ఆవిడ కొంచెం చదువుకుందిట' అని అదెమ్మ అన్నమాటలు తళుక్కున నామనోవీధిని మెరిశాయి.

"అందుచేత 'ఆ చదువుకున్న ఆవిడ' యెలాగుంటుందో చూడాలనే కోరిక నా కప్పుడు కలిగింది. కేవలం మానవసహజమైన చూడాలన్న కోరిక (Curiosity) యేకాని వేరే భావమేదీ నాలో లేదని నేను స్పష్టంగా చెప్పగలను. కాని ఆమెను చూడ్డం ఎల్లా సాధ్యపడుతుంది? ఆ యింట్లో వారెవ్వరూ పైకిరారు. ఇంతెందుకూ? నేను వచ్చిన ఈ రెండేళ్లలోనూ ఆ యింటి స్త్రీ లెవ్వరూ నా కంటబడలేదు. అందుచేత నా అభిలాష యెంతనిరుపయుక్తమైనదైనా సాధ్యంకాదు కదా అనుకుంటూ అలాగే కూచున్నాను."

* * * * *

"ఒకనాడు అదెమ్మని పిలిచి మాటలసందర్భంలో అప్పలస్వామి ఇంటిసంగతి కదిలెట్టాను. ఆడే తడవుగా ఆమె తెలిసినంతవరకూ చెప్పేసింది. "అప్పలస్వామిగారి తల్లి ఉందండీ. కొంచెం ఘాటైనమనిషి. ఇంట్లో ఆవిడదే అధికారం. నౌఖర్లూ, చాకర్లూ ఆవిడ అధాట్టికి ఆగలేక ఏడుస్తారు. పెట్టుపోతలలో కూడా ఆవిడ ఇల్లో నారాయణమ్మే. ఎంగిలిచేత్తో కాకిని కొట్టడానికి ఒప్పుకోదు. ఇంక కోడలు నిజంగా ఇంటికి లక్ష్మీదేవి లాంటిది. ఆవిడ కాపురానికి వచ్చినతరవాతే అప్పలస్వామి గారికి బాగా వర్తకంలో లాభించిందని చెప్పుకుంటారు. ఆవిడంటే మొగుడుకి ప్రాణం. పాపం! ఆసత్యవతి మాటే నాకు జాలివేస్తుందయ్యోడీ. బాబూ! ఆ అందమూ, తెలివితేటలూ అన్నీ అడవిగాచిన వెన్నెలై పోయింది. ఎంతమంచి మనస్సండీ ఆవిడది! నౌఖర్లందరికీ ఆవిడ అంటే ఎంత ప్రేమ అనుకున్నారు? తల్లికి తెలియకుండా ఆవిడా, అన్నగారూ ఒకకంట చూస్తూ ఉండబట్టి కాని లేకపోతే నౌఖర్లగతి ఏం గావలసింది? అల్లాంటి రత్నంలాంటి పిల్లని దైవం చూడలేకపోయాడు. హైదరాబాదు పట్నాలలో ఆవిడమొగుడు ఏదో గొప్ప ఉద్యోగము చేసేవాడట. ఈ అమ్మ కాపురానికెళ్లిన యేడాదికే ఆయనచచ్చిపోయాడట. బాబూ! ఆడపిల్లలను అల్లా ఉంచడం కంటె పీకనులిమేసి గోదావరిలో తోసేస్తే నయం సుమండీ."

"వయోధికురాలగు అదెమ్మ స్త్రీజనసమాజమగు సానుభూతిని కనబరుస్తూ చెప్పినమాటలు విన్నపిదప నాకుకలిగిన్న భావాలు వర్ణించడం కంటె ఊహించుకోడానికి వదిలెయ్యడమే మేలు. సంఘదురాచారానికి బలియైపోయిన ఆ నిర్భాగ్యురాలి యందు నాకు జాలికలగడంలో ఆశ్చర్యమేముంది?

"అది మొదలు సత్యవతినిగురించి తలుచుకున్నప్పుడల్లా నాలో ఒకవిధమైన బాధకలుగుతూ ఉండేది. మేము ఇందరమూ ఉండి శుష్కసానుభూతిని చూపించడం తప్ప ఆమె దుస్థితిని మాన్పలేకపోతున్నాం కదా అనే నాబాధ. ఎవరికైనా కష్టం వచ్చిందన్న మాట వింటే చాలు పదిరోజులదాకా మరుపురాక నా మనస్సును బాధిస్తూనే ఉంటుంది. మొదటినుంచీ అలాంటి మెత్తనిహృదయమే నాది.

"ఇలాగ్గా నాలుగునెలలు గడిచిపోయాయి. ఒకనాడు పొద్దుటే ఎనిమిదిగంటలకి భోంచేసి నేను లంకలోకి వెళ్లాను. మళ్ళా సాయంత్రం వరకూ రానని ఇంటిదగ్గర చెప్పాను. కాని నాపని శీఘ్రకాలంలోనే అయిపోవడంచేత నేనింటికొచ్చేసరికి మధ్యాహ్నం మూడుగంటలకైనా కాలేదు.

"ఇంట్లో అదెమ్మతో ఎవరో మాట్లాడుతూన్న సడినాకు వినబడ్డది. హాలలోకివచ్చేవరకూ నారాకను లోపలివారు గ్రహించలేదు. నన్ను చూసినవెంటనే వారిద్దరూ లేచి చటాలున గదిలోనించి పైకి వచ్చేశారు. నేను నిలుచున్నహాలులోనుండియే వారు పైకి పోవలసియుండెను. అది గమనించి నేను సగౌరవంగా ఒకపక్కకి తప్పుకున్నాను. ముందు అదెమ్మయును, ఆమెవెనుక నొకయువతియును మెల్లిగా నడిచి దొడ్డివైపుని వెళ్లిపోయారు.

"ఆయువతికి సుమారు ఇరవై సంవత్సరాలవయస్సుండవచ్చును. సరసమానమగు ఒడ్డూ, పొడుగూ కలిగి ఆమె ఆకృతి మనోహరమై ఉండెను. ఆమెధరించిన పసుపుపచ్చని చీరయందు ఆ శరీరపుఛాయలు సమ్మిళితమైపోతున్నాయి. ముఖము సౌందర్యమధురమై, నిత్యప్రసన్నమై ఉంది. ఇంతలో సిగ్గుతో తలవంచుకొని ఆమె మందగమనమున అదెమ్మ వెనువెనుకనే వెళ్లిపోయింది.

"ఆకృతిసౌజన్యము నడవడికసౌజన్యము నామె నాగరికకుటుంబములోని పిల్ల అని స్పష్టపరుస్తూనే ఉంది. అదెమ్మనిపిలిచి, "ఆ అమ్మాయి ఎవరు?" అని అడిగాను.

"ఆవిడే సత్యవతి"

౫

"అబ్బాయీ! అంతకుపూర్వం కంటె సత్యవతినిచూసిన పిమ్మటనే ఆమెను గురించిన ఆలోచనలు నాలో మరింత యెక్కువైపోయాయి. అంతటి సౌందర్యఖని జీవితము వ్యర్థమైపోతూ ఉంటె చూస్తూ ఊరుకోవడమెలాగ? ఈ ప్రజాసమూహమంతా ఆమెదుర్గతినిచూస్తూ చీమకుట్టినట్లైనా లేకుండా ఊరుకోవడం ధర్మమేనా? అంధకారబంధురమై పోయిన ఈ ప్రపంచకంలో ఆశాజ్యోతి దొరకక అలమటించుతూ నశించిపోవలసిందేనా? రాజమహేంద్రవరంలోని మిత్రులతో ఆలోచించి ఈ విషయంలో నేనేమైనా సహాయం చేసి ప్రజలదృష్టిలో కాకపోయినా భగవంతుని దృష్టిలోనైనా కృతకృత్యుడనవడానికి అభ్యంతరమేముంటుంది? రాత్రంబగళ్ళు ఇదే నా ఆలోచన.

"కాని సత్యవతిని సమీపించి కనుక్కోకుండా తొందరపడి ఏపనీ చెయ్యకూడదు కనుక అదెమ్మచేత అడిగించాలని చివరకి నిశ్చయించుకున్నాను. ఈపని చెయ్యడానికామె ఉత్సాహంతో ఒప్పుకుంది.

"ఆమర్నాడే ఆదెమ్మ నాదగ్గిరకొచ్చి "బాబూ! నేను జాగ్రత్తగానే సంగతి కదిపిచూశాను. ఆమె ఏమీ జవాబూ చెప్పకుండా ఊరుకుంది. అట్టేతరిచి అడగడం మంచిదికాదని నేనిల్లావచ్చేశాను." అని చెప్పేసింది. ఆమౌనముద్రను ఎల్లా అర్థం చేసుకోడానికీ పాలుపోక నేను ఊరుకోవలసి వచ్చింది.

"ఇంతలో నాకు జ్వరంవచ్చి మంచంపట్టించింది. జ్వరంవచ్చింది మొదలుకుని అప్పలస్వామి నాపక్కనే కూచుని నా సౌఖ్యం కనుక్కునేవాడు. అల్లాంటి సమయాల్లో సత్యవతి విషయం అతనితో ప్రస్తావించాలని నాలుకచివరికి వచ్చేది కాని ధైర్యంచాలేదికాదు. అంతట ఏదో ప్రయాణముపైని అప్పలస్వామి వెళ్లకతప్పిందికాదు. ఆస్థితిలో నన్ను వదిలిపెట్టి పోవడం అతనికెంతో కష్టంగా ఉండెను.

"అతడు వెళ్లిపోయింది మొదలు దగ్గరకూచుని మాటాడేవారు లేక నాకు గోజాగడిచేది కాదు. నీరసంచేత నిద్రకీ మెలకువకీ మధ్యావస్థలో పక్కమీద అలాగే కళ్లుమూసుకుని పడుకునేవాణ్ణి. వ్యవసాయపు రద్దీచేత చిన్నయ్య లంకలోకి పోయేవాడు.

"ఒకనాటి మధ్యాహ్నం మూడుగంటలు కావచ్చును. ఆరోజు ఉదయంనుంచీ ఆకాశం మేఘాలతోనిండి చలిగాలి అధికంగా ఉంది. అందుచేత శాలువ కప్పుకుని నేను పడుకున్నాను. కిటికీలపై తెరలు వాల్చబడి ఉన్నందున గదిలో వెలుతురు బహుతక్కువగా ఉంది.

"ఇంతలో ఎవరో మాట్లాడుతూ ఉన్నశబ్దం వినబడికాబోలు నాకు కొంచెం మెలుకువ వచ్చింది. కదలకుండా అలాగే రెప్పలు పైకెత్తి నేను చూశాను. గదిగుమ్మానికి అవతల సత్యవతీయును ఆదెమ్మయును నిలుచున్నారు. నేను చూస్తున్నట్లు వాళ్లెరగరనుకుంటాను. నాకు నిద్రాభంగ మవుతుందేమోనని వాళ్లు బహు మెల్లిగా మాట్లాడుకుంటున్నారు. ఆదెమ్మ "అమ్మా! జ్వరం తగ్గుతూంది కాని ఇంకా అన్నహితవు కలగడంలేదు." అన్నాది.

"అవును. ఈ నీరసం తగ్గేవరకూ అలాగే ఉంటుంది. పాపం జ్వరంవచ్చిన తరవాత ఎంత చిక్కిపోయారు! ఇంట్లో ఊరగాయలూ అవీ పథ్యానికి పనికివచ్చేవి ఉన్నాయి. అభ్యంతరం లేకపోతే పంపిస్తాను. నోటికికాస్త హితవుగా ఉంటాయేమో"

"బాబుకల్లాంటి అభ్యంతరాలులేవు, మీ అన్నయ్య పిలవకపోబట్టికాని మీ యింట్లో భోంచెయ్యడానికి కూడా వెనకతియ్యరన్నమాట"

"అన్నయ్యకీ ఈ చాదస్తంలేదు కాని అమ్మమాటకి ఎదురుచెప్పలేడు. అమ్మ బొత్తిగా పూర్వకాలపు మనిషి."

"ఇల్లా అనుకుంటూ వాళ్లు దొడ్డివేపుకి వెళ్లిపోయారు. మర్నాడు మధ్యాహ్నం కూడా ఒకసారివచ్చి తాను పంపిన ఊరగాయలు నాకెల్లారుచించినదీ ఆదెమ్మను అడిగి తెలుసుకున్నది సత్యవతి.

"అందువల్ల నా అజ్ఞ ప్రకారం ఆదెమ్మ తెచ్చిన పునర్వివాహప్రశంశ ఆమెకు అంగీకారం కాకపోయినా కోపకారణం కాలేదని నేను గ్రహించాను. కాబట్టి స్వయంగానే ఆమెతో మాట్లాడి చూడాలన్న బుద్ధి నాకు పుట్టడంలో ఆశ్చర్య మేముందీ?

"తక్షణమే ఆదెమ్మనిపిలిచి అందుకు తగిన ఏర్పాటు చేయవలసిందని చెప్పాను. ముఖాముఖిని నాతో సంభాషించడానికి సత్యవతి మొదట సందేహించినప్పటికీ ఆదెమ్మ నొక్కి చెప్పిన మీదట ఎట్టకేలకు ఒప్పుకుంది. మర్నాడు మధ్యాహ్నమే తగిన సమయమని నిశ్చయింపబడింది.

"మర్నాడు ఉదయంనించీ ఆమెతో మాట్లాడ్డానికి తగినట్లుగా భావాలను సరిచేసుకుంటూనే గడిపాను. సరిగా మూడుగంటలకి సత్యవతివచ్చింది. నాయెడల వారికుటుంబము చూపుతూఉన్న ఆదరణకి కృతజ్ఞతను నేను తెలియచెయ్యడంతో సంభాషణ ప్రారంభమైనది. ఆవిడ కెన్నడూ పరపురుషుడితో మాట్లాడి ఉండనందున ఆమెయందెంతో జంకును భయమును నాకు కనబడ్డాయి.

"ఆనాడామె సౌందర్యమద్వితీయమై ఉంది. కట్టుకునే నేర్పువల్ల సాధారణపు చీరలనుకూడా వన్నె తెచ్చే తెలివితేటలామెలో నాకు కనబడ్డాయి. అవనతమైయున్న ముఖమునందును, అరుణమైయున్న చెక్కిళ్లయందును నిసర్గకాంతులు తాండవిస్తున్నాయి. గౌరవప్రదమైన మౌనాన్ని ఆమె వహించింది. నేనెంతచెప్పినా ఆమె మాటాడలేదు. నేనిల్లా ముక్తసరిగా నా అభిప్రాయం తెలియచేశాను.

"అమ్మా! నిష్కపటభావంతో అడిగే నా ప్రశ్నకి మీరు జవాబు చెప్పాలి. మా రాజమహేంద్రవరంలో బాల వితంతువుల కోసం ప్రత్యేకం ఒకసంస్థ ఉంది. దుఃఖంతో కుమిలిపోతూఉన్న అమాయిక లఘుబాలికల దుస్థను చూడలేక ఒక మహాత్ముడు స్థాపించాడు దాన్ని. స్త్రీలకు పునర్వివాహము చేయవచ్చునని వేద ప్రమాణంగా ఆయన రుజువు చేశాడు. కాబట్టి మళ్లీ పెళ్ళిచేసుకున్నందువల్ల పాపంవస్తుందనే భావం మనసులోనించిపోవాలి. చదువుకున్నారు గనుక ఆ మహాపురుషుడు రాసిన పుస్తకాలు నా దగ్గిర ఉన్నాయి. మీరు చదవవచ్చును.

"నా మాటలనామె మౌనముద్రాంకితయై వింటూ నిలుచుంది. నేను మళ్ళా చెప్పడం సాగించాను. రాజమహేంద్రవరంలో ఉన్న సంస్థను గురించి మీకు తెలియచేసి దానివల్ల తగినలాభాన్ని మీరు పొందేటట్లు చూడ్డమే ఆ సంస్థకు మేము చేసే సహాయమై ఉంది. మొగమాటంచేత నాకా అభిప్రాయంలేదు అని మీరు అనవచ్చును కాని మీసోదరుడితో ఎల్లానిరభ్యంతరంగా చెబుతారో అలాగే నాతోచెప్పాలి. లోపల ఒకలాగ పెట్టుకుని పైకి ఇంకోలాగ చెబితే లాభంలేదు.

"ఆసంస్థవారు వితంతువులకు విద్యాబుద్ధులు చెప్పించి తగిన వరుణ్ణి చూసి వివాహం చేస్తారు. మీ కిష్టమైతే మీ అన్నగారితో

చెప్పి మిమ్మలిని అక్కడికి పంపించేటట్లు యేర్పాటు చేస్తాను. మిమ్మలిని చూసి జాలికలిగి యిల్లా చెబుతున్నాను కాని ఇంకొకటి కాదు!

"నాకామె ఏ జవాబూ చెప్పలేదు. నేను చెప్పినదంతా విని మెల్లిగా వెళ్లిపోయింది. నాదగ్గిర ఉన్న పుస్తకాల నన్నిటినీ ఆమె చదువుకుంది. ఆదెమ్మయం దామెను మిక్కిలి నమ్మకం కుదిరి పోయింది. తన మనసులోని బాధను ఆమెతో ఎన్నిసార్లో సత్యవతి చెప్పుకునేదట.

"ఆదెమ్మని తరుచుగా మా సంఘంవారి వ్యవహారాలను గురించి సత్యవతి అడుగుతూ ఉండేది. స్వామి భక్తుడుగా భర్త జీవితాన్ని తీసిపోని ఆదెమ్మ ఉదిశేరిని జనాలు చెబుతూ ఉండేది. అందులో నావిషయం వచ్చినప్పుడు ఆమె ఎక్కువ శ్రద్ధ వహించి మాటి మాటికీ ప్రశ్నలు వేస్తూ వివరాలను తెలుసుకోడానికి సమూహాలం కనపరిచేదని ఆదెమ్మ తరవాత నాతో చాలాసార్లు చెప్పింది. అందులో విశేష మేదీ ఉన్నట్లు నా కప్పుడు గోచరించలేదు."

* * * * *

"వర్షాకాలపు దినములు. రాత్రి పదిగంటలు దాటింది. ఆనాడు పూర్ణిమ. చంద్రుడు తేజాలాంచీ [illegible] నా గదిలో [illegible] తున్నాడు. ఆనాటి రాత్రి కృష్ణపక్షంతో దుమ్మురంచి [illegible] తూంది. పర్వతాల్లో [illegible] నాలితో [illegible]. గోదావరి నిండువరదలతో మహా సముద్రాన్ని ప్రవహిస్తూంది.

"భోజనాలు ముగిసినవి. అందరూ నిద్రాదేవి [illegible] చాలాసేపయింది. నిద్రాదేవి ప్రశాంతిలో సర్వప్రకారాన్ని వేళా యిందడానికి తగిన సమయమది. నేను కూడా పదకొండు గంటలకే పడుకున్నాను. కొద్దిసేపట్లోనే నాకూ నిద్ర పట్టింది. స్వప్న వీధులలో సుఖదుఃఖముల మధ్య నా మనస్సు స్వేచ్ఛా విహారం చేస్తూంది.

"అలాంటప్పుడు నాకు దిక్కుచేర్పు [illegible] చప్పుడై నాకు కొంచెం మెలకువ వచ్చింది. లోపలికి గదిలో వెలుతురు లేకపోవడం చేత గాలికి తలుపు అల్లాకొట్టుకుంటూందని కాబోలనుకుని బద్ధకం వల్ల మంచంమీదనుండి లేవకుండానే అటు చేపు చూశాను.

అప్పుడు నా ఆశ్చర్యాన్ని యేం చెప్పను! కిటికీ గవాక్షంలోనుంచి ఒక హస్తము కొద్దిగా లోపలప్రవేశించి ఒక కాగితాల పొట్లము గదిలోపల వేసి చటాలున అదృశ్యమైపోయింది. వెలుగుతున్న దీపపుకాంతిలో ఆచెయ్యి ఎవరిదో పోల్చుకోడానికి అవకాశం చాలిందికాదు. ఇదంతా ఒకచిటికెలో జరిగిపోయింది. కొంతసేప టివరకూ అదినిజమో స్వప్నమో కూడా నాకు బోధపడలేదు."

౬

"అయిదు నిముషాలు అల్లాగే ఉండి, తెలివితెచ్చుకుని కిటికీదగ్గిరకెళ్లి ఆకాగితాన్ని జాగ్రత్తగాతీసి చూశాను. అదే నా జీవితమునందే అపురూపమగు మార్పును కలిగించడానికి మూలకారణమైన జాబు. అదే దుఃఖవిచ్ఛిన్న హృదయయగు సత్యవతి తన్నుదహించి వేయుచుండిన భయంకర వేదనను ప్రకటిస్తూ ఏర్పాటుచేసిన కరుణారసభరితమగు జాబు. ప్రియపుత్రికా! ఆజాబును యధాతథంగా ఉదహరిస్తున్నాను.

"సత్యవతి నమస్కారములు: ఆర్యా! మీరు నాయందుచూపిన ఆదరణాభిమానములే నన్నీ జాబును వ్రాయ ప్రోత్సహించాయి. ఇల్లా వ్రాసినందుకు నన్ను క్షమింతురు గాక!

"నాస్థితినిచూసి జాలిపడి, ఉదారబుద్ధితో అభిప్రాయంతో మీరు చెప్పినమాటలను ఇన్నాళ్లూ అవగాహన చేసుకుంటూనే ఉన్నాను. మీరిచ్చిన పుస్తకాలు నామనసులోని సందేహాలను పోగొట్టేశాయి. నాలో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పి చివరకి నేనొక నిశ్చయానికి రావడానికి అన్నివిధాలా సహాయపడ్డాయని చెప్పక తప్పదు.

"నాకిప్పుడు పదునెనిమిది సంవత్సరాలకి పైగా అయింది. నేను సరిగా రెండుయేళ్ల నెలలైనా కాపురం చేశానో లేదో నాకే జ్ఞాపకం లేదు. తరవాత రెండుమూడు సంవత్సరాలదాకా భగవంతుడు నాకింతే రాశాడు కాబోలని ఏడుస్తూ ఊరుకున్నాను.

"ఇంతలో తూర్పున విశాఖపట్నం జిల్లాలో మాబంధువుల యింట్లో జరిగిన పెళ్లికి మేమందరమూ కలిసి వెళ్లవలసివచ్చింది. అదె పిల్లలకి వైధవ్యం సంభవిస్తే పునర్వివాహం చేసే ఆచారం ఆ దేశపు మా బంధువుల్లో నేటికీ ఉంది. అలాగ్గాముళ్లే వివాహం చేసుకుని భర్తలతో సౌఖ్యంగా సంసారంచేస్తూఉన్న నాయీడు పిల్లల నెందరినో ఆ పెళ్లిలో చూశాను.

"అవి మొదలు నుండీ నా బాధకి! నిష్కారణ వైధవ్యం భగవంతుని సృష్టికాదని నాకప్పుడే తెలిసింది. నేను కూడా అల్లా పెళ్లి చేసుకుంటే వాళ్లలాగే సుఖపడి ఉందును కదా అనుకుంటూ ఒంటరి జీవితాన్ని గడపలేక ఎన్నాళ్లు ఏడిచానో దైవానికి తెలుసును.

"మీ దేశపు ప్రజలలో ఈ ఆచారం లేదని నేనెరుగుదును. ఈ దేశానికి వచ్చినందువల్ల మావాళ్లు కూడా ఉన్న ఆచారాలను వదిలిపెట్టి నోరులేని బాలికలను బాధించడం ఎందుకో మీరుచెప్పండి? తూర్పున ఉన్న మావాళ్లకంటె ఎక్కువ నాగరికుల మనిపించుకుందామని కాబోలు ఇక్కడికి వచ్చిన తర్వాత మావాళ్లు అనాదిసిద్ధంగా వస్తూఉన్న పూర్వాచారాలు మానుకుని లేనిపోని కొత్తమార్గాలు తొక్కుతున్నారు.

"స్త్రీపునర్వివాహాలను, రజస్వలా వివాహాలను మా పూర్వులు చాలాకాలం వాడుకలో పెట్టి, వడపోసి మా సంఘానికి మంచివని నిర్ణయించారు. ఇప్పుడు మావాళ్లే వాటిని నిషేధిపెట్టడ మెంత బుద్ధితక్కువో చూడండి! ఏబానలనుండి అగ్రవర్ణాలవారు

తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నారో, వాటినే మేము ఆహ్వానించి తెచ్చి నెత్తిమీద పెట్టుకుంటున్నామన్న మాట.

"కాని ఇదంతా ఆలోచించే వారెవరు? నా గతి ఇంతే' అనుకుని ఏడుస్తూ పడుకునేదాన్ని.

"కాలక్రమాన్ని ఆదుఃఖమే నాకు అలవాటై పోవడంచేత మొండితనం వహించుకుని జీవిస్తున్నాను. గదిలో మంచంమీద పడుకుని గాఢాంధకారంతో నాదుఃఖం వెళ్లబోసుకుంటూ ఏడవని రాత్రి లేనేలేదు. నా భర్త పోయిన తరవాత పదిరోజులుపాటు ఏడిచి ఊరుకున్న వాళ్ళకి నేను రోజూ ఏడుస్తున్నట్లు ఏం తెలుస్తుంది?

"మీ దయాపూరితహృదయాన్ని తెలుసుకున్న తరవాత నాకు మళ్ళీ ధైర్యము కలిగింది. మొరడు బారిపోయిన భావాలన్నీ మళ్ళీ చిగురించడం ప్రారంభించాయి. మీరు చెప్పినదంతా నేను సావధానంగా ఆలోచించాను. ఇప్పుడు నేను మళ్ళీ వివాహం చేసుకోడానికి బహుశా మా అన్నయ్య ఒప్పుకుంటాడు. మా అమ్మ మాత్రం ఇష్టపడదు. నేను పెండ్లిచేసుకుంటే నాకూ మా అమ్మకీ మరి సంబంధం ఉండదు. ఆవిడ బహుపట్టుదల మనిషి.

"మావాళ్ళ నందరిని పూర్తిగా వదిలిపెట్టి పోడానికి నాకు ధైర్యం చాలదు. అందుచేత నేను రాజమహేంద్రవరంలో ఉన్న సంఘాన్ని వారిని అనుసరించజాలను. కాని నాహృదయాన్ని మీ ముందర విప్పి చెప్పేస్తాను.

"ఎవరిని చూసినప్పటి నించీ నామనసులోని దిగులుపోయి ఆశాజ్యోతికనబడిందో, అట్టి మీసేవ చేసుకుంటూ నాజీవితాన్ని గడపడమే నాతుది నిశ్చయం. ఇందుకు మీరు అంగీకరిస్తే ధన్యురాలనే. మావాళ్ళకి దూరమై పోనక్కరలేకుండా, వాళ్ళు నన్ను పరిత్యజించినప్పటికీ నేను వాళ్ళని చూస్తూనైనా ఇక్కడ ఉండవచ్చును.

"మీకు రెండవ వివాహపుచింత లేదని అదెవర్నో నాకు చెప్పారు. అయినా నన్ను బాధిస్తూ ఉన్న ఒంటరితనాన్ని సహించలేక ఇల్లా ప్రార్థించినందుకు క్షమించగలరనే నమ్ముతున్నాను. మీరంగీకరించని పక్షంలో ఇంకనాగతి ఇంతేఅనుకుని శీఘ్రమరణానికి ఎదురుచూస్తూ గడిపేస్తాను. అట్టివిషయంలో ఇతరత్రా వివాహం చేసుకోవలెనని నన్ను మీరు మరబలవంతిపెట్టకుందురుగాక అని ప్రార్థిస్తున్నాను. అలాంటప్పుడు నేనీ లేఖను మీకురాయనట్లే భావించి దీనిని నశింపుచేయవలెనని నా వేడికోలు.

ఇట్లు,
సత్యవతి."

"ప్రియకుమారా! తలవనితలంపుగా, అకస్మికంగావచ్చిన ఈ జాబు నన్ను కలవరపెట్టిందని వేరేరాయవలెనా? అసలు మళ్లీ పెళ్లిచేసుకునే ఆలోచనే నాలో అంతవరకూ లేదు. అందులోనూ సత్యవతివిషయమై నాకెట్టి అభిప్రాయమూలేదు. అందుచేత నామనస్సు ఈ నూతనక్లిష్ట సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది.

"నేనిష్టపడకపోతే మరణమే శరణ్యమని సత్యవతి రాసింది. ఆ వాక్యం తలుచుకున్నప్పుడల్లా ఆమె మనోహరవదనము వసివాళ్లు వాడిపోయి దీనదృష్టులతో నావంక చూస్తున్నట్లుగా నామనోవీధిని పొడకట్టేది. ముందువెనక లాలోచించుకోలేక ఆరాత్రి అల్లా నేను వేగిపోయాను.

"స్వభావంచేత మెత్తనవాడి నవడం చేతనైతేనేమి, ఏకోశాన్ని కల్మషానికి తావులేని సత్యవతి మృదుల హృదయానికి కష్టంకలిగించలేక నైతేనేమి చివరికి నేనామె ప్రార్థనలకి ఒప్పుకోవలసి వచ్చింది. వివాహానికి కావలసిన ఆడావిడి ఏమంత లేకపోయినా మేము దంపతులమైనందుకు సర్వేశ్వరుడే సాక్షి.

"ఈ మా సంయోగమునకు అప్పలస్వామియొక్క హృదయపూర్వకమగు అంగీకారం ఉంది. తల్లి ఒప్పుడియును, సంఘభయమును అతనికి ఎక్కువే అయినా, చెల్లెలిపైగల అనురాగమే తుదకు జయించింది. నాకు సత్యవతి రాసిన జాబును అతనికి నేను చూపించాను. ఆ ఉత్తరం చదివేటప్పుడు అతనికండ్లవెంబడి నీళ్ళు అవిరళంగా ప్రవహించాయి. చెల్లెలి సౌఖ్యానికి అడ్డంతరం చెప్పడానికి అతడిష్టపడలేదు.

"వారి తల్లి మనస్సెప్పుడూ అల్లాంటిదేకాని తరవాత మరి కుమార్తె ముఖం చూడ్డాని కామె ఒప్పుకోలేదు.

"సత్యవతి మాయింటికివచ్చిన ముహూర్తంనించీ ఇల్లంతా ఒక్కసారిగా లక్ష్మీకళతో తొణికిసలాడిపోయింది. శూన్యమైపోయిన నాహృదయ లో కూడా ఎక్కడలేని ఉత్సాహమూ, ప్రేమా వెల్లివిరిసిపోయాయి. వాస్తవానికి నేను సంస్కరణవాదినే అయినా, సంఘభయమూ నలుగురిలోనూ దెబ్బబడిపోవడమూ ఇష్టంలేక సత్యవతి కోరికపైని నేను కూడా ఈ వివాహాన్ని రహస్యంగా నే ఉంచక తప్పిందికాదు."

౨

"అయిదారు నెలలవరకూ దినములు బహుసౌఖ్యంగా గడిచిపోయాయి. మొరడు బారిపోయిన జీవాలు రెండూ చిగురించి నవ్యశోభతో ప్రకాశించాయి. సత్యవతియందు గర్భధారణ చిహ్నాలు కనిపించాయి. స్త్రీ సహజమగు మాతృత్వవాంఛ సఫలమగునని తెలిసినతోడనే ఆమె ఆనందమేమని వర్ణింపను!

"కాని ఈ సంతోష మెక్కువకాలం నిలవలేదు. తన స్థితిని తెలియచేస్తూ ఒక్కసారి రమ్మని సత్యవతి తల్లికి కబురుపంపింది. కాని ఆమూర్ఖురాలు రావడానికి సమ్మతించలేదు. సత్యవతి చావుకి అవిడే మూలకారణమని నేటికీ నేను భగవంతుని సాక్షిగా నమ్ముతున్నాను.

"తల్లిచూపిన నిరాదరణ భావమామెకి భరించరానిదెబ్బ అయిపోయింది. అదిమొదలుకుని ఆమెసంతోషం మాయమైపోయిందనే చెప్పవచ్చును. ఆమె కానందం సమకూర్చడానికి నేను చేస్తే

ప్రయత్నాలన్నీ వృథా అయిపోయాయి. ఎల్లాగైనా నచ్చచెప్పి తల్లిని ఒక్కసారి చూపించమనే ఆమె నన్ను బతిమాలేది. అదినాకు సాధ్యంకాలేదు. అప్పలస్వామికూడా తల్లితో చాలాదూరం చెప్పాడు కాని నిష్ఫలమైపోయింది.

"క్రమక్రమంగా నెల లతిక్రమించి ప్రసవసమయము సమీపించింది. సత్యవతి హృదయంలోని దిగులు దినదినాభివృద్ధి అవుతూ ఉంది. నేనూ, అన్నగారూ చెప్పిన ధైర్యం పనికిరాలేదు.

"నిండుచూలాలుగా ఉన్న రోజుల్లో ఇట్టి మనోవ్యథ ఆమెకు హానికరమని మాకు తెలుసును. కాని చేసేది లేక ఎంతో భయంతోనూ, ఆతురతతోనూ రోజుకి రోజూ కృశించిపోతూ ఉన్న ఆదివ్యసుందర విగ్రహం వంక చూస్తూ కూచునేవాళ్లము నేనూ, అప్పలస్వామీని. ఆఖరుకి మేమనుకున్నట్లుగానే ఆమె మంచం పట్టిపోయింది.

"ఇంక నామాట చెప్పడమెందుకు? అన్నిపనులూ కట్టిపెట్టుకుని విడువకుండా ఆమె మంచంపక్కనే కుర్చీలో కూచునేవాణ్ని. పాలిపోతూ ఉన్న ఆచెక్కులవంక చూసేసరికి నాతల తిరిగిపోయేది. లేని సంతోషం తెచ్చుకుని నాముందు ప్రవర్తించడానికామె ప్రయత్నించేది. నిస్తేజమైన నేత్రములను, హృదయపూర్వకము గాని నవ్వును ఆమె హీనస్థితి చెప్పకనే చెబుతూ ఉండేవి. ఈ ప్రయత్నాలవల్ల ఆమె మనస్సుకి [illegible] లేకపోయేది.

"వ్యాకులమైన, మ్లానమైన, మధురమైన ఆమె మనోహర వదనము తప్పించుకోవడం చూస్తూవుండడం నాదుఃఖం కర్తవ్యమైపోయేది. "ఇప్పుడే ఇంత నీరసించిపోయిన ఈమె ప్రసవవేదనలెల్లా సహిస్తుంది? ఈ పవిత్ర పుష్పం ఇల్లా రాలిపోడానికే కాబోలు అదృష్టహీనుడనైన నాతో సంబంధం కల్పించుకుంది! ఇంక నాజీవితానికి సౌఖ్యమెల్లాగ" అనుకుంటూ కన్నీళ్లు రాల్చేవాణ్ని.

* * * * *

"కుమారా! ఇంక ఈ విషాదగాథలోని ఆఖరి దశకు వస్తున్నాను.

"ప్రసవవేదన లారంభమైనాయి. అందుకు తగిన వైద్యసహాయాన్ని సిద్ధం చేసుకుని మేము అంతకుముందునించీ జాగ్రత్తగానే ఉన్నాం. ఒక పగలూ, ఒక రాత్రికూడా ఆసుకుమారమూర్తి తీవ్ర వేదనను అనుభవించింది. ఆవేదన కామె నలిగిపోయింది.

"తనకు కలిగిన మగశిశువును చూసుకున్న సంతోష మెంతోసేపు అనుభవించకముందే ఆమె మూర్ఛాగతురాలై పోయిందని ఆదమ్మ అత్యాత్రముతో మాకు చెప్పింది.

"అప్పుడు మేముపడిన ఖంగారింతంతకాదు. ఈ బాబు రాస్తున్నప్పుడు కూడా నాటి విషయాలు జ్ఞాపకానికొచ్చి అశ్రువులు కళ్లలోనిలిచి దృష్టిరోధాన్ని కలిగిస్తున్నాయి. ఈవిషాద వృత్తాంతాన్ని రాయడానికి ఇల్లా బతికించడంకంటె భగవంతుడు నన్నుకూడా తీసుకుపోతే ఎంత బాగుండేది!

"మరి నాలుగు గంటలకి సత్యవతికి మెలుకువ వచ్చింది. కాని తీవ్ర జ్వరమొకటి ఆమెను పట్టుకుంది. ఆజ్వరంనుండి ఆమె మరి తేరుకోలేదు—వైద్యుడు బహుశ్రద్ధగా చికిత్స చేసినప్పటికీ లాభించలేదు. పదిరోజులు ఈ స్థితిలో ఆమె ప్రాణం కొట్టుకుంది. పదోనాడు ఇంక కొన్ని గంటలకంటె ఎక్కువకాలం జీవించదని చెప్పి నిరాశ చేసుకుని వైద్యుడు వెళ్లిపోయాడు.

"అబ్బాయీ! అప్పటి నాస్థితిని రాయడానికి నాకు శక్తిచాలదు. అందరమూ ఆమె మంచంచుట్టూ నిలబడి అతిశీఘ్రంగా క్రుంగిపోతూఉన్న ఆమెవేపు చూస్తున్నాం. అప్పుడా సత్యవతి నావేపు బరపిన దీనాతి దీనములగు దృష్టులు నాజన్మమధ్యంలో మరవలేను.

"అందరిని వెళ్లిపొమ్మని ఆమె సంజ్ఞచేసింది. తలమునకలై పోతూఉన్న దుఃఖంతోనే నామె ప్రక్కనే కూచున్నాను. నాకుడి చేతిని తన రెండుచేతులమధ్య పట్టుకుని బహుకష్టంతో ఇల్లా చెప్పడం మొదలుపెట్టింది.

"నేనీలోకంలో ఇంక కొన్నిగంటలు మాత్రమే ఉంటానని మీకు తెలుసును కదా. వివాహపు కలపే మానుకుని ఉన్న మీరు నాయందలి ప్రేమచేత నాప్రార్థనను అంగీకరించినందుకు కృతజ్ఞురాలను. ఈ వేపున ఉండడంచేత మాఅమ్మకీ వాళ్లకీ దూరమైపోను కదా అని ఆశపడ్డాను. కాని ఇక్కడ ఉండడమే ఈ కష్టస్థితికి కారణమైపోతుందని ఎన్నడూ అనుకోలేదు."

"సత్యవతి నేత్రాల్లో నీళ్లునిలిచాయి. భావోద్రేకంచేతను, నీరసం చేతను ఆమె కొంతసేపు మాట్లాడలేక పోయింది. కొంచెం సేదదేరి మళ్లీ చెప్పింది.

"ఎందుచేతనో గాని నేను మొదటిసారి కబురంపినప్పుడు మాఅమ్మ రాకపోవడంతోటే నాగుండెల్లో ఒకవిధమైన బెంగ పట్టుకుంది. ఆమె రాకపోవడంవల్ల నాకేలోటూ లేదుకాని నన్నా బెంగమాత్రం వదిలిందికాదు. మీస్నేహ సౌఖ్యంలో అవిచారాన్ని మరచిపోదామని ప్రయత్నించాను. కాని గర్భవతినైన సంగతివిన్న తరవాత కూడా మాఅమ్మ రావడానికి నిరాకరించడంచేత పూర్వపు విచారం మళ్లీ ద్విగుణీకృతంగా తలయెత్తి రోజుకి రోజూ నాహృదయాన్ని తినేసింది. రాత్రీ పగలూ నాకదే ఆలోచన.

"ఇంత సమీపంలో ఉండికూడా మాఅమ్మ నన్ను చూడక పోడానికి నేను చేసిన అపరాధమేమిటో తెలియదు. మాఅమ్మ ఇంత నిర్దయురాలై పోతుందని అనుకోలేదు. సరే పోనివ్వండి."

సత్యవతికి దుఃఖం పొంగి పోయింది. అవిరళంగా అశ్రువులు స్రవించాయి. ఆవిచారం చూడలేక నేను ముఖం చాటు చేసుకో వలసి వచ్చింది. కొంచెం సేపు ఆయాసం తీర్చుకుని ఆమె మళ్లీ చెప్పింది.

"నేను వచ్చానన్న మాటేకాని మిమ్మల్ని కొంతకాలమేనా సుఖపెట్టలేక పోయాను. నా మూలాన్ని మీకు దుఃఖం తప్ప ఆనందం కలగలేదు.

"అయినా మీరు నావిషయంలో ప్రదర్శించిన ఓరిమి నిరుపమానమైనదని చెప్పక తప్పదు. మీ ప్రేమ అగాధమని నేను ఒప్పుకుంటున్నాను. విశాలహృదయులైన మీ స్నేహభాగ్యం చిరకాలం అనుభవించడానికి నేను నోచుకోలేదు కదా అనే నా విచారము.

"ఇంక నా ఆఖరు ప్రార్థన ఒకటి ఉంది. నా యీ విచారం చేత మీ శరీరారోగ్యానికి భంగం కలిగించుకుంటారేమో నన్నే నా భయము. మన ఇద్దరమూ కూడా లేకపోతే పిల్లవాడి యొక్క అభివృద్ధిని చూసేదెవరు? కాబట్టి మీరు నన్ను సాధ్యమైనంతవరకూ మరిచిపోయి ఆ బిడ్డని బాగ చెయ్యాలి. సరియైన బాధ్యత గలవారు లేకపోతే ఆ చిన్నబిడ్డ నాశనమై పోవడం నిశ్చయం. మిమ్మలిని వదిలిపెట్టలేకుండా ఉన్నాను. క్షమించండి. అమ్మా—!"

"అంటూ ప్రక్కనున్న సహాయుని వేపు చూసి ఆమె చాలా సేపు మౌనించింది. నా తల గిర్రున తిరిగి పోయింది. ప్రపంచకం అంధకారమయమై పోయింది. కూర్చున్నపాటునే స్పృహ తప్పి నేలపై పడిపోయాను.

"నాకు స్పృహ వచ్చేసరికి ఇంటిలో వారంతా మూగుట్టూ నిలబడి ఉన్నారు. ఇంకొక అరగంటకి సత్యవతి ప్రాణం పోతుందన్నప్పుడుగాని ఆమెకు జ్ఞానం కలగలేదు. నిస్తేజమై పోతూ ఉన్న నేత్రాలతో సత్యవతి తనమరణానికి కారణభూతురాలైనతల్లి వేపు చూసింది.

"ఎంత కఠినురాలైనా తల్లిప్రాణం గనక అప్పుడు రాతి హృదయమైనా మేము చూడలేకపోయాం. కన్నీటితో సమార్త ముఖాన్ని ముంచేసిందామె. ఏం లాభం? మూర్ఛాగతురాలు మస్తకిక చేసుకుంటూ ఉన్న సమయంలో సత్యవతి జీవన విహంగములు సుఖభ్రాంతి తమకు ఇహలోకాన్ని విడి శాశ్వత సౌఖ్యధామమగు స్వర్గము వంకకి ఎగిరిపోయాయి."

౫

"కుమారా! ఇంక తగవాళ్ళ గోపనలన్నీ ఎందుకూ రాయడం? నాకు మతిపోయిందని అందరూ అనుకునేవారు. అమాయకురాలగు ఒక సుందరీమణి ప్రాణం కుంగిపోతూ ఉంటే మొదటనించీ చూస్తూన్నప్పుడు మతిపోవడంలో గొప్ప యేముంది? ప్రపంచమే కామచీకట్లతో నిండిపోయినప్పుడు నాకు మతిపోక ఏమవుతుంది?

"ఇంక పిల్లవాణ్ణి చూస్తే నాగుండెలు అవసలే ఆగిపోయేవి. అంతా తల్లిపోలికే. నవ్వేటప్పుడు బుగ్గలమీద గోతులూ, ఆ పెదవుల సౌందర్యమూ, అంతా తల్లి మూడుమూర్తులూను. వాణ్ణి చూసినప్పుడల్లా తల్లినిచూసినట్లే ఉండి మరింతబాధా కలిగేది. ఊరటా కలిగేది.

"వాణ్ణి పెంచడం బాధ్యత చిన్నయ్యమీదా ఆదెమ్మమీదా పడిపోయింది. సంతానహీనులైన అవృద్ధులిద్దరూ బంగారపు పర్వతం దొరికినట్లు పొంగిపోయి పిల్లాణ్ణి రెప్పల్లో పెట్టి పెంచారు. ఈవిషయంలో వాళ్ళ ఋణం ఎన్నటికీ తీర్చుకోలేను. సంఘభయం చేత ఆ పిల్లవాణ్ణి చిన్నయ్య కుమారుడని అనవలసివచ్చింది. అల్లా అనకపోతే మనసంఘంలో వాడికి ఏమూలనైనా స్థానము లేకుండాపోతుంది. అందరూ వాణ్ణి హీనంగా చూస్తారు.

"సంఘంశిక్షిస్తుందన్న భయంచేతనే కుమార్తెని చూడ్డానికైనా నా అభ్యర్థనలు నిరాకరించింది తల్లి, బంధువులూ దూరమైపోయారన్న బెంగవల్లనే సత్యవతి చచ్చిపోయింది. ప్రజాభిప్రాయము సంస్కారంవేపుకి సుముఖంగా ఉన్నట్లయితే ఇటువంటి దుఃఖాలు ఎన్నో తప్పిపోయి ఉండును.

"నాయనా! చంద్రయ్య నీకు సోదరుడే అని యిప్పుడు నీకు తెలిసిపోయిందికదా! అందుచేత నా స్వంతఆస్తిలో సగం భాగం ఆ అభాగ్యునియ్యడంలో గల ఔచిత్యం నీకిప్పుడు బోధపడిందనుకుంటాను. నేను చనిపోయినప్పటికీ చంద్రయ్య కేలోటూ రాకుండా చూసే పూచీ నీది. నీసచ్ఛీలత్వంమీద నాకు సంపూర్ణమైన నమ్మకము ఉంది. గనుక ఈ విషయంలో నాకే విచారమూ లేదు.

"అయితే ఒకనాటికి కొడుక్కి ఇవ్వతగ్గదేనా ఆ ఆస్తి అనే ప్రశ్న బయలుదేరవచ్చును. దీనికి తగిన సమాధానం ఉంది. చిన్నయ్య పేదవాడన్నమాట. కాని మనసు ఉందాడు. దూరపుబంధువులు కూడాను. వాడి స్వామిభక్తి ఎంతఇచ్చినా అధికంగాదని నాలాంటి ఎరిగిన వాళ్ళందరికీ తెలుసును. అందుచేతనే నావిల్లులో అల్లా ఏర్పాటుచేశాను. ఇందువల్ల చంద్రయ్యయందు ప్రాణాలన్నీ పెట్టుకుని చనిపోయిన చిన్నయ్య ఆత్మకికూడా సంతోషం కలుగుతుంది.

"ఇంక నావిచారాన్ని గురించి నేను అధికం రాయనక్కరలేదు. ఈ విచారం ఇంక నన్నువదలదు. నేను వదలలేను కూడాను. అదే నాకు జీవనాధారమై ఉంది.

"సత్యవతిని గురించి చెప్పదలుచుకుంటే భారతమంత గ్రంథమవుతుంది. ఈ నిర్భాగ్యుడామెతోటి సౌఖ్యానికి నోచుకోలేదు. నా దుఃఖం ఎంతకీ ఉపశమించేది కాదు. ఇంక నన్నిలా వదిలిపెట్టెయ్యండి. చంద్రయ్యని నీ జాగ్రత్తకి అప్పజెప్పి నిర్విచారంగా ఉండగలననే ధైర్యం నాకుంది అంతేచాలు."

జాబు పూర్తిఅయింది.

అమ్మ నమ్ముకుందాం

వేలూరి శివరామశాస్త్రిగారు

[సముద్రం అనే చీర కట్టుకొని అడవులు అనే నల్లని కుంతలాలు దువ్వుకొని సూర్యచంద్రులు అనే కన్నులతో చూస్తూ దిక్కులు అనే బాహువులు చాచి ఉగాది పండుగనాడు దీవిస్తూ ఉన్న భూదేవిముందు, చినుగు పాతలు తలకు చుట్టుకొని ఉసూరుమన్న ముఖాలు తాళ్ళు పేపచువ్వలతో అల్లిన బుట్టలలో తవిదలూ అలచంద లూ సజ్జలూ అరిగెలూ జొన్నలూ నెవ్వాలూ, దోస లూ, కొత్తిమిరా వేపపువ్వూ కరివేపాకూ ఎత్తుకొని కర్షకజాతి ప్రవేశిస్తుంది. ఇల్లా ప్రవేశించి బుట్టలు దించి పాగలు తీసి మోకరించి] కర్షకజాతి—మా అమ్మకు దణ్ణాలు. మాతల్లికి దండాలు. భూదేవికి దండాలు. [అని లేచి తాము తెచ్చిన ధాన్యాదులు కానుక లిచ్చి నిలబడతారు]

భూదేవి—చల్లగాలి! నా బిడ్డలారా! ఏటేటికి పండా కొంచెం మిమ్మల్ని చూస్తాను. మీ రెందరూ ఆరోగ్యం గానూ, బలిష్ఠంగానూ ఉన్నారా? నాకు చెల్లెలన్నా మీకు పిన్నతల్లన్నా అయిన గోదేవియొక్క సంతానం బాగా వృద్ధిగా వుందా? మీ ఆడబిడ్డ లందరూ వాటితో ఆడుకుంటూ పాడుకుంటూ మీకు చేదోడుగా వున్నారా?

కర్షకజాతి—కష్టపడుతూనే ఉన్నాంగా మా తల్లీ! మీ దయవల్ల మాచిన్నమ్మబిడ్డలూ మేమూ బాగున్నాము. మా ఆడబిడ్డలు మాకు సాయం చేస్తున్నారు. మాకు సాయమేమిటి? వాళ్ళపని వాళ్ళు చేసుకుపోతున్నారు. ఇదంతా మీ దీవెన మహాత్తు.

భూదేవి—నాయనా! మీ వాలకం కనబడుతూనే ఉంది. వంటచెరుకువంటి మీ శరీరాలూ, శతచ్ఛిద్రాలు గల మీపాగలూ, వీపులకు అంటుకుపోయిన పొట్టలూ ఇవన్నీ చూస్తూనే వున్నాను. ఇదంతా మేలే. మీరు బతకడంకోసం తింటున్నారుగాని తింటంకోసం బతకడం లేదు. మీరు అప్రయత్నంగా ద్వంద్వాలు జయించారు. మీరు నాపెద్దబిడ్డలు. మిమ్మల్లను ఎల్లా బతికిస్తానా అనే నాప్రాణం ఎప్పుడూ తపతపా కొట్టుకుంటూ ఉంటుంది. మీ కేం కావాలో కోరుకోండి.

కర్షకజాతి—అమ్మా! నీసారం అంతా మాకిస్తూనే వున్నావు. మేమూ నిన్ను పీల్చి పిప్పి చేస్తూనే వున్నాము. అడగందే అమ్మయినా పెట్టదంటారు కాని నీవే కోరుకో మన్నావు. అమ్మా! మాకు తృప్తినిన్నీ ఇంత హరి నామమున్నూ ఇయ్యి!

భూదేవి—మీరు నాజ్యేష్ఠపుత్రులు కాబట్టి జన్మ తరించే కోరికలు రెండూ కోరారు. ఈ రెంటినీ మీకు ముమ్మాటికి ఎల్లా పూరిస్తూ వుంటాను.

కర్షకజాతి—అమ్మా! ధన్యులమైనాం ధన్యులమైనాం. [అని మోకరించి లేస్తూ ఉండగా డప్పులు విన బడును] అమ్మా పెద్ద ఆసాములు వస్తున్నారు. పక్క వాళ్ళం నిలిచిపోతాం, సెలవు.

భూదేవి—సమస్త సన్మంగళాని భవంతు.

[కర్షకులు నిష్క్రమిస్తారు. స్థూలకాయులు వికృతా కారులున్నూ అయిన పెద్దసామాజులు పోగాకూ నల్ల మందూ సారా, దుక్కలూ గొర్రెలూ మొదలైనవానిని తెచ్చి కానుక లిచ్చి పంకిలవస్త్రాలు పెట్టి నిలుచుంటారు.]

భూదేవి—మీ కారోగ్యం కలగాలి.

పెద్దలు—ఇదేం దీవన? మాకు ఆరోగ్యం లేక పోతేగా? మాబంగారుతల్లి ఏదో ఒకటి కటాక్షిస్తుందని విలువగల కానుకలుకూడా తెచ్చి ముందర పెడితే బూడిదపాలైపోయిందేం? మేమేం బీదరైతులకు మల్లే దమ్మిడీ చెయ్యని కొత్తిమిరా దోసకాయలూ తైదలూ అరిగెలూ,—నవ్వొస్తూంది—అహాహాహా—హాహాహా కరివేపాకూ వేపపువ్వూ కానుకలు తెచ్చామా?

కొందరు—ఒరే ఈసారా ఉండే దీనిమక్క రూపాయ.

ఇంకొందరు—ఈపొగాకు తాడు మూడురూపా యలు.

మరికొందరు—ఈగంజాయివత్తి వీసె పదిహేను.

ఈపోతు వండ. గొర్రె రెండు పుంజీలు!

అందఱు—ఇదేం దీవనమ్మా! మా కారోగ్యం కలగాలీ!

భూదేవి—ఎంత తెలియనివాళ్లురా నాయనా! నన్ను కూడా ఇంత మాంసం తిని ఇంతకల్లు తాగి చుట్ట కాలుస్తూ కూచోమన్నారా నాతండ్రుల్లారా? మా కోడళ్ళు చాలామంది నేర్చుకున్నారుగాని—

పెద్దలు—ఇహ కోడంట్రికం ఒకటి తక్కువ.

భూదేవి—నాయనా కోడళ్లే కాదు కూతుళ్ళు కూడా. కోడంట్రికమే కాదు కూతుంట్రికంకూడా.

పెద్దలు—సరే ఇహ చెప్పు.

భూదేవి—నేర్చుకుపోయారుగాని ఇహ నేనే మిగిలిపోయానని మీ రనుకుంటున్నారు. ఇటువంటి విషయాలలో మీకు పంక్తిభేదం లేదు. కాని అలవాటు పోయింతరువాత అమ్మకయినా ఊరికే ఇవ్వరు. నాకూ చాటుగా ఇంత అలవాటు చేస్తున్నారు. లేకపోతే నా కడుపున ఈపొగాకూ ఈకల్లూ ఈగంజాయీ ఈనల్లమందూ ఎల్లా ఫలిస్తవి? ఈకాయిదినుసు లన్నీ నా కలవాటయిన చోటుల నల్లా పాడ పుట్టి తిరగమాత్తిపోతున్నాను. ఆరోగ్యమూ ఆయుర్దాయమూ తగ్గుతున్నా ప్రాచీనకాలందాన్ని కాబట్టి కొంచెం కొంచెం నిలవరించుకుంటున్నాను. మీ కసలే ఆయుర్దాయం తక్కువా; ఆశ ఎక్కువా. అందులో ప్రాణం బలి కోరే వాటిని వాడుకోడం ఇంకోళ్ళచేత వాడించడం వాటిని సాగు చెయ్యడం! అందుకని ఆ ఆపత్తు పోవాలని మీకు ఆరోగ్యం కలగాలని శ్రీరామరక్ష పెట్టానమ్మా!

పెద్దలు—మాకు వైద్యులున్నారు! మందు లున్నవి. ఆశీర్వచనాలకు బిడ్డలు పుటతారా?

భూదేవి—వీట్లకేలాగూ మత్తూ కసటూ పోగొట్ట మం దొకటి ఉందంటే అది దీనికంటె విషం నాయనా! ముల్లు తీసి కొర్రుడచుకుంటారా? మనుష్యప్రకృతికి పుష్టి కలిగించే దినుసు పండించండి తినండి నా కింత పెట్టండి ఆరోగ్యం పొందండి.

పెద్దలు—బక్కరైతు లందఱూ ఆ ఆరోగ్యాన్ని కాముకోనీ! మాకు కామం కావాలి; నిషా కావాలి. మాకు కర్చెక్కువ కామాటం ఎక్కువ. సన్నపంచెలు కావాలి. జలతారు పాగాలు కావాలి. గింజలు పండిస్తే గోట్లోకి రావు. మా కింకా డబ్బొచ్చే నిషాదినుసు లేమైనా పండు!

భూదేవి—వద్దంటే ఎవడూ వినడు. వేదాలు 'వద్దు వద్దు' అని శాసనం చేస్తే ఎవడు విన్నాడు? సరే మీకే తెలుస్తుంది లెండి. తెలిసివచ్చినప్పుడే దిద్దుకుంటారు.

పెద్దలు—ఆం. అల్లా రావాలి ధోరణి.

భూదేవి—మీ అభీష్టాలు సిద్ధించాని.

పెద్దలు—భేష్ భేష్. అడగందే అమ్మయినా పెట్ట దంటారే అది ఇదే.

భూదేవి—సరే పెట్టానుగా ఇంతవిషం. కొడుకులకు విషం పెట్టే మహాతల్లిని నే నొక్కత్తెనే!

అందఱు—అదుగో మళ్లా తప్పుపట్టటానికి ఎత్తు.

భూదేవి—కాదు నాయనా కాదు. ముమ్మాటికీ మీ అభీష్టాలు పొందండి. మీరు తెచ్చిన ఈకానుక లన్నీ మీరే ఉపయోగించుకోండి. ఇవ్వేళ ఉగాదిపండుగ్గా దూ? మీపండుగ నాకూ పండుగేకాని ఒక తేడా వుంది. మీరు పండుగనాడు పొట్ట నిండుకొని మైమఱచేటంత ఉల్లాసంలో ఉంటారు. నేను ఉపాసం ఉండి నాలో నన్ను చూచుకుంటూ ఉంటాను.

కొందఱు—ముసలాళ్లూ ముకాళ్లూ అంతే. పండగంటే వీళ్ళకు ముద్దొండగ. పండగ వచ్చిందంటే జపమాలా వీళ్లూ తయారూ.

[పరిమళముతో కూడిన గాలి వస్తుంది. పెద్దవెలుగు కనబడుతుంది. సనాయిపాట వినవస్తుంది. బొమ్మరథాల (మోటార్ల) బూరాలు వినవస్తవి. పెద్దాసామీ లందఱూ చూస్తారు. చూచి] అమ్మోయ్ అమ్మా! రాజులు వస్తున్నారు. వచ్చేశారు.

కొందఱు—ఒరేయ్ మన్ని నలగదొక్కుతారు. పొగాకూ అవీ తీసుకోండ్రా! లేకపోతే వీళ్లు దివాణాల్లోకి పట్టిస్తారు. పోతుల్నీ గొర్రెల్నీ ముందర తోలండి!

[అందఱూ సెలవైనా పుచ్చుకోకుండా ఎక్కడివాళ్ళక్కడ అయివూ ఆనమాలూ లేకుండా వెళిపోతారు. అంతట ధనికజాతి అనఁగా పెద్దపెద్ద కోమట్లూ, రాజులూ, మహారాజులూ, మార్వాడీలూ, దళారులూ, నవుకరులూ వస్తారు. వచ్చి నమస్కారం చెయ్యటం అదో లోపం అనుకున్నట్టుగానూ అయినప్పటికీ తప్పనిసరి అయినట్టుగానూ భావిస్తూ ముందరికి వస్తారు.]

రాజులు—స్థిరకు—

నవుకరులు—దణ్ణాలు.

రాజులు—వసుధకు—

నవుకరులు—దణ్ణాలు.

రాజులు—రత్నగర్భకు—

నవుకరులు—దణ్ణాలు.

భూదేవి—మీలో మీకు ఐకమత్యం కలగాలి. మీ కాళ్ళూ చేతులూ అయిన సేద్యగాళ్ళవల్ల మీరున్నూ సేద్యగాళ్ళనోళ్ళయిన మీవల్ల వాళ్ళున్నూ అన్యోన్యం ఆయురారోగ్యైశ్వర్యాలు కలిగి ఉండాలి.

రాజులు—వాళ్ళకూ మాకూ కవ్వళ్ళూ కడపాలూ ఇదివఱకే బిగిసి ఉన్నవి. వాళ్ళవంటవల్ల మా కడు పేం నిండుతుంది?

భూదేవి—నిజమే. దాదుల పాలవల్ల పెరిఁగినవాళ్ళకు తల్లిగుణా లెల్లా వస్తవి? అయినా ఎందుకు రావాలి నాయనా నేను మట్టిని.

[రాజులు తమతమ ఒళ్ళు చూచుకుంటారు. నవుకరులు వారి ఒళ్ళు దులుపుతారు.]

భూదేవి—[నవ్వి] దేవతాంశ లెంత మీలో ఉన్నా మీరు మట్టిబిడ్డలే. మట్టిగోడుకుల కడుపుల్ని మట్టిలో పుట్టిన గింజలతోనే పెరగాలి. ఆగింజలు పండించేవాళ్ళు మీ అన్నలు. వాళ్ళు దైత్యులూ మీరు ఆదితేయులూ కారు.

రాజులు—అబ్బా! పాతమాటలు చెప్పకు. మాలో మేం చూసుకుంటాం. పండుగగదా అని వచ్చాం. అమ్మా! మాకే, బంగారం కావాలి.

భూదేవి—ఇంకా యెక్కడుంది? కోలారుగనులిచ్చానుగా! ఆగునపాలపోటు ఇంకా నాకు తగులుతూనే ఉంది. మీకు వినఁబడడం లేదూ? దానివల్లే నాకు పెద్ద కంపం కలిగింది.

మహారాజులు—[తనలో] రత్నపుగనులు ఇదివఱకే ఉజాడు చేశాం. హీరాలు పద్మరాగాలు మరకతాలూ సీమకు వెళ్ళినవి. మా పాగాలమీఁదివి బిళ్ళోరీసామాను. చేతఁగాక చూసుకోలేక బంగారపుగనులు పడమటివారి చేతులలో పెట్టాం. ఇంకా అడిగితే బాగుండదు. [పైకి] అమ్మా! పోనీ—

భూదేవి—ఇను మింకా ఇచ్చేదా?

రాజులు—ఆ యినపగజ్జెలతల్లి మా కొద్దు. తాతా వారికే ఇయ్యి.

భూదేవి—ఏది ఎవరి కిస్తే ఎవరు నిలుపుకున్నారు? వారి కిచ్చిన దంతా సీమకు సలాము చేస్తున్నది. రాఁగోరుతుందికదా అని రాగి ఇస్తే తెల్లవాళ్ళపరం చేశారు. సినారేకు సీసం ఇత్తడి వెండి వల్ఫ్రమ్ ఇవన్నీ బ్రహ్మదేశంకదా అని బర్మావారి కిస్తే వారు ఇంగ్లాండుపరం చేశారు. మాంగనీజ్ క్రోమియూ ఇస్తే దక్కించుకోలేకపోయారు. సరే మీకు అభ్రక మియ్యనా?

రాజులు—పేరు గొప్ప ఊరు దిబ్బ. కాకిబంగారమా మేము పుచ్చుకునేది?

మార్వాడీలు—(తమలో) ఇదివఱకే ఇంగ్లీషువారి వశం చేశాము. ఇపుడు పుచ్చుకోని ఊకాస్తా వాళ్ళ గంటుఁగట్టి డబ్బు చేసుకుందాం. (పైకి) మీ కొద్దు లెండి. మేం తీసుకుంటాం. అమ్మా! మా కియ్యి!

భూదేవి—తథాస్తు.

మార్వాడీలు—సెలవు.

భూదేవి—మంచిది నాయనా మంచిది.

[మారువాడీలు వెళతారు]

[రాజులను చూచి] మీకు కిరసనాలూ కిరసనాలవంటి తైలమూ—

రాజులు—అత్తరనా పన్నీరనా? [ముక్కు మూసికొని] కంపు పాడుకంపు.

భూదేవి—అవన్నీ లోగడే విదేశీయుల చేతులలో ఉన్నవి లేవండి. పోనీ సున్నమూ సీమెంటూ—

కోమట్లు—మంచి వన్నీ లాంతివారు లాగేశారు.

భూదేవి—పోనీ చీవాముట్టి గిరిముట్టి—

రాజులు—అమ్మా! నీకు కోపం వస్తే వచ్చిందికాని మమ్మల్ని తాపీవాళ్లు కమ్మన్నావా? రాచవాళ్లను కన్న పౌరుషమే నీలో కనబడలేదు.

భూదేవి—ఆహాహా నా, కేం కోపం? పోనీ నాలో నల్లమసి మాణిక్యాలు ఉన్నవి. తీసుకుపోయినవారు తీసుకపోగా ఇంకా మీ కని దాచాను. ఆమసి మాణిక్యాలకు నిప్పంటిస్తే దివ్వె లవుతవి. చేతులు మసి అవుతయ్యని అనకోకండి! అదే జగత్తు నంతా నడిపిస్తుంది.

రాజులు—ఛీఛీ బొగ్గులూ బూడిదా—ఇదా మా ఖర్మ! నీ వెక్కడి తల్లివి మే మెక్కడి బిడ్డలం? తల్లికి చిన్నసంతానంమీద ప్రేమెక్కువ నంటారు ఏదీ? ఉన్నదంతా పెద్దవాళ్ళకే పెట్టు!

భూదేవి—లేదు నాయనా నన్ను బదులుగా పగలు కొట్టి ఉన్నదంతా తీసుకోండి! మీకోసమే నేను బతికున్నాను.

రాజులు—నిజమే. నిన్నడగటమే బుద్ధితక్కువ. నీవు ఉన్న మేలి మంతా గుండెలలో దాచుకున్నావు. నీగుండెలు కోసి చూస్తాం.

భూదేవి—ఉంటే బిడ్డలకు లేదనేది తల్లి కాదు. మునుచారుకాని లోగడే నాగుండెలు కోశారు. మీకు ప్రాప్తం లేకపోయిందనే నా విచారంకాని నన్ను కోశారని కాదు.

కొందఱు—[అపవారించి—కొందఱితో] అవునయ్యా అవును మనం ఇహ అమ్మను అమ్ముద్దాం.

దళారులు—(తమలో) మనం జాగ్రత్తగా ఆలకించాలి.

అందఱు—(ఒకరి మొగ మొకరు చూచుకొని) అమ్మేదాం. అమ్మేదాం.

కొందఱు—అపనిమాత్రం ఇదివఱకు జరక్కపోలేగా!

భూదేవి—నాయనా మిగిలిందికూడా అమ్ముకోండి.

అందఱు—అమ్ముకుంటాం, అమ్ముకుంటాం.

దళారులు—[మహారాజులు మొదలగు ధనికజాతితో] ఆఠిలికి వెళ్లి బేరం ఫైసలా చేసుకుందాం రండి.

అందఱు—ఇక్కడే కానీండి.

దళారులు—(రహస్యంగా) మీఅమ్మ ఎదుట కాదు ఆఠిల.

అందఱు—కౌన్సిళ్ళలోనా?

దళారులు—రండి రండి.

భూదేవి—సర్వే జనాస్సుఖినో భవన్తు.

[నిష్క్రమణము]

హిందీవల్ల తెలుక్కి జరుగుతూవున్న అపకారం

"దక్షిణదేశభాషలను చంపేసి. వాటి స్థానే హిందీని ప్రతిష్ఠించడానికే హిందీప్రచారకులు పూనుకుని వుంటే కాంగ్రెస్సు అంగీకరిస్తుందా?" అని కొందరికి సందేహం.

నిజమే. కాంగ్రెస్సు హిందీని వెనక వేసుకువచ్చేటప్పుడు వారికలా తోచడం ధర్మంగానే వుంది.

కాని హిందీప్రచారకసంస్థలమీద కాంగ్రెస్సు కేమీ పలుకుబడి లేదు. అధికారం లేదు. ఆసంస్థలకూ, కాంగ్రెస్సుకీ ఏమీ సంబంధమే లేదు.

నిజంగా యీ హిందీప్రచారకసంస్థలు కాంగ్రెస్సు చేతికిందే వుంటే అవి యెప్పుడో దిగతీసుకుపోయివుండును. ఏమంటే? తక్షణమే సంపూర్ణస్వరాజ్యం రావాలంటే కోర్టుల బహిష్కారమూ, పాఠశాలల బహిష్కారమూ, శాసనసభలబహిష్కారమూ ప్రధాన అమోఘ—అద్వితీయ—అపూర్వసాధనా లని చెప్పింది కాంగ్రెస్సు. కాంగ్రెస్సే వాటిని స్వయంగా—కట్టుదిట్టంగా నడిపింది; కాని ఎలాంటి స్వరాజ్యమూ రాకపోగా ఆ త్రివిధబహిష్కారం కూడా మాయ మయిపోయింది. అంతకంటే బొడ్డున మాణిక్యాలు కట్టుకుని పుట్టిన దీహిందీప్రచారం. హిందీప్రచారకసంస్థలు కాంగ్రెస్సు చేతికిందివే అయితే ఇంత తొరగా అంతరించవలసిన సంస్థలు మరేవీ లేవు.

బాగా గమనించండి. ఈ హిందీప్రచారకసంస్థలు హిందూస్థానీల పెట్టుబడితోటే, వారి పర్యవేక్షణం కిందా పనిచేస్తున్నాయి. వాటి జవాబ్దారీ హిందూస్థానీలతోటే గాని మరెవరితోటీ లేదు.

ఇక్కడివారు కొందరు వాటికి మెంబరర్లుగానూ, సెక్రటరీలుగానూ, వైస్ప్రెసిడెంట్లుగానూ, ప్రెసిడెంట్లుగానూ వుండడం

వాస్తవమే. అపదవులలో మనవారు ధన్యవాదాలు చేసుకుంటూ వుండడం కూడా సత్యమే; కాని వాటిలో మనవారికి యిప్పుడు మునిసిపల్ చెయిర్మనులకూ, జిల్లాబోర్డుప్రెసిడెంట్లకూ ఎలాంటి స్వాతంత్ర్యం వుందో అలాంటి స్వాతంత్ర్యమే—అంతమాత్రమే వుంటది.

కనక యిక నైనా మాదేశీయులు ఈ హిందీవ్యామోహం విడిచి పెట్టి తమభక్తిని, ఆసక్తిని, నేటినా మాతృభాషకేసి మళ్లించుకో వలసిందని కోరుతున్నాము. సంపాదకుడు

ప్రభువులను, ప్రజలకును సంబంధించిన [illegible] నేడు [illegible] నిలిచినవి ఆంధ్రజాతీయత్వమును, [illegible] వ్యక్తిత్వమును [illegible] [illegible] అంటుకొనువేళ [illegible] ఆంధ్రులు [illegible] వాయించుతున్నారు. [illegible] ఆంధ్రులను [illegible] [illegible] చేసికొను [illegible] కల్పించుకొన్నాము.

[illegible] ఇట్లు [illegible] [illegible] చోటీయ్యరాని నమ్ముతూ తెలుగులు [illegible] ఒకటే రంగు [illegible] సాహసిస్తున్నాం.

[illegible] మూలమైనట్టి [illegible] నేడు హిందీని [illegible] [illegible] దుర్వ్యథములో [illegible] వ్యక్తిగాని, జాతిగాని [illegible] [illegible] సాగుగమ [illegible] [illegible]. [illegible] [illegible] [illegible], [illegible] [illegible]. నన్ను [illegible]. [illegible] [illegible] [illegible] వున్నవని ఘంటాపథముగ [illegible] దను. హిందీభాషాభ్యాసమును గురించిన [illegible] కల్పించక, దీనిని గురించిన అబద్ధపు అపోహాలను సృష్టించి ఆంధ్రులు నేడు అపూర్వమైన ఉద్యమాన్ని లేవదీశారు.' ఈ ఉద్యమము ఆంధ్రులకు ప్రత్యేకమైనది.

భారత దేశములో [illegible] [illegible] సంబంధము ఏర్పడేందుకు ఒక భాష వుండాలనియు, ఇంగ్లీషు కాక హిందీయే ఇందులకై నిర్దిష్టం కావాలనియు కాంగ్రెసు పెద్దలన్నారు. దక్షిణ భారతీయులు ఉత్తరమునకు [illegible], ఉత్తరివాసులు [illegible] వచ్చునపుడును ఒకరికొకరు [illegible] గాంధిగారి వుద్దేశం. మాతృభాషలో బీడుపెట్టనిచ్చి, హిందీ భాషలో కమతముచేసి జాతీయత్వాన్ని పండించుకోండని మహాత్ము డనలేదు. కాంగ్రెసు వుద్దేశాన్ని వ్యాకరణంగం చేసికొన్నవారు ఎవ్వరూ అనలేదు. అమ్మ రొమ్ముమీద పన్ని, మరొక అడుదాని—యామె పావనగుణ శోభితకావచ్చును—అడ్డాలలో పెరుగమని ఎవ్వరూ చెప్పరు. ఇటీవల గాంధి—జీ ఏమన్నారో గమనించండి. "దేశభాషల స్థానమును ఆక్రమించుట హిందీభాష ఉద్దేశంకాదు. వివిధరాష్ట్రాల అన్యోన్య వ్యవహార సంబంధానికి అది సాధనముగా ఉండి, ఆభాషలను ప్రోత్సహించవలెను. కావున హిందీ ప్రచారము దేశభాషల అభివృద్ధికి అడ్డుగట్టు కాకుండ ఉండుటే కాక వానికి [illegible] యుండవలెను." ఆచార్యుల వుద్దేశం ఎరుగక ఆంధ్రుల వంటి బుద్ధిమంతులు నేడు జాతీయ [illegible] [illegible], ఆంధ్ర [illegible] [illegible] క్రియను [illegible]. ఇది శోచనీయము. [illegible] ప్రవేశపెట్టి మన్నుతిండి నాదమును [illegible] నేవారు బోధపడరా?

హిందీయొక్కలనా [illegible] మేకాని విరోధం లేదు. [illegible] అమూల్యభాగమును హిందీని మాతృభాషగా గలవారి యందు [illegible]. ఆభాషయొక్క సత్తువను నే [illegible]. హిందీ, బంగాళీ [illegible] [illegible] [illegible] [illegible] పూజచేసెదను. కాని [illegible] [illegible] జగదీశునికంటె మిన్నయైన నా అమ్మకంటె మిన్న యని నేను చెప్పను. [illegible] [illegible] [illegible]. [illegible] హిందీ యిప్పు సత్యా [illegible], తెలుగుతల్లిని పూజించుతూ, [illegible] [illegible] నా [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] నాకిది తెలుగు నేర్పుకొన్న [illegible] [illegible] [illegible]. [illegible] మేము [illegible]; మా భాషలను [illegible]. నేను [illegible] భాషను నే [illegible] [illegible]. మాతృభాషాభివృద్ధివలన జాతీయత్వము [illegible] మహత్త్వమును [illegible] గుర్తించినాము.

ప్రపంచచరిత్రలను [illegible], మాతృభాషలు జాతీయత్వానికి ప్రాణాలైనాయని [illegible]. జాతీయత్వభావము [illegible] మాతృభాషనుండి [illegible] ప్రవహించినది. మాతృభాష [illegible] [illegible] నదుమహోద్యమాలు పుట్టనే పుట్టవు. [illegible] భావనాస్వాతంత్ర్యమూ, వాక్స్వాతంత్ర్యమూ [illegible] [illegible] [illegible] ప్రెంచిసా [illegible] మహోద్యమాన్ని పుట్టించినవి వాల్టేరు [illegible] అములు. స్వాతంత్ర్య మహోద్యమము మాతృభాషకు [illegible] పోస్తుంది. ఎలిజబేత్ [illegible] [illegible] జాతీయత్వము ఆంగ్లసాహిత్య [illegible] [illegible] క్రమ్మరించినది. బెన్ జాన్ సన్ మున్నగువారు లేటిన్ గ్రీక్ పద్ధతులకు [illegible] కలిగి [illegible] షేక్స్‌పియరు తనకు ప్రత్యేకమై, తన జాతికే ప్రత్యేకమైన పద్ధతిని అనుకరించి నాడు. ఇతని [illegible] గ్రీక్ మున్నగువారి [illegible] [illegible] నేడున్న ఆంగ్లజాతీయత్వ [illegible] [illegible]. ప్రపంచానికి చెందిన షేక్‌స్పియరు నావాడని ఆంగ్లేయు లంటారు. తనకలము వలన, తనసాహిత్య [illegible], ఆంగ్ల ప్రజాస్వాతంత్ర్యమునకై [illegible] పడి మిల్టన్ కవి కన్నులు పోగొట్టుకొన్నాడు. ఇట్లొనరించిన [illegible] కౌతడు గర్వపడినాడు. నార్మన్ రాజుల సమయములందును, ప్రెంచిపెండ్లాములను గట్టికొని, ప్రెంచినేలలందు పెరిగిన రాజుల

కాలమునందును ఇంగ్లాండులో కోర్టు భాష ఫ్రెంచిఅయినా, కాలక్రమమున ఆంగ్లము, ఇతరభాషల సాయమూ సంపత్తి పొంది వృద్ధి నందినది. థెమిస్టాకిల్స్, పెరికిల్స్, సోలన్ మున్నగు మహా విద్వాంసులే గ్రీకు జాతీయత్వాన్ని నిలబెట్టిరి. డాంటే, వర్జిల్ మున్నగువారు ఇటలీ నెట్లుద్ధరించిరో ఎరుగుదుము. హిందూదేశ చరిత్రనే చూడండి. ఎన్ని అల్లరులూ, ఎన్ని అరిష్టాలూ పొడగట్టినా మాతృభాషలకు కడుపుశోకంగాని, ఆత్మనాశనంగాని కలుగలేదు. ముసల్మానులుకూడా తెలుగునకెంతో ఆదరం చూపిరని, తెలుగు గ్రంథాలకు కృతిపతులైనారని ఎరుగుదుము. సిథియనులు అనండి, గ్రీకులనండి, రోమనులనండి, పరష్యనులనండి. అరబ్బులనండి వీరు భారత భాషలనుచంపలేదు, భారతభాషలనుండి కొండంతబంగారము ను కొంపోయిరి. వానికి తామియ్యగల అపరంజినిచ్చిరి.

జాతికి ఆయువుపోసేది మాతృభాష. మాతృభాషకు జీవమిచ్చేది జాతీయత్వము. జనని జన్మభూములట్లు ఇవి కవలలైయుండును. వంగరాజకీయ మహిమలకు కన్నతల్లైనది వంగభాషోద్యమమే. సునీతి కుమారఛటర్జి వ్రాసిన వంగభాషా చరిత్రయను ఉద్గ్రంథమును పరిశీలించితిమేని, జాతీయత్వ వృద్ధికి మాతృభాష యెట్లుతోడ్పడుతుందో గ్రహిస్తాము. మనకు ఒక భాషాచరిత్ర లేదు; ఆంధ్రత్వమూ లేదు. ఆంధ్రత్వానికి తిలోదకాలు ముట్టితే, జాతీయత్వానికి ముట్టేపి దుర్దినకాలు కావా?

తెలుగు మాట్లాడుట మాని హిందీనే ప్రయోగించుమని కొందరు మహాశయులు చెప్పారని, కొన్ని జిల్లాసంస్థలు శాసించాయనీ తెలుపుతూ ప్రబుద్ధాంధ్ర పత్రికా సంపాదకులు చాల దృష్టాంతాలను పేర్కొన్నారు. న్యాయవాదివృత్తిలో అంతగా నలుగుటచే ఏదృష్టాంతాలనుగాని, ఏ ప్రమాణాలను గాని విమర్శించక, క్రాసు పరీక్షచేయక విడుచుట కష్టమౌను. పత్రికల్లో రిపోర్టులయ్యే అంశాలు అన్నీ వేదవాక్కులు కావని, వీనిలో చాలమట్టుకు సగం నిజాలు, వట్టి ఊహాలు అనీ పొరపాట్లూఅని ఎల్లరూ ఎరుగుదురు. శ్రీశాస్త్రి గారు ఉదహరించిన సంగతుల్ని—అవి నిజాలు కావని ప్రతిఘటిస్తా లేదా అని చూస్తున్నాను. శ్రీశాస్త్రిగారు తెలిపిన దృష్టాంతములను ఎవ్వరూ ఎదిరించనందున అవి సత్యేతరములని తలపను. హిందీపై పూలచెండు వెయ్యమంటే నా కోపం అందును. నేను కూడా వేస్తాను మిత్రత్వ సత్కరిస్తాను కాబట్టి; కాని తెలుగును దూలగొండితో కొట్టమని శాసిస్తే, ద్వేష్యమంటాను. తల్లిమాట మరచుకను ఉత్తరించుడని కాంగ్రెసు చెప్పలేదు కాని మనవాళ్లు చూచిరమ్మంటే కాల్చివెయ్యడానికి సిద్ధపడుతున్నారు, మాతృభాషల్లోనే ప్రబోధము జరగాలని, తెలుక్కి రివాజెప్పు రావలసిన వేళయిదనీ కొందరు ఘోషపెడుతూవుంటే,—ప్రాచీన గ్రామ స్వపరిపాలనా విధానాలు తల్లిమాటయందు నేర్చి జాతీయత్వ పునరుద్ధరణానికి పాటుపడాలని వేడుకొంటూవుంటే తెలుగక్షరాల మాట దేవుడెరుగును. హిందీ నేర్చుకొండోయి సోదరులారా అని గ్రామస్థులను, చదువుసంధ్యలెరుగని వాళ్లను, ఏదికూడునో ఏదికూడదో, ఏదివినతగినదో ఏదివినతగనిదో ఎరుగనివారిని ప్రోత్సహించడం ఉచితంకాదు. తెలుక్కి కాక, యీ ప్రోత్సాహం కాంగ్రెసువారి వుద్దేశానికి, జాతీయత్వానికే భంగం తెస్తుంది. జాతీయత్వంలో ఎవ్వరికీ తీసిపోని బంగాళీలను చూడండి. తెలుగునకంటె, బంగాళీభాషకూ, హిందీకీ దగ్గరచుట్టరికం ఉంది. అయినా బంగాళీలు హిందీపై శత గోపం పెట్టించుకు సమ్మతించడం లేదు. ఒకప్పుడు అలహాబాదులో కొందరు బిపిన్ చంద్రపాలును హిందీలో ఉపన్యసించమంటే "ఊహూ! అన్నాడు. శ్యామసుందర చక్రవర్తిమాత్రం కొంతకాల గాపులగపు హిందీతో హిందీ సభ్యులనుండు ఉపన్యసించేవాడు. హిందీని వారు నేర్చుకొమ్మని అనరు; వద్దూఅనరు. వద్దని చెవిలో చెప్పే బంగాళీపెద్దలున్నారు. హిందీని మాతృభాషగా కలవారిని బంగాళీ నేర్చుకొని, దానిలో వుపన్యసించండని ప్రోత్సహించేవారున్నారు. బరాబజారు కాంగ్రెసు సంఘానికి అధ్యక్షుండుగా వుండి చాలకాలం నుండి దేశసేవ చేస్తూవున్న, పెద్దగిరజాల పురుషోత్తమశర్మ అనే హిందూస్థానీయుడు తరచుగా బంగాళీలో వుపన్యసిస్తాడు. బెంగాల్ విజిలెన్స్ సొసైటీతో సన్నిహిత సంబంధముకల ఏండర్సన్ అనే ఆంగ్లేయుడు బంగాళీలో వుపన్యసిస్తాడు. 'సోనార్ బంగ్లాభాష' (బంగారు బంగ్లాభాష) [illegible]

హిందీప్రచారానికి [illegible] కార్యక్రమం ఉండి. [illegible] ప్రచారం [illegible] ఎన్నుబడిన హిందీ వారంలో కొందరు హిందీలోనే—వ్యాకరణపు పట్టు ఉట్టే అక్కర్లేదని—ఉపన్యాసాలిచ్చారు. "తెలుగులో ఓనమాలనుమాచి ఎరుగని అభాగులు కొందరు హిందీవుపన్యాసాలువిని, దీనిలో ఏదో సిద్ధాంతం, ఏదో ఉత్కృష్టమైన అభ్యుదయం ఉందని యోచించి హిందీకై ఆశలు చాపుతున్నారు. "తెలుగురానిదే, హిందరాదు. తెలుగు నేర్చు, హిందీ నేర్చుకొండన్నని ఎవ్వరూ వీరికి ప్రబోధము చేయుటలేదు. హిందీ నాగరివలెనే, తెలుగువారిమును, తెలుగువారమే కాని తెలుగుపక్షము మహాసంరంభంతో జరిగితేనే గాని, తెలుగుమీద పల్లెవాసులకు అనురాగం కలగదు. చెడుగులోనుంచే మంచి వస్తుందిఅంటారుకదా. ఉద్దేశపూర్వకంగానో, అన్యాపదేశంగానో కొందరుచేసే కృషివలన నేడు తెలుక్కి జరుగుతోవున్న అపకారాన్ని మాపుచెయ్యాలంటే ఆంధ్రభాషోత్సవాలను జరుపుట అని నా వాక్యం. ఆంధ్రులందరూ కూడి ఈ ఉద్యమానికి వలసిన కార్యక్రమం ఒకటి అచిరములో తేవనొత్తవలెననే నా అభిప్రాయం. భాషోద్యమంలో నుండి జాతీయపునరుద్ధరణానికి తోడుపడే ఉద్యమాలెన్నో పుట్టును. ఆంధ్రధర్మము నెరవేరినపుడు జాతీయధర్మమూ నెరవేరుతుంది.

అభినవవాగనుశాసనులు.

రావుసాహెబు గిడుగు వేంకట రామమూర్తి పంతులుగారు

గిడుగు వేంకట రామమూర్తి పంతులుగారు

చక్కనైన నిరసనతోటీ, తిరస్కరించిన ద్వేషంతోటీ, గడ్డకట్టిన ప్రాంతీయత్వంతోటీ పరిసరాలన్నీ జడ్డుగా వున్న పరిస్థితుల్లో యెదురీది జీవితసాఫల్యం పొందిన ఆధునికాంధ్రులు కైలాసవాసి కందుకూరి వీరేశలింగంపంతులుగారి తరవాత గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారొక్కరే కనపడుతున్నారు.

తలుచుకుంటే శరీరం జలదరిస్తోంది.

దేశంలో చారిత్రికజ్ఞానం యేమీ లేదు. కాలం మార్పులు తెచ్చిపెడుతుందనే సత్యం అవగాహన కాలేదు. హేతువాదానికి నిలవనీడలేదు. కేవలమూ వృద్ధప్రపితామహుల దగ్గరనుంచీ సంక్రమించిన గుడ్డినమ్మకం తప్ప మరేమీ లేని రోజులవి. అలాంటి సమయంలో — ఇరవైఅయిదు సంవత్సరాల కిందట రామమూర్తిపంతులుగారు వ్యావహారికాంధ్రభాషావాదం చేపట్టి గిరజబాటపోయిన పండితవలయంలో వుబికారు.

పంతులుగారికి వెనకఆసరా యెవ్వరూ లేకరు. శ్రీనివాసఅయ్యంగారు లేకరు, గురజాడ అప్పారావుపంతులుగారు లేకరూనూ.

కానైతే యీ ముగ్గురూ మేలుకవిప్రజ్ఞావంతులే అయినా పండితులు యీ వర్గాన్ని చూసి హేళన చేశారు.

కలం కట్టినప్పటిల్లా బ్రౌన్యాన్ని తిరగవేసే పండితులకి యెట్ట్యేగారు ఖండాంతరులైపోయారు. అయ్యంగారిదగ్గిర చిరకాలం విద్యాభ్యాసం చేసిన ఆంధ్రజాతికి వారు అరవవారైపోయారు. ఇక అప్పారావుగారా? ఆయన వొక రాజకుమారుడికి వూడిగం చేస్తూ ప్రహసనాలు రాసుకునే మనిషి.

ఇంకేం వుంది? పండితులంతా, పంతులుగారి వాదాన్ని కుప్పిగంతులుగా భావించారు. "ఏమీ పని లేదా యేమిటి?" అంటూ విసుక్కున్నారు. "విశాఖపట్నంనుంచి తప్పించుకుని పారిపోయి వచ్చారు కాబోలు!" అని జాలితలిచారు.

అప్పటికిప్పుడే పంతులుగారికి 'బ్రహ్మచెవుడు' మొదలైపోయింది. ఎలుగురాసిన పండితుల కంఠధ్వనులు పంతులుగారి చెవిదాకా వెళ్లలేదు.

పండితులు పంతులుగారిమీద శ్లేషలు కురిపించారు. వ్యంగ్యాలు చిమ్మరించారు. దీవనలు గుమ్మరించారు. కాని అవి కొండగుహల్లో ప్రతిధ్వనించినట్టు పండితుల చెవుల్లోనే గింగురుమన్నాయి.

చేసేది లేక పండితులు కలాలు పట్టారు. వెంటనే పంతులుగారు బ్లూపెన్సిళ్లు పుచ్చుకున్నారు.

చూడగా వొక్కొక్క పండితుడి, వొక్కొక్క పుస్తకంలో రెండు— మూడు— వేల తప్పులు. శ్రీకారం చుట్టడానికి కలం యెన్నితప్పులు తిప్పాలో పండితులెరగరని పంతులుగారు టూకాయించి చెప్పారు.

కాని ప్రభుత్వం పండితుల వాదానికే చేయూత యిచ్చింది.

పంతులుగారి మార్గానికి పర్వతం అడ్డుతగిలింది. నిజమే: కాని వారు జంకలేదు. అడుగు వెనక్కి వెయ్యలేదు.

అవును. ఎందుకు జంకాలి? ఎందుకు వెనక్కి తియ్యాలి?

గమ్యం గమ్యంగానే వుంది. దాని కేమీ విఘాతం కలగలేదు.

తెనుగుతల్లి "రావోయి నాయనా, యీవేపునుంచి రావోయ్" అంటూ ప్రేమతో చేతులు చాపింది;

వెంటనే పంతులుగారు దారి మార్చారు. ఈసారి వారికి అప్పారావుగారి కలం పూర్తిగా సాయపడింది.

వ్యావహారికభాషకి [illegible] తప్పిపోయిన గిరీశాన్ని మళ్ళీ దఖలుపరచినవారు యిద్దరే.

అయితే: వొక్క చిన్నభేదం మాత్రం వుంది.

రామమూర్తిపంతులుగారు భాషయొక్క పూర్వోత్తరాలన్నీ క్షుణ్ణంగా తెలిసిన పండితులు. పెద్దపెద్ద సభల్లో మహామహులైన వాళ్లని "గ్రాంథికులు" అంటూ [illegible] కిందికి లాగేసిన సరదారు.

అప్పారావుగారు కత్తక్కి తెలిసిన రచయితలు. రసస్ఫూర్తిగల భావుకులు.

రామమూర్తిపంతులుగారి సంభాషణలు భాషాతత్వాన్ని బోధపరిచాయి.

అప్పారావుపంతులుగారి కవిత వ్యావహారికభాషలోవున్న జీవకళామాధుర్యమూ, రసస్ఫూర్తీ, శక్తీ వెల్లడిపరచింది.

ఇలాగ ఆగర్జనలవల్ల సత్యం వెల్లడికాగా యీకవితల్లకు మారు కవిసింహాలకు నూతనావేశం కలిగింది.

ఇంకేం కావాలి?

ఆంగ్లవాఙ్మయపరిచయంవల్లా, విశ్వదేశసంస్కృతులవల్లా కొత్త పోకడలు పోతూవున్న యువకవులంతా వ్యావహారికభాషలోనే గ్రంథరచన ప్రారంభించారు. దేశీయులు ఆంధ్రభాషయొక్క సహజమాధుర్యాన్ని అనుభవిస్తూ [illegible] నడిపించిన పంతులుగారి పరిశ్రమని గుర్తించారు,

ఇదే మొన్నటి (౧౯౩౩) డిసెంబరు ౨౭వ తేదీని రాజమహేంద్రవరంలో వన్నెయ్యక్కట్టు స్వాగతాలు చేసి జపం చేసిన గోదావరి వొడ్డున కార్యరూపం దాల్చింది.

ఆంధ్రజాతి అంతా అక్కడ కూడింది. ఆంధ్రుల వైభవం అంతా అక్కడ కొలువు తీరింది. ఆంధ్రుల రసికత అంతా అక్కడ గుబాళించింది.

ఆవేళ రాజమహేంద్రవరంలో (పరిషద్వార్షికోత్సవంలో) పంతులుగారికి చోటు లేకపోయింది. ఇవాళ రాజమహేంద్రవరం అంతటా పంతులుగారి తేజస్సు నిండిపోయింది.

ఆవేళ పరిషత్తు పంతులుగారికి అంతు చెప్పింది. ఇవాళ దేశం పరిషత్తుకే అంతు చెబుతోంది.

— శాస్త్రి (భారతి)

వ్యాఖ్యానములు

వేశ్యల కొక సలహా

మొత్తంమీద యిప్పుడు భోగంమేళాలకు గిరాకీ తగ్గిపోయింది.

గొల్లవేషాలూ, భామకలాపాలూ కూడా చాలా అరుదయిపోయాయి.

ఈవిధంగా భారతీయ లలితకళలలో నిగ్గయింది వొకటి తుడిచిపెట్టుకు పోతోంది.

'భరతనాట్యం' అంటూ వొకటి వినపడుతోంది; కాని అది గాలికి ధురు.

సంస్కర్తల ధర్మమా అని వేశ్యల బాలికలు మగవాళ్లయిపోతున్నారు.

బాగానే వుంది.........అయితే......

సానరికంలో ప్రవేశపెట్టబడుతూ వున్న బాలికల సంఖ్య కొద్దిగానే వున్నా, ఇదివరకే సాను లయిపోయివున్న యువతులూ, ప్రౌఢలూ, జరఠలూ పుష్కలంగానే వున్నారు.

వీరికి వివాహవాంఛ లేదు. వుండినా సాధ్యం కాదు. అయినా ఔచిత్యం వుండదు.

అయితే: ఇలాగ మేజువాణీలూ లేక, భామకలాపాలూ లేక, గొల్లవేషాలూ లేక, చివరికి పెళ్లిళ్లు అయే మార్గాలూ లేక—యీ సానలకిక వేలంబం యేమిటి?

సంస్కర్తలు కాదు ఎవ రంత ప్రయత్నించినా యీ సానులకు పురుషవాంఛ తగ్గదు. వ్యభిచారం సాగుతూనే వుంటుంది.

ఆమాటకి వస్తే వేశ్యలలో వివాహాలు ప్రబలక—ఆ కారణంవల్ల కాకపోయినా సంసారులలో వ్యభిచారం ఎక్కువయిపోయింది.

అంటే వేశ్యలలో విద్యలు నశిస్తున్నాయే; కాని వేషాలు ముదిరిపోతూనే వున్నాయి. కళాకుశలత దిగనారిపోతోందే కాని వ్యభిచారం నిలిచే వుంది.

లోకవృత్తం చూడగా సంస్కర్తలకు మేజువాణీలు తగ్గించడంతోటే పని అయిపోయినట్టుంది; ఇనకి వేశ్యలేనా తమ విషయం కొంచం యోచించుకోవాలి.

ఆటసభలు లేకపోయినా కాయికసుఖానికి అడ్డుండదు. కూడు గుడ్డలకి లోపం రాదు. అయితే, ప్రశ్న యేంకావాలి? చాతుర్యమూ, యుగయుగాలనుంచి రక్తంలో జీర్ణించివున్న ప్రాగల్భ్యమూ—వీటిని గోదావరిలో కలిపెయ్యవలసిందేనా?

ఎన్ని దోషా లంటిపెట్టుకుని వుండినా నాటిని కప్పిపుచ్చుతూ సభ్యత—సభాగౌరవం కలిగిస్తూ వున్న అభినయకళని బుగ్గిచేసెయ్యవలసిందేనా?

బెంగపెట్టుకోనక్కరలేదు. కళ యెప్పుడూ కళగానే వుంటుంది. రకం మారినా రాశితరగదు. అందులోనూ యివి స్త్రీలకు కొత్త చైతన్యం ప్రసాదించే రోజులు.

మేజువాణీలు తగ్గాయి; కాని నాటకాలు హెచ్చిపోయాయి. కుల స్త్రీలు కూడా నాటకాలలో అభినయిస్తూ పేరూ, గౌరవమూ తెచ్చుకుంటున్నారు.

పూనుకుంటే యీ వేశ్యలకు నాటకరంగంలో అగ్రపీఠం కని పెట్టుకొని వుంది.

మేజువాణీలు తగ్గిపోయినట్టుగానే నాటకాలలో స్త్రీలే స్త్రీపాత్రలు ధరించాలనే వాదం ఆచరణలోకి వచ్చేసింది.

అక్కడక్కడ వేశ్యలు కొందరు తమ హక్కులు స్వాధీనపరచుకుంటూనే వున్నారు.

కనక సానులుగా వున్న వేశ్యలందరూ నాటకరంగంలో ప్రవేశించాలి.

దీనితో నాటకాలకు జీవకళ వస్తుంది.

ఇంకొక్క విశేషం కూడా వుంది. స్త్రీవేషం పురుషులు వేసినా స్త్రీలు వేసినా అందుకు అందరూ యౌవనం దాటనివారే నిర్ణయిస్తున్నారు. వయస్సుమళ్లిన స్త్రీ వేషం వెయ్యడానికే పనికిరాకపోయిన స్త్రీవేషం వెయ్యాలన్నా వారే తయారు. దీనివల్ల నాటకాలు బూటకాలు అయిపోతున్నాయి. వేశ్యలు రంగస్థలం స్వాధీనపరచుకుంటే అబాధ వుండదు. ఇప్పుడు సానులు అన్ని వయస్సులవారూ వున్నారు. మరి ముందుమాటేమి టంటే దేశంలో సానరికం అనేది నశించిపోయేటప్పటికి అభినయము కుల స్త్రీలలోనే వేళ్లుతన్నుకుంటుంది.

ఇలాగ వేశ్యలు నాటకరంగాన్నుద్ధరించినవా రవుతారు.

ఈ సలహాను వేశ్యలు కొంచెం శ్రద్ధగా గమనిస్తారని నమ్ముతున్నాము.

కీటకం ప్రవేశించింది

చివరికి, కలేల్కరుగారికి, కన్నడదేశంలో సేనా వొక పెట్టుకింగికి దిగక తప్పింది కాదు.

ఆదిగమంలో మాత్రం వారు చాలా చెట్టుసరిగానే కాలు కదిపారు. మాట చెల్లుబడి అయే స్థితి రావడంతోటే యెలాంటివాళ్లనీ గూడా ప్రతిష్ఠాపించడం అవసిస్తుంది కాబోలు.

"......కాని దక్షిణదేశములో హిందీభాషను బోధించుటయందు మాపద్ధతులలో కొన్ని లోపము లుండవచ్చును" ట.

ఏం? హిందీవల్ల దక్షిణదేశభాషలకు అపకారం జరుగుతోందని. అసలీ ప్రాతికూల్యం యెక్కడ బయలుదేరిందో యెక్కడ పూర్తిగా గుర్తించబడ్డదో అక్కడ—తెనుగుదేశంలోనే యీసంగతి వొప్పుకుంటే యేం?

కలేల్కరుగారు "యీ ముఖ్యసమస్యను పరిష్కరించుటయందు కన్నడరాష్ట్రీయుల తోడ్పాటును కోరుచున్నా"రుట. మంచిదే.

కన్నడుల తోడ్పాటువల్లనైనా వారు సొంతానికి హిందీవ్యామోహం తగ్గించుకుని, ఇతరులమీద దానిని రుద్దడం కూడా మానేస్తే అదే పదివేలు.

అయితే: ప్రస్తుతం చూస్తే వారు ఇక్కడే యీ పరిస్థితుల్లోకి వచ్చేవారుగా కనపడతారు; కాని వారు తెనుగుదేశంలో వున్నంత వేగంగా హిందీప్రచారంలో అభివృద్ధిపొందుతూ వున్న తెనుగు యువకులు, వారిని, చాలా జాగ్రత్తగా కమ్ముకుని తిరిగారు. గాంధీగారి ఆజ్ఞ ఆధారం చేసుకుని అసలువారికన్న హిందీప్రచారం యింకా యెక్కువగా సాగించడానికే వచ్చారు. అప్పైని తెనుగు యువకులమధ్య, వారు సర్కారు అధికారులు లాగ వొక విచిత్రవాతావరణంలో యిరుక్కుపోయారు. అంచేత వారికక్కడ సత్యాన్ని తెలుసుకోలేక — ఊహించనే లేకపోయారు.

కన్నడులలో మనకంటె ఆత్మపరీక్ష, ఆత్మవిశ్వాసమూ, ఆత్మగౌరవమూ ఎక్కువగా వున్నాయి. పైగా కర్ణాటకసాహిత్యపరిషత్తు కూడా హిందీప్రచారాన్ని ఆక్షేపిస్తోంది. దీనితో కొంతవరకుగాను అక్కడి ప్రబోధం పొందారు; కాని దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు [illegible] తెలిసింది చెప్పుకోదానికీ, చెప్పుకున్నది పైకి చెప్పడానికి [illegible] వొకానొక ప్రయత్నాలకు [illegible] నాంది వేస్తున్నారు(?).

ఏమయినా, దక్షిణదేశంలో హిందీ గలభా [illegible] చేస్తోంది. దీనికి తగిన చికిత్స చేసుకోకుండా యుక్తంతో దాటుకుపోవడం సాధ్యం కాదు.

ఆమె మనసులోని మాట

ఆశ్చర్యం అవుతుంది. శ్రీమతి సరోజనీనాయుడుగారు మన యువకులకు విద్యాబోధ అంతా యింగ్లీషులోనే జరగాలంటున్నారు.

విద్యావంతురాలు, జ్ఞానవంతురాలు, పైపెచ్చు కవీశ్వరురాలు, ఆత్మాభిమానవిషయంలో మొదటాదు ఎక్కువ చేసే బంగాళీ జాతికి చెందినవారు. కాంగ్రెస్సునాయకురాలు, జెయిలుకూడా వెళ్లివచ్చారు, మొన్న మొన్న మైసూరులో హిందీని బలపరుస్తూ ఉపన్యాసాలు కూడా చేశారు; కాని ఆమెను ఇంగ్లీషు వ్యామోహం వదలలేదు.

ఇవాళే గనుక ముందుముందు కూడా ఇంగ్లీషు విడిచిపెడితే మనం కూలిపోతాము; కాని ఆభాషకు మన విద్యావిధానంలో స్థానం యివ్వడం వేరూ, బోధ అంతా దాన్లోనే జరిగించడం వేరూనూ.

ప్రపంచకంతో సంబంధం వుండాలంటేనే కాదు, భౌతికజ్ఞానం మనకి హెచ్చాలంటే — అధమం కలిగినంతవరకైనా నిలవాలంటే మనం యింగ్లీషుని ఆరాధించి తీరాలి; కాని దాన్నే ప్రధానభాష చెయ్యడం ఆత్మహత్య.

సరోజనీనాయుడుగారి ప్రపంచప్రఖ్యాతి అసలు ఇంగ్లీషువల్లనే కలిగింది. కనక ఇంగ్లీషుమీద ఆమెకు అభిరుచీ విశ్వాసమూ, అధికంగానే వుండడమే ధర్మం; కాని దాన్ని మన యువకయువతుల మీద ప్రయోగించడం న్యాయమా?

ఇక్కడ హిందీప్రచారకులువొక్కటి సంగతి గమనించవలసివుంది.

పంజాబులో ఉర్దూభాష ఎక్కువ ప్రచారంలో వుంది. అక్కడ కోర్టుభాష అదే. పైగా హిందువులు సర్వమూ కూడా ఆభాషలోనే నిర్వహించుకుంటారు. కాంగ్రెస్సువారూ, ముఖ్యంగా హిందీ ప్రచారకులూ హిందీకీ, ఉర్దూకీ భేదం లేదంటారు. ఉర్దూమయమైన అలాంటి పంజాబులో వొక కాంగ్రెస్సు నాయకురాలు — హిందీముగురాలు — [illegible]పండితురాలు యువకులకు ఇంగ్లీషు ప్రధానం అంటే యేమన్నమాటా?

మాతృభాషలను నిర్లక్ష్యం చేస్తే మనం పతితుల మయిపోతాం. ఇంగ్లీషుని — వొక భాషగానైనా స్వీకరించకపోతే మనం వెనకబడిపోతాం. మరోభాషతో మన [illegible] అక్కర్లేదు. హిందీ మన [illegible] అనవసరం. అపాయకరం. లజ్జాకరం —

ముఖర్జీగారి కొత్త సిద్ధాంతం

డాక్టరు ముఖర్జీగారు వొక కొత్త — వింతవాదం ప్రారంభించారు.

భాషలను బట్టి రాష్ట్రాలు విభజించ్యడమూ, నిర్మించడమూ అపాయకరం అంటున్నారు వారు. ఈ [illegible] యీ సంకల్పమూ మనకి (హిందువులకు) రాష్ట్ర[illegible] ఆటంకం అంటారు.

కాని హిందూదేశం భాషిక రాష్ట్రాలుగా విడిపోయివున్న కాలం చాలా పెద్దదిగా కనపడుతోంది. అంతమాత్రాన అప్పుడు భారతీయతకి భంగం రాలేదు. ఏ అవయవానికా అవయవం తగినంత పుష్టిగానూ, బలంగానూ వున్న వ్యక్తిగాను అప్పటి హిందూదేశం సంపూర్ణంగా వుండేది. ఆత్మసౌందర్యం కూడా దానికి కూలంకషంగానే వుండేది.

కాకపోయినా భాషలను పట్టి రాష్ట్రాలు వుండాలంటే తక్కిన భాషలవారితో కలహించడానూ, విరోధంగానూ వుండాలని కాదు. భాషాబంధుత్వమూ, మిత్రబంధుత్వమూ వొకటే రాశిలోను.

భాషిక రాష్ట్రనిర్మాణానికిదే మూలకారణం.

ఇటీవల — మహమ్మదీయ ప్రభుత్వకాలంలో చితికిపోయిన భారతజాతీయత అనూచానంగా యివాళే దృఢపడిపోవాలంటే అది సాధ్యపడే విషయం కాదు. రాష్ట్రీయత బలపడితేనే జాతీయతకి రూపం యేర్పడుతుంది.

తనభాషవాడితో ఏకీభవించలేనివాడు పైవాడితో కలవలేడు.

భాష కొక రాష్ట్రం వుండడం మంచిది కాదంటే అసలిన్ని భాషలెలా యేర్పడ్డాయి? ఆదిలో హిందూదేశానికంతటికీ భాష వొకటే అయివుంటుందంటే సమ్మతమే; కాని దేశీయులు కాలక్రమాన తెగలుతెగలుగా చెదిరిపోయారు. భాష వివిధరూపం దాల్చింది.

ఒక పుష్పమాల తీసుకుందాం. అందులో వున్న ప్రతీ పుష్పానికీ ప్రత్యేకత వుంది, అదే దానికి అస్తిత్వాన్ని ప్రసాదిస్తోంది; కాని ఆ ప్రత్యేకతలలోనుంచే ఐక్యం కలిగించే సూత్రాలకి ప్రతీ పుష్పంలోనూ అవకాశం పూర్తిగా వుంది. అలాగే హిందూదేశంలో భాష ననుపట్టి రాష్ట్రాలు విడివిడిగా వున్నాయి; వాటి అన్నిటిలోనూ భారతజాతీయతకి స్ఫుటమైన అనుబంధం వుంది.

ఇప్పుడు హిందూదేశం ఒక కేంద్రప్రభుత్వంకిందే వున్న రాష్ట్రాలుగా కడిపోయికూడా వుంది. మనకి సంపూర్ణ స్వరాజ్యం వచ్చిన తర్వాత కూడా యీ పద్ధతి తప్పదు. అలాంటప్పుడు ఆరాష్ట్రాలు భాషలను పట్టి నిర్మించబడటం చాలా మంచిది కాదూ?

ఇకతే మనిషి యెంత మంచివాడయినా, అవతలివాడు కూడా యెంత పాపలాడయినా వ్యక్తిత్వంలో విశిష్టత వుంటే గాని ఐకమత్యం కలగదు. ఇక్కడ మా మహమ్మదీయుల్నీ మనల్నీ రాష్ట్రాలు విడదియ్యటం లేదు. భాషకూడా బద్దలుకొట్టటం లేదు. సంప్రదాయాలు విడదీస్తున్నాయి. దృక్పథాలు చీలుస్తున్నాయి. భారతీయత యేమీ చెలామణీ కాలేకపోతోంది.

ఒకటి చూస్తే తెలుస్తుంది, ఒకచోటే వున్న హిందువులకీ, మహమ్మదీయులకీ కలవడం లేదు. భిన్నరాష్ట్రాలలో వున్న మహమ్మదీయులు ఏకమవుతున్నారు. హిందువులు అంత సమైక్యం కాలేకపోయినా చివరికి ఒకటిగానే భావించుకుంటున్నారు.

ఏం?

ఈ ఒక్క సిద్ధాంతమూ చూసుకొని వుంటే మూంజీగారు ఈవాదం ప్రారంభించి వుండరు.

ఇప్పుడిప్పుడే తోడుకుంటూ వున్న మన ఆంధ్రరాష్ట్రవాంఛకి మూంజీగారి సలహావల్ల అపాయం కలగదని నమ్ముతున్నాం.

లండనుకు తెనుగు రాయబారం

గంజామాంధ్రభూభాగం ఓఢ్రరాష్ట్రంలో కలిసిపోకుండా వుండాలంటే మనవారు లండనుకెళ్లి తీవ్రంగానూ, శ్రద్ధగానూ పనిచెయ్యాలనే సంగతి చాలా మాసాలకిందటే నిర్ధారణ అయిపోయింది. ఆలస్యం అయినకొద్దీ నష్టం కూడా పెనవేసుకుపోతూనే వుంది. కాని యింతవరకూ రాయబారులు బయలుదేరలేదు. బయలుదేరతా మన్నవారికి కావలసిన డబ్బు సమకూడలేదు.

ఎవరూ వుద్రేకపడనక్కరలేదు.

సమకూర్చడానికి గట్టిగా నడుము కట్టినవారు కూడా లేరు.

ఎంచేతా?

అంత దంద్రస్థితిలో వుందా మనజాతి? మనలో పని చెయ్యగలవారు లేకలేరా?

ఇదేమీ కాదు. మనలో లేందల్లా ఒక్క ఆంధ్రత్వమే.

ఆంధ్రభాష వికసించడానికి పదులేనా ఇవ్వని ఆంధ్రులు హిందీ ప్రచారానికి వేలు దాఖలు చేసుకుంటున్నారు. రాయలసీమక్షామ పీడితులకు గంజేనా పొయ్యకుండా వున్నవారు బీహారుభూకంప పీడితులకోసం లక్షలు యెగుమతీ చేశారు.

ఇంతెందుకూ? గంజామాంధ్రులకు చేయూత యివ్వకుండా మొగం తప్పించుకుతిరుగుతూ వున్నవారు బార్డోలీరైతులకోసం జెయిళ్లకి వెళ్ళారు.

ఇప్పుడు మళ్ళీ యేగుజరాతీలదగ్గరనుంచో, యేహిందూస్థానీల దగ్గరనుంచో తాఖీదులు వచ్చాయంటే మన ఆంధ్రులు లక్షలు గుమ్మరిస్తారు. ఎందుకోసమేనా సరే చివరికి సత్యమూర్తిగారు చీటిపంపినా వేలు బటువాడా చేస్తారు మనవారు.

దీనికల్లా ఒకటే కారణం.

మన ఆంధ్రులు కార్యనిర్వాహకులు కారు. ఏకార్యమూ వీరు ప్రారంభించి నిర్వహించలేరు.

మన ఆంధ్రులు అనుకరణపరాయణులు. ఇతరప్రాంతాలవారేం చేస్తే వారి వెనకాల పరిగెడుతూ మనవారు అదే చేస్తారు. చెయ్యడంకంటే కబుర్లు ఎక్కువ చెబుతారు.

నిన్న గాక మొన్నగూడా గంజాంజిల్లాలో ప్రత్యేకాంధ్రసభ జరిగింది; కాని ఫలితం వుండదు. ఉండడమే వస్తే—అంటే రాయబారులు వెళ్లడమే వస్తే ఇండియాబిల్లుచట్టంఅయిపోయాక వెడతారు.

గంజామాంధ్రభూభాగం ఆంధ్రదేశంలోనే వుండిపోవాలంటే దానికి ఈశ్వరానుగ్రహం ఒక్కటే ఆధారంగా కనపడుతోంది. అంతే.

ఒక్కొక్క రూపాయి వాటాలు

తెనుగుదేశంలో, రమారమి రెండునెలలనుంచి లవకుశ ఫిలుము తెయితక్కలాడుతోంది.

కళాదృష్టితో చూస్తే తోలుబొమ్మలాటకంటే అది అట్టే పైతరగతిలో లేదు; కాని దాన్ని చూడడానికి మనవారు కాళ్లు విరగ తొక్కుకుంటున్నారు.

పర్యవసానం......?...మనవారికి సహజంగా వున్న కళాప్రీతి చచ్చిపోవడమూ, ప్రతీదినమూ, తెనుగుడబ్బు కలకత్తా మార్వాడీ గోదాములోకి సల్లగా జారిపోతూవుండడమూనూ.

“మనం కట్టుకునే బట్ట మాంచెస్టరునుంచి యెందుకు రావాలీ?” ఇలా అడిగేవారున్నారు. నిజమే ఇక్కడా యిదే సూత్రం.

మన తెనుగుఫిలుము తెనుగుదేశానికి అవతల యెందుకు తయారు కావాలీ? తెనుగు ఫిలుముపేరుపెట్టి మన డబ్బు ఆంధ్రేతరుని గోదాములు ఎందుకు నింపాలీ!

విషయం యిదీ. ఉద్యోగాలు లేక అల్లాడుతూవున్న యువకులంతా యేం చేస్తున్నారు?

ఒక్కొక్క రూపాయి వాటా యేర్పరిచినా ఒక పెద్ద తెనుగు స్టూడియో ఏర్పాటు చేయవచ్చు. ఫలిస్తుందా? ఆవొకరూపాయీ పిల్లలు పెడుతుంది. లేదూ? కనపడని సొదరు. దీనితో మనందు పౌరుషం అబ్బుతుంది. పరిశ్రమకి దారి యేర్పడుతుంది. తెనుగుతనం నిలుస్తుంది. తెనుగుడబ్బు ఎలాగా ఖర్చుపడుతూనే వుంది. అయితే నిర్మాణకుశలుడు ఎవరేనా “నేను” అని ముందుకువస్తే అది మళ్ళీ తెనుగుజేబుల్లోకే వస్తుంది.

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి ✻✻✻ రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు క్యాలికో బయిండులో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0-4-0 చందాదారులు ఒకేసారి రు 7-8-0 లు ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజిస్టర్డు పార్సిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11	ప్రేమసుందరి	1 8 0
12	చోరశిఖామణి	1 8 0
13	లక్ష్మీప్రసాదము	1 8 0
14	హత్యారహస్యము	1 8 0
15	ఫాస్టు (1 భాగము)	1 8 0
16	ఫాస్టు (2 భాగము)	1 8 0
17	కుముద్వతి	1 8 0
18	చిన్నకోడలు	1 8 0
19	రహస్యభేదనము	1 8 0
20	సింహగడము	1 8 0
21	మణిహారము	1 8 0
22	మొగలాయీదర్బారు 1 భాగము	1 8 0
23	ఘటనాచక్రము	1 8 0
24	రాజసుందరి	1 8 0
25	కుంతలమధురిణి	1 8 0
26	జాగిలము	1 8 0
27	మొగలాయీదర్బారు 2 వ భాగము	1 8 0
28	సరస్వతి	1 8 0
29	ఆనందాభాయి	1 8 0
30	హత్యాన్వేషణము	1 8 0
31	మొగలాయీదర్బారు 3 వ భాగము	1 8 0
32	XoX	1 8 0
33	మొగలాయీదర్బారు 4 వ భాగము	1 8 0
34	కోహినూరు	1 8 0
35	ఆటీన్‌మణేలా	1 8 0
36	అపరిచిత	1 8 0
37	అంతఃపురము 1 భా॥	1 8 0
38	అంతఃపురము 2 భా॥	1 8 0
39	అగ్రహారము	1 8 0
40	ఛిన్నహస్తము 1 భా॥	1 8 0
41	ఛిన్నహస్తము 2 భా॥	1 8 0
42	కంకణరహస్యము	1 8 0
43	సంజీవి 1 భా॥	1 8 0
44	సంజీవి 2 భా॥	1 8 0
45	వజ్రరాణి	1 8 0
46	హత్యాభ్రమ	1 8 0
47	కాళఖండము	1 8 0
48	సేవాశ్రమము 1 భా॥	1 8 0
49	సేవాశ్రమము 2 భా॥	1 8 0
50	దాసీకన్య	1 8 0

అనుబంధములు

1	మృత్యురంగిణి	0 12 0
2	అభాగిని	0 12 0
3	ఛద్మవేషి	0 12 0
4	విదురుని యుపదేశములు	1 0 0
5	కాంచనమాల	1 0 0
6	సీమంతిని	1 0 0
7	సుశీల	1 0 0
8	శశిరేఖ	1 0 0
9	యమునాబాయి	1 0 0
10	శ్యామల	1 0 0
11	కాంతంకథలు (చిన్నకథలు)	1 0 0
12	కాలసర్పి	1 0 0
13	భారతకథాసారం	1 0 0
14	కథాకల్పవల్లి (చిన్నకథలు)	1 0 0
15	అరంతుణీయ	1 0 0
16	మాధవి	1 0 0
17	లలిత	1 0 0
18	పెండ్లిదండ	1 0 0
19	కథావళి	1 0 0
20	నాలుగుకథలు	1 0 0
21	నీతిప్రబోధిక	1 0 0
22	ఆదర్శము 1 భా॥	0 12 0
23	ఉదంకుడు	0 12 0
24	భేతాళకథలు	0 12 0

నాటకములు

1	మార్కండేయ	0 12 0
2	అహల్యాశాపవిమోచనము	0 12 0
3	మేవారుపతనము	1 0 0
4	వరమాల	1 0 0
5	షాజహాను	1 0 0
6	నూర్జహాను	1 0 0
7	దుర్గాదాసు	1 0 0
8	చంద్రగుప్త	1 0 0
9	దంపతులు	1 0 0
10	విజయువిజయం	1 0 0
11	భక్తకుచేల	1 0 0

ఈగ్రంథములు రాజమండ్రిలో కళాభివర్ధనీ పరిషత్తులలోను దొరకును.

సరస్వతీ పాకెట్టు డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

GARMENT 312 GATE

Garment *n.* [illegible] వస్త్రము [illegible]
Garner-*n.* [illegible] నిలువ [illegible] *v. t.* నిలువ [illegible]
Garnet *n.* [illegible]
Garnish-*v.t.* [illegible] *n.* [illegible] ; *also n.* Garnishment
Garret-*n.* [illegible]
Garreteer-*n* [illegible]
Garrison *n* [illegible] *v. t.* [illegible]
Garrote (-tte) *n.* [illegible] *v. t.* [illegible]
Garrulous-*adj.* [illegible]
Garter-*n.* [illegible] *v. t.* [illegible]
Gas-*n.* వాయువు, [illegible] ; *v. t.* వాయువునుసమకూర్చు; విషవాయువును వదలిచంపు;
v. i [illegible]
Gaselier-*n.* [illegible] దీపము
Gaseous-*adj.* వాయురూప [illegible]
Gash-*v. t.* [illegible] ; *n.* [illegible]
Gaslight-*n.* [illegible]
Gasp *n. i* & *v. t* [illegible]
Gasping *adj.* [illegible]
Gassy *adj.* [illegible]
Gastric-*adj.* [illegible] ; Gastric juice [illegible]
Gastrology-*n.* [illegible] శాస్త్రము hence Gastrologist & Gastrologer *n.*
Gastronomy-*n.* [illegible] శాస్త్రము : తిండి బోతుతనము
Gate-*n.* బహిర్ద్వారము ;

సరస్వతి ఇంగ్లీషు-తెలుగు పాకెట్టు డిక్షనరీ

Saraswathi English-Telugu
POCKET DICTIONARY.

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

క్రౌను సైజు [illegible] —665 పేజీలు
సుమారు 17000
ఇంగ్లీషు పదములకు సులభమగు
తెలుగు అర్థములు—బాలబాలిక
లకు మిక్కిలి యుపయోగము.
చక్కని క్యాలికో బైండు.
వెల ప్రతి 1 కి రు 1-8-0

వస్తుగుణప్రకాశిక

అచ్చులోనున్నది!

సరస్వతీ పవర్ ప్రెస్ వారి ప్రచురణము, రాజమండ్రి.

మంచిగ్లేజుకాగితము ! సొగసైన క్యాలికో బైండు !! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5-0-0

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యేతరులకును మిక్కిలి యుపయోగకర మగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత పీటూరి వాసుదేవ శాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్చబడినవి. వస్తువుసందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తు ప్రాధాన్యము నిరూపింపబడినది.

కటుకరోహిణి:—కటుకా—Picrorrhiza kurroa. Veronicalindleyana.

పరిచయపదములు. శతిపర్వా - చాలా గణుపులు గలది. కాండరుహా - కాండమే మొలచునది. చక్రాంగీ - ముక్కగొట్టిన చక్రాకారముగ నుండునది. గుణబోధినీపదములు : ఆమఘ్నీ - ఆమదోషమును బోగొట్టునది.

స్వరూపము. ఇది గుల్మజాతిలోని మొక్క. ఆకులు కొంచెము పొడవుగను, కంగోరా గలిగి నొక్కుపోగాను ఆకులువలె నుండును. దీని పువ్వులు నీలిరంగు గలిగి గుత్తులుగా నుండును. దీనిలో రెండు జాతులు కలవు. నీలరంగుగల దొకటియు, నల్లరంగుగల దొకటియు. హిమాలయప్రాంతప్రదేశములలో విస్తారముగా నుండును. దీని వ్రేళ్లనే యౌషధములకు వాడుదురు.

గుణములు. ఇది చేదురుచి గలిగి యుండును. వేడిచేయు స్వభావము గలది. విపాకమున కారపురుచిగ మారును. రూక్షలఘుగుణములు గలది. బాగుగా విరేచనమును జేయును. అగ్నిదీప్తిని గలిగించును. హృదయమునకు హితకరమైనది. కఫపిత్తజ్వరములను హరించును. ప్రమేహములు శ్వాసకాసలు, రక్తస్రావము, కుష్ఠరోగము, క్రిములు హరించును. విషమజ్వరములను పోగొట్టును.

ప్రయోగములు. హృద్రోగమునకు:—కటుకరోహిణి, యష్టిమధుకమును మెత్తగా నూరి పంచదారనీళ్లతో కలిపి త్రాగిన హృద్రోగములు శమించును.

స్తన్యశుద్ధికి:—దీని వేళ్లు పాలతో గాని నీళ్లతో గాని నూరి త్రాగిన స్తన్యము శుద్ధమగును.

కఫపిత్తజ్వరములకు:—కటుకరోహిణి ఉసిరికాయంత ముద్ద వేడినీళ్లలో కలిపి కొంచెము పంచదార వేసి త్రాగిన క్రిములను బోగొట్టి విరేచనమును జేసి జ్వరములను తగ్గించును.

ఎక్కిళ్లకు:—గైరికమును, కటుకరోహిణియు సమానముగ చూర్ణించి తేనెతో కలిపి యిచ్చిన ఎక్కిళ్లు శమించును. (సుశ్రుతము)

కటుకరోహిణి కషాయములో సహా పాను మాత్రము కలిపి మూడు రోజులు తెల్లవారుజామున నే త్రాగిన ఋతురక్తము జారీయగును. కటుకరోహిణి నుంటకలగరాకు రసములో నొకభాగము దినములు నూరించి కందిగింజలంత మాత్రలు చేసి అల్లపురసములో నిచ్చిన చలిజ్వరములు తగ్గును. చిత్రమూల ముల్లంగి రసములో కటుకరోహిణిని మెత్తగా నూరి గుండెలకు పట్టువేసిన గుండెలలో పీకుకొన్న తగ్గుటయే గాక, శ్లేష్మము కరగి ఆయాసము తగ్గును. లోనికిచ్చు మోతాదు ఎక్కువైనచో వికారము గలిగించును. కటుకరోహిణిలో రెండురకములు తెల్లది నల్లదానికంటె తీక్ష్ణమైన గుణములు గలిగి యెక్కువ విరేచనమును చేయు స్వభావము గలిగి యుండును. వాడుకలో నల్లదానికంటె తెల్లది తక్కువ మోతాదుగ వాడవలయును. లేక వికారము వాంతియు గలిగించును. దీనిని పట్టువేసినచో పోవును. దీనికి బాదమునూనె గాని పప్పుగాని విరుగుడువస్తువు.

నవీన వైద్యక మతము. ఇది రసాయనము. చేదురుచి, పాచనకారి, శైత్యహారము. అజీర్ణము, గ్రహణి, శ్వాస, పిత్తవికృతులు, కామల మొదలగు రోగములయందు దీనిని బాగుగా వాడవచ్చును. యకృద్వృద్ధిలో నిది చేదుపుచ్చతో సమానముగా పని చేయును. చేదుపుచ్చకంటె ఇది మృదువుగా పని చేయును. విషమజ్వరముల కిది యుత్తమమైన యౌషధి. పిల్లల క్రిమిరోగములయందు కటుకరోహిణి బాగుగా పనిచేయును. (మెటీరియా మెడికా ఆఫ్ ఇండియా. R. N. Khory part II, P. 457.)

అమృతాంజనము

అన్ని నొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలశిన దేది !

నేడు దేశమంతటను కుక్కగొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే !

బజారులలో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.

గంధర్వకళ

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మఱల మగతనము కలిగించి మెప్పుపొందినది.

గంధర్వకళ—యౌవనము సంఘటించును. శుక్లనష్టము కట్టును. పుంస్త్వము పెంపుచేయును. కామోద్రేకము కలిగించును. సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కూర్చును. ఆనందము కలిగించును. ప్రమేహములను జయించును.

కీళ్ళనొప్పులు, దురదలు, తిమ్మెరలు, పోనాడుటలో గంధర్వకళ ప్రత్యేకశక్తికలది. నవామేహములమీద ఇది చేయు పని అసాధారణమైనది. దీనిని ఎప్పుడును సేవించుచుండినచో ముసలితనము కనబడదు. ఏ వ్యాధులును చేరవు. ఇది బాలెంతరాండ్రకును చాల మేలుచేయును. వారి శరీరములకు పూర్వపుబిగి కలిగించును.

పౌను రు ౩—౦—౦.

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు!

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావుననే పథ్యము లేదు. పిచికారీతో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరికిని తెలియగూడదంటే మా మలయచందన మొక్కటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ ఏ యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలెనని కోరుడు. అనేక వైద్యులు సొంత మందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. ఎరుపు, తెలుపు, పచ్చ సెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడకు అక్కడకు వ్రాయక నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ ౧—౮—౦ దీనికనుపానము చందనతైలము ఔన్సు ౩—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలకు చాల మందిది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, నోట నీళ్లూరుట, కడుపులో మంట, పొత్తికడుపులో పోటు, కండ్లమంట, ఓకిరింత, వాంతులు, పుల్లత్రేపులు, భస్మక, అరుచి—వీటిని త్వరగా తగ్గించును. విడువకుండ ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమై, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును.

గంధర్వఫార్మసీ—ఇన్నీస్‌పేట, రాజమండ్రి

ఆధునికాంధ్ర వాఙ్మయము

మావద్ద నవీనకవుల గ్రంథములన్నియు దొరకును. రూపాయకు తక్కువఖరీదు పుస్తకాలు వి.పి.గా పంపము. పోస్టుఖర్చులు [illegible]

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ—చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము—డిటెక్టివునవల	౧	౦
శ్మశానవాటిక—డిటెక్టివునవల	౦	౧౨
మిథునానురాగము—చారిత్రికనవల	౧	౦
అనాథబాలిక—సాంసారికనవల	౦	౭
[illegible]కాంత—నాటకము	౦	౧౨
విజయనగరరాజులకథలు	౦	౨
చిత్తూరురాజులకథలు	౦	౩
ఢిల్లీచక్రవర్తులకథలు	౦	౩
గోల్కొండనవాబులకథలు	౦	౨
శృంఖల—విమర్శగ్రంథము	౦	౧౨

డా. చిలుకూరినారాయణరావుగారివి

జర్మనిదేశపువిద్యావిధానము	౧	౦
అంబ—లేక శిఖండి—నాటకము	౧	౮
సంస్కృతలోకోక్తులు	౧	౦
అశ్వత్థామ—అచ్చి—౨ నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౦
ఉమార్ ఖయ్యామ్—రుబాయత్	౦	౬
ఉపనిషత్తులు	౦	౭

చింతా దీక్షితులుగారివి

శబరి—కోతి నాటకము	౧	౦
ఏకాదశి—౧౧ చిన్నకథలు	౦	౧౨
పరిణామవాదము—[illegible] దర్శనములు	౦	౧౨

గుడిపాటి వేంకటాచలంగారివి

మాకర్మమిట్లా—కాళింది	౦	౧౨
బిడ్డలశిక్షణ	౦	౬

నోరి నరసింహశాస్త్రిగారివి

గీతమాలిక	౦	౧౨
సోమనాథవిజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౬

జనమంచి వేంకటరామయ్యగారివి

వనకుసుమాంజలి—ఖండకావ్యసంపుటి	౧	౮
మాలతీమాధవము—నాటకము	౦	౧౨
రాజశేఖరునివిద్ధసాలభంజిక. నాటకము	౦	౮

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౮
భారతరమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౮
శివాజీశీలము	డిటో	౧	౦
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౦
[illegible]	డిటో	౧	౦
[illegible]	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
[illegible]	డిటో	౧	౦
[illegible]	డిటో	౧	౦
[illegible]	డిటో	౧	౦
సాహిత్యమీమాంస విమర్శగ్రంథము		౧	౬
నాటకవిమర్శ	డిటో	౨	౦
[illegible]	ప్రహసనము	౦	౮
[illegible]	డిటో	౦	౮
జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		౦	౧౨

బరంపురం కళాప్రచారక సమితివారివి

రాయబారము—మొదటిసంపుటము	౧	౦
తేనెపట్టు—ఖండకావ్యములసంపుటి	౧	౬

[illegible] గ్రంథమాలవారివి

[illegible]	౨	౦
[illegible] సాంఘికనవల	౦	౧౦

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౦	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలి	౧	౦
కిన్నెరసానిపాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౬
తేనెపట్టు	౦	౬

ఉదంకుడు	౦	[illegible]
విరిసెజ్జ	౦	[illegible]

దిగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషు తెనుగుపారిభాషికఘంటువు	౨	[illegible]
[illegible]దేశస్వారాజ్యం ([illegible])	౦	[illegible]
సహకారవస్తునిలయోద్యమము	౧	[illegible]
ఆంగ్లరాజ్యాంగము	౦	[illegible]
భారతదేశస్థితిగతులు	౦	[illegible]

బసవరాజు అప్పారావుగారివి

గీతములు	౦	[illegible]

విజ్ఞానచంద్రికామండలివారివి

లక్ష్మీనారాయణవ్యాసావళి ౧ భాగము	౨	౦
కృషిశాస్త్రము	౨	౮
[illegible]	౧	౮
రాయచూరుయుద్ధం	౧	౮
కందుకూరి వీరేశలింగంపంతులుగారి		
స్వీయచరిత్ర ౨ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రాలు	౧	౬
అబ్రహాం లింకన్	౧	౧౮
దక్షిణాఫ్రికా	౨	౯
హిందూమహాయుగము	౧	౮
[illegible] జీవితములు	౦	౮
రుష్యా—ప్రజాస్వామికము	౧	౦

జయంతీపురం జమీందారుగారివి

భారతదేశపురైతు	౦	౧

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	౦
నాట్యాలోకము	౧	౦
విమర్శకపారిజాతము	౧	౦
ఆంధ్రనాటకసంస్కరణము	౦	౮

కావలయువారు. కళాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని వ్రాసికోవాలి.

రాజమహేంద్రవరం : శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రితమై,
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]